# ఓరగా వేసిన తలుపులు తోసుకుని హడావిడిగా లోపలికి వచ్చింది వసంత.

## హాల్లో ఎవరూ లేరు. గబగబ హాలు దాటి నడవాలోంచి వంటింటివేపు వెడుతూ "రాధీ" అని కేక పెట్టబోయి టక్కున ఆగింది.

### పెరట్లోంచి కోకిలాంబ కంఠం తారాస్థాయిలో మోగుతోంది.

'ఔనమ్మా మీరు దొరసాన్లు సింగారించుకుని కాలేజీలకి వెళ్లాలి - చదువులు సతికి మమ్మల్నుద్ధరించాలయ్యో మీకు పనుల్చేసే టైమెక్కడిదీ మేమున్నాంగా నౌకర్లం మీరు వచ్చేసరికి తిండానికి రెడీగా వండి వారుస్తాం - కట్టడానికి తయారుగా బట్టలారేసి మడుస్తాం మా కంతకన్నా ధన్యమయ్యే కార్యమేముందీ! రాజ్యాలేలేవాళ్ళుంటే వాళ్ల కాళ్ళు పట్టేవాళ్ళుండద్దూ! మా ఖర్మ కాలి మా నెత్తినెక్కమని తెచ్చిపెట్టుకున్నాం కోరి మిమ్మల్ని అనుభవించద్దూ!

ఎవరికో ఆ దీవెనలు?

ఇంకెవరికి అర్భకురాలు రాదికకే అయివుంటాయి

ఆవిడలా రంకెలు వేస్తూ అరుస్తూంటే ఆ పురస్కారం రాదికది సాదిస్తూ సతాయిస్తూ దెప్పిపొడుస్తూ మాటల్నే ముళ్ళుగా చేసి గుచ్చుతోన్నదంటే ఆ మర్యాద మాణిక్యాంబగారికి ఈ సంగతి వసంతకి బాగానే తెలుసును


అడుగుల వడి దానంతట అదే తగ్గిపోగా ఎల్లిలా పెరటి గడపదాకా వచ్చి ఆగింది వసంత

రాదిక బట్టలు పిండి ఆరవేస్తోంది మాణిక్యాంబగారేమో గోడవారగావున్న రోటి దగ్గర పీట వేసుక్కూచుని పప్పు రుబ్బుతోంది వీరిద్దరికీ అల్లంతదూరాన ఒక చెయ్యి నడ్డి మీదా మరొకచేత్తో అబినయమూ చేస్తూ నోటిపదును చూపెడుతోంది కోకిలాంబ

వసంతనిచూసి మ్లానవదనానికి మందహాసం అద్దుకున్నది రాదిక అయిపోయింది ఒక్క పది నిమిషాలు వచ్చేస్తాను అన్నది

ఎవరా అని వెనక్కి తిరిగి చూసింది మాణిక్యాంబ వసంత కనిపించింది

నా పని అయిపోయిందమ్మలూ' నువ్వు వెళ్ళు మిగతావి నేనారేస్తాన్లే



## పూర్తినవల

# పెన్షన్



అన్నది

ఆవిడ మాట పూర్తవ్వనేలేదు దుమధుమలాడుతూ ముందుకొచ్చేసింది కోకిలాంబ

ఒక్క విసురున రాదిక చేతిలోంచి పిండుతున్న తువ్వాలు లాగి దండెంమీద వేస్తూ

వెళ్ళు తల్లీ వెళ్ళు పది నిమిషాలు ఆలస్యమయితే మళ్ళీ నీ కొచ్చే గోల్డు మెడల్లో బంగారం తగ్గిపోతుందేమో పాపం అన్నది వెటకారంగా

బిక్కచచ్చిపోయింది రాదిక

ఆవిడ తీసేసిన తువ్వాలుపైన చేయి వేస్తూ లేదులే పిన్నీ ఆరేసే వెడతాలే అని ఆ అమ్మాయి ఎంత మొత్తుకుంటున్నా విన్లేదు కోకిలాంబ మళ్ళీ తడి గుడ్డలమీద చెయ్యి వెయ్యనీయలేదు చేతులు తోసేస్తూ వెళ్ళమ్మా వెళ్ళు నా పాట్లు నే పడతాలే అంటూ ఇబ్బందిగా నుంచున్న వసంతకేసి ఓ చూపు విసిరి నా ప్రారబ్ధంలే ఒంట్లో బాగులేకపోయినా ఒక్కరోజు పడుకుని ఏడ్చే అదృష్టం లేదు మళ్ళీ వున్నారు ఇంటెడు జనం ఎందుకూ? మేసేందుకే అయినా ఒకళ్ళననే పనేముంది నా బంగారం మంచిదయితే ఈ గొడవంతా వుండేదా? అంటూ కంఠంలోకి నీరసం తెచ్చిపెట్టుకుని సన్నగా సణగ సాగింది

నిస్సహాయంగా నిలబడిన రాదికకేసి కన్ను గిలిపి వచ్చెయ్ అన్నట్టు సైగ చేసింది వసంత

పిండి రుబ్బటం అయిపోయిందమ్మా కోకిలా! అందుకే నేనారేస్తా తెమ్మన్నాను ఇవి ఆరేసేలోగా ఎండొస్తే వడియాలు పెట్టేస్తా నువ్వెళ్ళి పడుకోమ్మా నా మాట విను నే చేస్తాగా రోటి దగ్గర్నించి లేచొచ్చి తోటికోడలి చేతులు పుచ్చుకుని బ్రతిమలాడుతోన్న తల్లి వంక జాలిగా చూసి అక్కణ్ణించి కదిలింది రాదిక

మరో పది నిమిషాల్లో వాళ్ళు కాలేజీకి వెళ్ళే త్రోవలో వున్నారు

ఏమిటివాళ మీ కాళికాంబ వారికి ప్రొద్దున్నే పూనక మొచ్చింది? కోకిలాంబని వసంత అలానే అంటుంది

# షష్ఠి పూర్తి

కాలపురుషుని షష్ఠిపూర్తికి కదలి రండోయ్ నిఖిల ప్రజలు
ఘనముగా ఈ సంబరాన్ని గర్వపడుతూ జరుపుకొందాం
జరిగిపోయిన షష్ఠిపూర్తి స్మృతులు వృద్ధులకే పరిమితం
మరల వచ్చే షష్ఠిపూర్తికి మన చిన్నారులె పెద్దమనుషులు
నేటి పండుగ మరల వచ్చే నాటి కెందరు నిలువగలరో
ఘనముగా ఈ సంబరాన్ని గర్వపడుతూ జరుపుకొందాం
షష్ఠిపూర్తికి షష్ఠిపూర్తికి చాల తేడా కలదు చూచిన
కాలపురుషుని గంభీరముఖ కవళికల కనిపెట్టలేమది
ఈ మహోత్సవ మతని కెన్నవదో మనము మది గణింపలేము
ఏ మహోత్సవ రీతులెట్టివొ ఎరుగగా మన శక్తి చాలదు
ఎట్టి కైంకర్యములొనర్చి ఏమి పొందిరొ పూర్వులార్యులు
తుష్టిగా నొనరించి మనమును ఇష్టకామ్యము పొందవచ్చును
కులముపోరులు మతవిద్వేషము ఘోరమారణహోమములు సం
కుచిత బుద్ధులు స్వార్థచింతన కోరివిడిచిన కులుకునాతడు
త్యాగగంధము శాంతి కుసుమము ధర్మహారము సమతాక్షతలు
కూర్చియాతని సేవ చేసిన కోరినది మన కొసంగగలడు
కనుక రండోయ్ కదలి రండోయ్ కాలపురుషుని వేడుకొందాం
షష్ఠిపూర్తికి మనకు బహుమతి సంతసమ్మున నొసగు నాతడు
ఈతి బాధలు అవినీతి కడలింక భరతావనిని వీడగ
నేటి భారత ప్రజా మానస పేటి కలగల కలుష పంకము
చెచ్చెరన్ దొలగించి నిర్మల శ్రీలనింపగ ప్రేమ పంచగ
ఉన్న కొంపకు నిప్పుపెట్టే ఊహ లన్నిటి తగుల బెట్టగ
తప్పిపోయిన అహింసాశిశు తల్లజాని మన కప్పగించగ
కాలపురుషుని వేడుకొందాం కదలి రండోయ్ కదలి రండి

—సూర్యదేవర రవికుమార్

# పెన్ ఫ్రెండ్

విరక్తిగా నవ్వింది రాధిక

రోజూ వుండే భాగోతానికి ఏ వేళ అయితేనేంలే!

మనిషిని చూస్తే ఎడిరాయిలాగ వుంది గొంతు వింటే ఖణేల్‌మంటోంది ఏం రోగమోయ్ బాగా లేదంటుందీ?

మాట్లాడలేదు రాధిక

మళ్లీ వసంతే అదికాదోయ్ ఏ రోజూ వేలు కదపకుండా కూర్చుని తల వెంట్రుక కొణ్ణించీ కాలి గోరు దాకా మీ చేతే చేయించుకుంటుందికదా తిని కూర్చుంటారంటుంది మీ ఎన్నికి నోరెలా వచ్చిందోయ్ అన్నది నిరసనగా

ఈమాటూ మాట్లాడలేదు రాధిక ప్చ్ అని పెదవుల్తో చప్పుడు మాత్రం చేసి వూరుకున్నది

విసుగొచ్చేసింది వసంతకి ఇంత మూగ మొద్దువేమే ఆ గయ్యాళి నోటికి నోరివ్వలేవు సరే ఏదో కాస్త ఓదార్చుదామనుకుంటేనూ నాలిక మెదపవేమే చనువుగా విసుక్కుంది

రాధిక కళ్లెత్తి చూసింది ఆమె మనసులో క్షణం దీనమైన మాణిక్యాంబ రూపం కదలాడింది తనా మూగ మొద్దు ఊహు అసలయిన మూగతనం తన తల్లిది

నాలుగు రోజులయి నడుము బెణికి నానా యాతనా పడుతూ చాకిరీ అంతా పళ్ల బిగువున నెట్టుకొస్తున్నదేగానీ నాకు ఇలాగా అని నోరు విప్పి చెప్పుకోలేదు తన తల్లి

ఎంత వెన్నుపూస లాగేస్తున్నా వుండీ వుండీ గోడకి జార్లబడుతూ అలాగే రాత్రి కడవంత గుమ్మడికాయా తను ఒక్కతే తరిగింది గానీ మరొకర్ని ఎలవలేదు

నడుం నెప్పితో నిన్ను చెయ్యమంటానా నేను లేనూ కాస్త సాయం జేస్తే చాల్లే నువ్వు అని రెండు శేర్ల పప్పు నానబోసిన తోటకోడలు తెల్లారేవేళకు గుండెల్లో నెప్పొచ్చిందని వంక పెట్టి పక్క దిగకపోతే మాట్లాడకుండా రోటి ముందర కూర్చున్నదే కానీ ఇదేమనలేదు

అన్ని పనులూ చక్కబెట్టి ఈ గుడ్డలు మాత్రం పిండి ఆరేయ్ పిన్నీ కాలేజీకి టయిమయిపోయింది అని అభ్యర్థించిన కూతుర్ని పట్టుకుని చెడామడా దులిపేస్తూంటే గుండె గొంతుకలో కొట్లాడుతోన్నా కిమ్మనలేదు

ఈనాటి మూగతనం కాదు ఆవిడది ఎన్నాళ్లదో ఎన్నేళ్లదో

కష్టాలు కృంగదీస్తున్నా అన్యాయాలు అణిచేస్తున్నా బాధలు దాడి చేస్తున్నా మౌనంగా ఓర్చుకోవటమే నేర్చుకున్నది గానీ ఎదురు తిరిగి ఒక్కమాట ఒక్కమాట ఐనా అని ఎరుగదు తన తల్లి ఆవిడ మూగతనం ఎవరికి అర్థమవుతుంది

భారంగా నిట్టూర్చింది రాధిక

ఏం మాట్లాడమంటావు అన్నది నిర్లిప్తంగా

ఏం జరిగిందో ఏమిటో చెప్పరాదూ!

ఏం చెప్పుకున్నా ఏం ప్రయోజనం వసూ? అడిగింది రాధిక విరక్తిగా

ఆ మాటతో వసంత మొహం చిన్నబోయింది

అంతలో రోషం తెచ్చుకుని ఆరుస్తాననీ తీరుస్తాననీ చెప్పమనటంలేదే అలా లోలోపల స్వయంపాకం చేసుకుని ఇంత భారున నిట్టూర్పులు విడిచేకన్నా నాకు చెప్పుకుంటే నేను అయ్యో అంటే కొంతన్నా బరువు తగ్గి తేలికవుతావని నా తాపత్రయం అయినా నా ఎచ్చిగానీ స్నేహితురాలివని నేను పాకులాడ్డమేగానీ నువ్వు నన్ను పరాయిగ చూస్తున్నావు ఇదివరకులా మనసు విప్పి మాట్లాడ్డమే మానేశావు నీకీమధ్య ముక్కూ మొహం తెలీనివాళ్లే దగ్గర బంధువులయి పోయారు అన్నది కినుకగా మూతి ముడిచి

వసంత అలకకి చిన్నగా నవ్వింది రాదిక అప్యాయంగా ఆమె చేయి తన చేతిలోకి తీసుకుని వత్తి వదులుతూ ఎంత మాటన్నావు నిన్ను మించిన ఆప్తులు ఎవరున్నారు వసూ నాకు అన్నది

ఉందిగా నీ పెన్ ఫ్రెండ్ కీర్తి ఆమెగారికయితే పేజీలకొద్దీ కష్ట సుఖాలు వెళ్లబోస్తావు నా దగ్గర నోరు విప్పమంటే మాత్రం ఏం ప్రయోజనం అంటూ లాభనష్టాలెంచుతావు తెలిసిపోటంలా నీకు ఎవరు ఎక్కువో! అన్నది నిష్ఠూరంగా

మరోసారి నవ్వింది రాధిక సలువగ్గిస తళుక్‌మనేలా

ఎచ్చి వసూ! ఎందుకనుకుంటున్నావ్ అలాగ? ఎప్పటి స్నేహం మనది? నువ్వన్నట్టుగా నిన్నగాక మొన్న పరిచయమైన ఆ కీర్తి నీ కంటె ఎక్కువా! నా సొదతో నిన్ను కూడా కలత పెట్టడ మెందుకనిగానీ నీ దగ్గర దాచే రహస్యమేముంటుంది నాకు నాయీ కడగండ్ల జీవితం నీ చల్లని చెలిమి ప్రేమాదరాలు లేకపోతే మరింత బాధావహంగా వుండేదనే విషయం నేను మరువగలనా? నిన్ను నేనెప్పుడూ నా ప్రియబాంధవిగానే ఎంచుకుంటాను వసూ ఈ మాట నిజంగా నిజం నన్ను నమ్మవా

ఆర్ద్రస్వరంతో చెబుతున్న రాదిక మాటలకి కరిగిపోయింది వసంత

పో ఉత్త మాయలాడివి నువ్వు మాటలతో మురిడీ కొట్టించటంలో నీకు నువ్వేసాటి అని నవ్వేసింది

మాటల్లోనే కాలేజీ ఆవరణలోకి ప్రవేశించారు ఇద్దరూ

సరే! నేను పోతున్నాను టీజర్లో కలపటం మర్చిపోవుగా అంటూ తన క్లాస్ రూం వైపుగా నడిచింది వసంత

వసంత బియస్సి రాధిక బికాం అంచేత కాలేజీ ఒకటే అయినా క్లాసులు వేర్వేరు రోజూ కాలేజీదాకా కలిసి వచ్చినా ఇక్కడ విడిపోక తప్పదు వాళ్ళు

ఆలోచిస్తూ తన క్లాస్ రూమ్ వైపు నడక సాగించింది రాదిక

తను అన్నదాంట్లో అతిశయోక్తులు లేవు వసంత స్నేహశీలి తనంటే ప్రాణం పెడుతుంది కపటం లేకుండా తన్నభిమానించే ఆ అమ్మాయి దగ్గర కూడా మనసు విప్పుకోటానికి లేదు ప్చ్

కోకిలాంబకీ నాలుగిళ్లవతల వుండే వసంత తల్లికీ దోస్తీ రాధిక ఏమాటో జారితే కావాలని కాదు గానీ రాధిక మీది అభిమానంకొద్దీ మీ స్నేహితురాలు

అలాగ కాల్చుకు తింటుందెం వాళ్ళని! అని ఆ మాట వసంత తల్లి దగ్గర బయట పెట్టడం, ఆవిడ వెళ్ళి కోకిలాంబకి అంటించడం దాంతో తల్లీ కూతుళ్ళకు కొన్నాళ్ళపాటు ఇల్లు నరక మవడం ఇట్లాంటి అనుభవాలు రెండు మూడయ్యాయి

ఇదీ ప్రమాదం మీ అమ్మతో అనకు అని వసంతకు చెప్పడం ఏం బావుంటుంది?

అప్పట్నించి ఇంటి విషయాలు మాట్లాడాల్సివస్తే జాగ్రత్తగా వుంటుంది మౌనంగావుంటం లేకపోతే మాట తప్పించి దాట వెయ్యటం చేస్తోంది రాధిక

* * * * * * * * * * * * *

కాలేజీ వదిలారు

అరవిచ్చిన పువ్వుల్లాంటి అమ్మాయిలు గుంపులు గుంపులుగా జట్లు జట్లుగా నవ్వుకుంటూ తుళ్ళుకుంటూ కబుర్లు చెప్పుకుంటూ వెళ్ళిపోతున్నారు రాదిక కాలేజీ ముందున్న గార్డెన్లో కూర్చుని వసంత కోసం నిరీక్షిస్తోంది

వసంత కారోజు లాస్టవర్లో ప్రాక్టికల్స్ వున్నాయి లీజర్లో కలిసినప్పుడే చెప్పింది

కాస్త ఆలస్యమయినా వెళ్ళిపోకు నేను వచ్చేదాకా గార్డెన్లో కూర్చోనుండు అని

రాధిక వాచీ చూసుకుంది ఇంకో పావు గంటలో వసంత వచ్చేస్తే ఫరవాలేదు ఇంకా ఆలస్యమయితే ఇంటి దగ్గర మళ్ళీ పిన్నితో రభస అసలే కోపంమీదుంది ఎన్నంటుందో ప్రొద్దున్న చెప్పింది కూడాను సాయంత్రం కాలేజీనించి ఒచ్చేక మిల్లు కెళ్లాలి నువ్వు అని

పరధ్యానంగా ఆలోచనలో పడిన రాధిక వేళ్ళు యదాలాపంగా చేతిలో వున్న పుస్తకాలని కదిపాయి

ఎకనమిక్సు నోట్సు లోంచి గులాబి రంగు కవరొకటి జారి పడింది

అది కీర్తి రాసిన ఉత్తరం

పైకి తీసి చేతిలో వుంచుకుని ఆప్యాయంగా తడిమింది రాధిక

కీర్తి!ఆ పేరు తలుచుకుంటేనే తన మనసూ, శరీరమూ పులకించిపోతా యెందుకని?

దప్పిగొన్న పాంథుడికి కనబడిన చలివేంద్రంలా కడలి నడుమ మునకవేసే దీనుడి చేతి కందిన తెప్ప అంచులా ఆమె ఉత్తరం చదువుకుంటున్నప్పుడు తనక్కలిగే స్వాంతన ఎంత హాయిగా వుంటుందని

స్నేహానికి అంత శక్తి వుందా!

ఆమెనించి ఉత్తరం అందిన రోజున ఎంతో ఆనందం పిచ్చిగా ఎగిరి గెంతులు వేయాలన్నంత ఉత్సాహం, కొన్ని క్షణాలు ఇహలోకాన్ని మరువగలిగే పారవశ్యం మరో ప్రపంచంలో వున్నట్టు తన్మయత్వం , దేన్నయినా గెలువగలనన్న ధీమా, ధైర్యం తనక్కలుగుతా యెందుకని?

స్వచ్ఛమైన మైత్రిలో అంత మాధుర్యమున్నదా?

రాధిక చిన్నగా నవ్వుకున్నది

ఆశ్చర్యం కాకపోతే ఒకరి మొహం ఒకరు చూసుకుని ఎరగరు కేవలం కొన్ని నెలల ఉత్తరాల పరిచయంలో తమ ఇద్దరిమధ్య అనుబంధం ఎంతగా బలపడిందని!

అసలు తమ పరిచయమే ఎంత గమ్మత్తుగా జరిగిందని!

రాధిక జ్ఞాపకాల పుటలు తిరగేసింది

ఆరోజు ఎకనమిక్సు క్లాసు జరుగుతోంది

లెక్చరర్ వసంతరావుగారు మన ఆర్థిక వ్యవస్థ ఏ పరిస్థితుల్లో తల్లక్రిందులవుతుందో అన్న విషయంమీద ఉదాహరణలతో అనర్గళంగా ఉపన్యసిస్తున్నారు

రాధిక దానిలో పూర్తిగా లీనమై వింటోంది

ఆ సమయంలో ఎవరో అంతగా స్నేహంలేని తన క్లాసుపిల్లో వచ్చి ఇచ్చిందొక కవరు నీకు ఉత్తరం వచ్చింది ఇదిగో అని

తనకు ఉత్తరం రాసేవాళ్ళు ఎవరున్నారు అందునా కాలేజీ ఎడ్రసుకి? రాధిక భృకుటి ముడి పడింది

ఇక పాఠంమీద మనసు నిలవలేదు

మేనమామ తప్ప తమకు ఉత్తరం రాసే ఓపిక వున్న బంధువులు స్నేహితులూ ఎవరూ లేరే

ఆ మేనమామ అయినా ఏ ఆర్నెల్లకోసారో పినతండ్రి కేరాఫ్‌న తల్లి క్లుప్తంగా క్షేమ సమాచారా లడుగుతూ ఓ కార్డు ముక్క రాసి పడేస్తాడే తప ప్రత్యేకించి తన కెప్పుడూ రాయలేదే

అయినా ఆ కవరుమీది ఎడ్రసు మేనమామ దస్తూరీ కాదు

మరెవరు రాసారు?

కొంపదీసి ప్రేమలేఖ అనుకుందామన్నా ఇది కో ఎడ్యుకేషన్ కాలే కాదే రాదిక కవరు తిప్పి ఫ్రమ్ ఎడ్రసు చూసింది

కీర్తి బొంబాయి, ఏదో స్ట్రీట్ పేరు, పిన్‌కోడ్ వ్రాసి వున్నది

కీర్తి! ఆడపేరే అంతవరకూ నయమే

తలబద్దలు కొట్టుకున్నా తను ఎరుగున్న వారిలో ఆ పేరు గల వాళ్ళెవర ఉన్నట్టు గుర్తు రాలేదు

లీజర్ వరకూ ఎలాగో ఉగ్గపెట్టుకునుంది

లీజర్లో అంతా బయటకు వెళ్లాక జాగ్రత్తగా కవరు విప్పింది

నీలి రంగు కాగితంమీద ఆకుపచ్చ సిరాతో రాసిన పొందికయిన అక్షరాలు

మిస్ రాదిక–

వందనాలు తెలుగులో రాసిన మీ ఉత్తరం అందుకొని నేనెం సంబరపడ్డానో మీకు తెలుసా!

దూరంగావున్న అత్యంత ఆత్మీయు లెవరో హటాత్తుగా దరిచేరి వాత్సల్యంగ వెన్ను నిమిరి బావున్నావా అని పరామర్శించినట్టనిపించి అప్రయత్నంగా కళ్ళ తడి అయ్యాయంటే నమ్ముతారా మీరు?


నిజం ఆంధ్రదేశాన్ని వదిలి ఇన్ని ఏళ్ళయినా పుట్టిన గడ్డమీద మమకారం నన్నొదలలేదు నేను మనిషిగా నిలబడిందక్కడే అన్న సంగతి మరువలేదు తెలుగు మొహం చూడ్డం కోసం, తెలుగు మాట వింటం కోసం ప్రాణం తహతహలాడిపోతుందిప్పటికీ

న్యూస్ టైమ్ పెన్ ఫ్రెండ్స్ కాలమ్‌లో మీ ఎడ్రస్ ఎన్నుకొన్న కారణం మీర తెలుగమ్మాయనే మిమ్మల్ని తెలుగులోనే ఉత్తరాలు వ్రాయమని అభ్యర్థించిన కారణమూ అదే

మీరు నా కోరిక మన్నించారు చాలా సంతోషం

ముఖ్యంగా నాకు రాధిక అన్న పేరు చాలా ఇష్టం రాదికా ముందూ వెనకా తోకలు లేకుండా వుంటే ఇంకా ఇష్టం ఏమనుకోకండేం అంచేత మిమ్మల్ని మొదటిసారే అయినా విజయ రాదికా అనకుండా రాదిక అని సంబోదించాను అభ్యంతరం చెప్పరుకదూ!

రాధికా! వంటరితనం గురించి మీకు తెలుసా అనాథగా జన్మించి అనాథగా పెరిగిన నన్నడగండి చెబుతాను అది ఎంత భయంకరమైనదో నేను స్వయంగా



## పెన్ ఫ్రెండ్

అనుభవించాను

ఇంకొకరి స్నేహం కోసం? అభిమానం కోసం వాచిపోతూ బ్రతికాను బ్రతుకుతున్నాను

మీ ఉత్తరం తెలుగులో రాసిన మీ ఉత్తరం నా మొదటి లేఖను స్నేహ హస్తంగా అందుకున్నానని వ్రాసిన మీ ఉత్తరం స్నేహార్తితో తపించిపోతున్న నా ఎదలో పన్నీటి జల్లులు కురిపించిందనటంలో అతిశయోక్తి లేదు

యాంత్రికమైపోయిన నా జీవితాన మీ మైత్రి నవ జీవాన్ని నింపుతుందని ఆశ మన చెలిమి అవిచ్ఛిన్నంగా సాగాలని భగవంతుడే దిక్కుగా పెరిగిన నేను ఆ భగవంతుణ్నే వేడుకుంటున్నాను

తిరిగి మీ ఉత్తరం కోసం వేయి కన్నులతో ఎదురు చూస్తూంటానని మరిచిపోవద్దు - కీర్తి

కదిలిపోయింది రాధిక ఎంత హృద్యంగా రాసిందో '

ఒక్కటిమాత్రం స్పష్టమయింది ఆ వుత్తరం తనదికాదు కె విజయ రాదికది తను కె వి రాదిక ఈ ఇంగ్లీషు పొడి అక్షరాలవల్ల ఈ తిప్పలు వచ్చి పడ్డాయి.

కాలేజీలో ఆ అమ్మాయినికె విజయ అనీ తనని కె వి. రాదిక అనీ పిలవటం అలవాటు ఎడ్రసు కె వి రాదిక అని వుంటంతో తనది కాదనే అనుమానం ముందుగా తనకీ రాలేదు

విజయ పదిహేను రోజులయి కాలేజీకి రావటంలేదు వారం రోజుల్లో ఆ అమ్మాయి వివాహమట

ఇప్పుడేమిటి చెయ్యటం!

ఏముంది మార్కెట్‌కి దగ్గరలోనే వాళ్ళిల్లు సాయంత్రమో రేపో కూరలకి వెళ్ళినప్పుడు వాళ్ళింటికి ఓసారి వెళ్ళొస్తే సరి కవరు పొరపాటున తెరిచినందుకు సారీ చెప్పేసి ఆ అమ్మాయి ఉత్తరం ఆ అమ్మాయి కిచ్చేస్తే తన బాధ్యత తీరిపోతుంది

స్థిమితపడింది రాధిక


కానీ అనుకున్నది అనుకున్నట్టుగా కాలేదు

విజయ ఆ ఉత్తరాన్ని చూస్తూనే పాముని చూసినట్టు త్రుళ్ళి పడింది

రాదిక చెయ్యి పట్టుకుని దాదాపు లాక్కుపోతున్నట్టే డాబామీదికి తీసుకు పోయింది

నీ పుణ్యం ఎవరన్నా వుండగా ఇచ్చేవుకాదు - సమాదానాలు చెప్పలేక చచ్చుండేదాన్ని అన్నది

ఆ వుత్తరాన్ని చదవనైనా చదవకుండానే కవరుతో సహా చిన్న చిన్న ముక్కలుగా తుంపి గాలి కెగరేస్తూ, ఏదో సరదాకి మొదలెట్టానీ పెన్ ఫ్రెండ్‌షిప్




ఇకనించీ ఇలాటివన్నీ బంద్' అంది తేలిగ్గా

ఒక్కమాటుగా గాలి కెగిరి నెమ్మదిగా నేల రాలిపోతున్న ఆ కాగితం ముక్కలు చూస్తుంటే విలవిల్లాడింది రాదిక మనసు

పాపం నీ దగ్గరనించి సమాదానం రాకపోతే దానికోసం ఎదురు తెన్నులు చూసే తనకి డిజప్పాయింట్‌గా వుండదూ?

ఆ పోనిద్దూ అయినా అంత బాద పడిపోటానికి మా మద్య గల పరిచయ మెంతని? తన గురించి చెప్పుకుంటూ తానొకటి రాస్తే నన్ను నేను పరిచయం చేసుకుంటూ నేను జవాబు రాసేను అంతే

నువ్వు ఇలా అంటున్నావు గానీ ఆ అమ్మాయెంత జాలి పుట్టేలా రాసిందో తెలుసా? తెలుగులో రాసిన నీ ఉత్తరంతో ప్రాణం లేచొచ్చినట్టే రాసింది

వింతగా చూసింది విజయ ఆ తరవాత మెల్లగా వూ ఉంటూ నవ్వింది

పోనీ ఇప్పుడు మాత్రం మీ స్నేహాన్ని కొనసాగిస్తే ఏమోయ్? ఉత్తరాల వరకేగదా ఎక్కడో బొంబాయిలో వున్న మిత్రురాలికి నెలకో ఉత్తరమన్నా రాయలేవా? అనడిగింది రాదిక ఎలా అయినా ఒప్పించాలని

అమ్మో కుదరదు మా అత్తారివైపువాళ్ళు అసలే పాతకాలం వాళ్ళట వాళ్ళకి ఇలాంటివి తెలిస్తే లేనిపోని అనుమానాలు ఎవరూ ఏమిటీ మనవాళ్ళేనా? ముక్కూ మొహం తెలీని వాళ్ళతో స్నేహ మేమిటీ? ఇలా ఎన్నో ప్రశ్నలు సందేహాలు ఎందుకొచ్చిన గొడవ చెప్పు అదీగాక పెళ్ళయి సంసారంలో పడ్డాక ఇలాంటి వాటికి సమయ మెక్కడుంటుంది? నవ్వుతూ అన్నది విజయ

ఇవన్నీ ఆపేపర్‌కి ఎడ్రసు ఇచ్చేముందు ఎందుకు ఆలోచించలేదు? రాదిక అసహనంగా అడిగింది

అప్పటికి నాకు పెళ్ళి కుదరలేదు అమ్మా నాన్న ఇంత చిన్న విషయాలు పట్టించుకునేవాళ్ళు కాదు ఏదో ఇలాటి ఎడ్వంచర్స్ లేకపోతే కాలేజీ లైఫ్‌లో థ్రిల్లింగ్ ఏముంటుంది? ఇదో తమాషాగా వుంటుందని మొదలు పెట్టాను అంతే పెళ్ళితో కాలేజీ జీవితానికి ఫుల్‌స్టాప్ పడిపోతోంది దాంతో పాటే ఇదీను ఈమాత్రానికి పెద్దగా ఆలోచించాల్సిందేం వుంది తేల్చేసింది విజయ

హతాశురాలయింది రాదిక

ఆమె మళ్ళీ రాస్తేనో? అన్న దానికి నాకు మాత్రం తెచ్చివ్వద్దు చటుక్కున చెప్పింది విజయ నీది కాదని చెప్పి తిప్పి పంపెయ్ నేనిక ఎటూ కాలేజీకి గుడ్‌బై చెప్పేస్తున్నాను కాలేజీ ఎడ్రసుతప్ప ఇంటి ఎడ్రసు తనకి ఇవ్వలేదు గనక ఇంటికి వస్తాయేమోఅన్న బయం లేదు రెండుత్తరాలకీ జవాబులు రాకపోతే తనకే అర్థమవుతుంది

మరిక ఆ టాపిక్ ఎత్తనివ్వలేదు విజయ

తిరిగి వచ్చేసింది రాదిక

ఆ రాత్రి రాదికకి ఎంతకూ నిద్ర పట్టలేదు

గుండెల్లో ఏదో సన్నగా గుబులు

ఎవరిదో దూరంగా అస్పష్టంగా బేలగా వున్న రూపం

ఆర్ద్రస్వరంతో నన్ను మరిచిపోతావా రాధికా? ఉత్తరం రాయవూ? అంటున్నట్టు బావన

నావాళ్ళన్నవాళ్ళు లేని ఏకాకిని నీ ఉత్తరమే నా సమస్త బంధుకోటీ, స్నేహజనమూ అనుకున్నానే, నన్నింత నమ్మించి అన్యాయం చెయ్యటం న్యాయమా? అని నిష్ఠూరమాడుతున్నట్టు ఊహ

'పాపం వంటరిని అని రాసింది అయినవాళ్ళకు ఎడంగా ఒక ఆడపిల్ల ఆ మహా పట్నానికి ఎందుకు చేరుకుందో? ఉత్తరం ముక్క బాగ్యానికి అంత దీనంగా దేవుళ్ళాడాల్సిన పరిస్థితులేమిటో? అనే ఆలోచనలు రాదిక మనసును కలచి వేశాయి

మర్నాడు వెనక ముందాడుతూనే ఎవరికీ తెలీకుండా కీర్తికి గుర్తున్న అడ్రస్‌కి ఉత్తరం రాసి పడేసింది

విజయ రాదిక వివాహమన్న సంగతీ ఇకపైన ఆమె కీర్తితో ఉత్తర ప్రత్యుత్తరాలు విరమించుకుంటున్న వైనమూ, పొరపాటున ఆమె ఉత్తరం తా నందుకుని చదివినందుకుగానూ ఆమె కా విషయం తెలుపటం నైతిక బాద్యతగా అనిపించి జవాబు రాస్తున్న వివరమూ వ్రాసి పోస్టు చేసింది

# స్వంత గృహాలు

నివాస గృహాలకు చాలా కొరతగా వుంది. స్వంత ఇళ్ళు నిర్మించుకోవాలన్న ఆరాటం ఎక్కువవుతోంది.

**1987 అంతర్జాతీయ గృహవసతి సంవత్సరంగా నిర్ణయించారు**

తక్కువ, మధ్య తరగతి ఆదాయాల వారికి గృహ వసతి, ఆర్థిక సహాయం వాటాదారులకు ప్రత్యేక సౌకర్యములు అన్ని వివరాలకు మాకు వ్రాయవచ్చు.


## చెరుబిక్ హౌస్ లీజింగ్ & ఫైనాన్స్ కం. లిమిటెడ్.

(కంపెనీల చట్టం 1956 క్రింద నమోదైనది)
18/267, న్యూ పోస్టల్ కాలనీ రోడ్.
**పటమట, విజయవాడ-520 006**






**M/s. Man Pharma Agencies**
ELURU ROAD, VIJAYAWADA-520 002
Phone 75696

# పెన్ ఫ్రెండ్

తిరుగు టపాలో కీర్తి దగ్గర్నించి మళ్లీ ఉత్తరం వచ్చింది

విజయ రాధిక గృహిణి అవుతున్నందుకు ఆనందం వ్యక్తం చేసి ఆమె తనకు ఉత్తరాలు వ్రాసేందుకు వీలుపడని పక్షంలో నిర్బంధంచేసే ప్రసక్తి లేదని వ్రాస్తూ -

మీరు కూడా రాధిక

నే నెవరో ఎరుగకపోయినా స్నేహ పూర్వకమైన పలకరింపు కోసం నా హృదయం పడే ఆరాటాన్ని అర్థం చేసుకున్న సహృదయులు కూడా

నాదొక విన్నపం

దయవుంచి నన్ను మీ నేస్తంగా స్వీకరించితే అది నా అదృష్టంగా బావిస్తాను

ఎప్పుడైనా గుర్తు వచ్చినప్పుడు నాలుగు ముక్కలు వ్రాసి పడేయండి అంతే నేను మిమ్మల్ని కోరేది

నా ఆశ నిరాశ చేయరనే నమ్మకంతో

కీర్తి

ఏదో ఆకర్షణ ఆ అభ్యర్థనని తోసిపుచ్చనివ్వలేదు రాధికని

అలా మొదలయింది వారి స్నేహం

కీర్తి వ్రాసే ఉత్తరాలు ఉత్తరాలు కావు ఎవరో కవి అన్నట్టు రసరమ్యాలోకాల వాకిళ్లు


చదువుతోంటే ఎదురుగా మనిషితో సంభాషిస్తున్నట్టే వుంటుంది

ఒక జాబులో తను చేసే ఉద్యోగం నైట్ కాలేజీలో చదువుతోన్న ఉన్నతస్థాయి విద్య ఈ రెంటి నడుమా యంత్రంలా సాగిపోయే దిన చర్యా' అయిదు నిమిషాల తీరిక గూడా చిక్కనివ్వని బిజీ జీవితమూ గురించి వ్రాసింది

ఒకదాన్లో ప్రకృతి సౌందర్యాల్ని ఆస్వాదిస్తూ ఆరాదించటమే తన పని అన్నట్టుగా ఏట్టుల కలకలలలో గల సంగీత గమకాలూ, విచ్చుతోన్న గులాబిబాల రేకుల్లో కారుణ్యపు లావణ్యశోబా రేరాజు కురిపించే వెన్నెల్లోని మెరుపూ పసిపాప బుగ్గల నునుపూ గురించి మహా సొగసుగా బావుకురాలిలా వర్ణించి చెబుతుంది

మరో ఉత్తరంలో మొదలు పెట్టడమే దీనాతిదీనంగా 'నా అన్న వాళ్ళు లేని ఏకాకిని నా ఉన్నతికి ఉప్పొంగేవాళ్ళుగానీ నా గురించి విచారించి కన్నీటిబొట్టు రాల్చేవాళ్ళుగానీ లేని నిర్భాగ్యజీవిని అంటూ దయనీయంగా వాపోయేది

ఆ వెంటనే మరోదాన్లో ఎవరూ లేకపోవట మేమిటి? నన్ను చూడంగానే హోరున సంతోషం వ్యక్తం చేస్తూ పరిగెత్తుకువచ్చి అలల హస్తాలతో నా పాదాలు ప్రేమగా నిమిరి వచ్చావా అని పరామర్శించిపోయే సముద్రుడు




తెల్లవారురూమున తలుపు తీయటం ఆలస్యం రుంమ్మంటూ లోనికి దూసుకొచ్చి ముఖాన్ని తాకి ముద్దు పెట్టి గుడ్‌మార్నింగ్ చెప్పే ప్రబాత వాయువుల్సూ,

రోజూ ఒకే వేళకు వరండాలో వాలి నే వేసే గింజలు బ్రేక్‌పాస్టు చేసి కువకువలాడుతూ కృతజ్ఞతలు చెప్పే పావురాళ్ళూ,

సాయంత్రం ఆఫీసునించి వచ్చి తాళం తీయంగానే నా కాళ్లకడ్డంపడి కుతుకుతుమంటూ మారాం చేస్తూ ఎంత సేపయ్యింది మమ్మల్ని వదిలి? ఎత్తుకోమని గారాలుపోయే నా పెంపుడు కుందేళ్ళూ

వాటి లాలన తరవాత చేద్దువులే నే నొచ్చాను చూడు అంటూ కిటికీలో రెపరెపలాడుతూ తన వునికిని తెలియజేసే నీనించొచ్చిన ఉత్తరమ్మూ

ఇవన్నీ నావాళ్ళు

నేనంటూ లేని రోజున ఎక్కడికి వెళ్ళేవు మిత్రమా అని నన్ను తప్పకుండా తలుచుకుంటారు అని తృప్తి పడేది

ఇంకోసారి వాళ్ల ఆఫీస్ గొడవలూ తను చూసిన సినిమాల్లో వున్న చెత్త, తను దర్శించలేకపోయిన స్థలాల ప్రాశస్త్యమూ ఆవేళ వండుకున్న కూరా, నెల్లాళ్ల క్రిందట ప్రపంచ సమస్యా ఈ రోజు పేపర్లో రాజకీయాలూ ఎకిలి ఎట్టతోక పొడవెంతా? అన్న ముఖ్య సందేహమూ అర్థరాత్రి నిద్రలేచినప్పుడు ప్రకృతి వినిపించే నిశ్శబ్ద సంగీతమూ ఇలా కలగూర గంపలా నాలుగు రావుల ఉత్తరం వెంట్రుకవాసి సందులేకుండా నింపేసేది

ఒక్కొక్కసారి, నేను మైళ్ళ పొడుగు ఉత్తరాలు రాస్తుంటే నువ్వు అరపేజీతో సరిపెడతావా? నేను కూడా ఇంతే సంగతులు - చిత్తగించవలెను అని సంతకం పెట్టేసేది

పండగ పండక్కి స్వయంగా ఎంతో చక్కగా గోటతో చిత్రాలువేసి గ్రీటింగ్స్ వ్రాసి పంపుతూ ఆ బొమ్మల్లో నీ పోలికలేమన్నా పట్టుకో గలిగేనేమో చెప్ప... అని చిన్న పిల్లలా అడిగేది

నవరసాలు మేళవించినట్టుండే కీర్తి లేఖలు తనలో నూతనోత్తేజాన్ని కలిగిస్తాయి కొండంత బరోసా అనిపిస్తాయి ఇద్దరి మధ్యా విడదియులేని బాందవ్యమేదో ఏర్పడిందనిపిస్తుంది

తనెవరో ఆమెవరో ఇదంతా పూర్వజన్మ సుకృత బందం కాకపోతే మరేమిటి?

* * * * * * * * * *

బావుంది, ఏమిటా ఒళ్ళు తెలియని మైకం ఇకనైనా ఈ లోకంలోకి దిగి ఆ కవరు దాచివేస్తావా? లేక ఇంకా ఇట్లాగే మురిసిపోతూ కూర్చుండి పోతావా?

ఉలిక్కి పడి చూస్తే ఎదురుగ వసంత

నవ్వుకుంటూ లేచింది రాదిక

కాలేజీకి వచ్చే ఈ ఉత్తరాల వ్యవహారం వసంతకే తెలుసు ఇంకే అమ్మాయి వీటి గురించి ప్రశ్నించినా మా కజిన్ రాస్తుంటుంది నా ఈడుదే అని చెబుతుంది రాదిక

అవునని సమర్థిస్తుంది వసంత

కోపమొచ్చినప్పుడు నీకా కీర్తే యెక్కువ అని దెప్పి పొడుస్తుంది కూడా

వసంత భుజం మీద చేయివేస్తూ చాలా ఆలస్యం చేసావు ఎన్నితో చివాట్లు తప్పవు అన్నది రాదిక అడుగులు చక చక వేస్తూ

రాదిక అదృష్టమో అనాలి వెళ్లేసరికి ఇల్లు ప్రశాంతంగావుంది

ముందు హాల్లో వీన తండ్రి రామశర్మ ఆఫీసు కాగితాలు చూసుకుంటూ తలెత్తి చూసి ఏమ్మా ఇంత ఆలస్యమయిందేం? ప్రైవేటు క్లాసుందా? అని అడిగి సమాదానానికి ఆశించకుండా మళ్లీ కాగితాల్లోకి తలదూర్చాడు

ఆయనంతే ఏమీ పట్టించుకున్నట్టుగా వుండడు అది సహజ ప్రవృత్తో లేక తప్పించుకు తిరిగే చతురతో ఎప్పుడూ తేలని రహస్యం

వంటింట్లో తల్లి రాత్రి వంటక ప్రయత్నం చేస్తోంది

రామశర్మ రాత్రిపూట బోజనం చేయడు ఆయనకి పలహారం కోకిలాంబ ఆయుర్వేదం మందు తింటోంది ఆవిడకు పత్యం వంట సాయంత్రం కూడా పొద్దుటంత ప్రయత్నమూ చేయాల్సిందే రోజూ

అరటకాయ ముక్కలు తర్గిగి నీళ్లలో వేస్తోంది కోకిలాంబ రాదికని చూసి తల తిప్పుకున్నది

బిందెలో నీళ్ళు ముంచుకుని తాగుతున్న కూతురితో మొహం కడుక్కునిరా అమ్మలూ కాఫీ వెచ్చపెడతాను అన్నది మాణిక్యాంబ

నాక్కూడా ఓ చుక్క ఇవ్వక్కయ్యా తలపగిలిపోతున్నట్టుగా వుందెందుకనో అంది కోకిలాంబ– స్టౌ మీదికి కాఫీ గిన్నె ఎక్కిస్తున్న మాణిక్యాంబతో

పంతం కాకపోతే అరగంట కాలేదు ఆవిడ భర్తతో కలిసి కాఫీతాగి కొంచెం పాలు ఉంచింది కూతురికని దాన్తో ఇద్దరికి కాఫీ చెయ్యాలంటే పని దానిమీద ఎందుకో ఆ కక్ష

నిర్వికారంగా గ్లాసుడు నీళ్ళు అందులో ఒంపింది మాణిక్యాంబ

ఆగ్రహమొచ్చినప్పుడు కోకిలాంబ వాళ్ళిద్దరికీ ఆమాదిరి చిన్న చిన్న శిక్షలు విదించడం పరిపాటే

ఆవిణ్ణి ప్రసన్నం చేసుకోపోతే అలాటి చిట్టి పొట్టి మొట్టికాయలు ఇంకెన్ని తినాలో

ఏవో నీళ్ళు వెచ్చగా గొంతులో జార్చేసి పినతల్లిని మంచి చేసుకునే కార్యక్రమంలో పడింది రాదిక

బలవంతాన ఆవిణ్ణి కత్తిపీట దగ్గర్నించి లేపి మాడుకు నూనె పెట్టి నుదుటికి అమృతాంజనం రుద్ది, పాదాలు మర్దనా చేసి ఆమెగారిచేత ఊ అనిపించుకునే సరికి ఏడుగంటలయింది

ఇక పుస్తకాలు తెరుద్దామా అనుకుందిగానీ తల్లి వంటింటి పనిలో కొట్టుకుంటుంటే చూడలేక ఒద్దంటున్నా ఆ పనీ ఈ పనీ అందుకుని వంట అయిందనిపించేసరికి ఎనిమిదిన్నర భోజనాల టైమది అందరి భోజనాలూ అయి వంటిల్లు సర్దటంలో కూడా సాయపడి ఇవతలకొచ్చి పుస్తకాలు ముందేసుకునేసరికి తొమ్మిదిన్నర అరగంట చదివేసరికి ఆవలింపులు పక్కమీద వాలేప్పుడు చూస్తే పదిన్నర

ఓ రాత్రివేళ ఎందుకో మెలుకువ వచ్చింది రాదికకి

పక్క మంచం మీద తల్లి మసుల్తోంది. సన్నగా మూలుగుతూ

దిగ్గున లేచి కూర్చుంది రాదిక

కూతురు లేవటం చూసి నొచ్చుకుంది మాణిక్యాంబ

అయ్యో లేచిపోయావా అమ్మలూ– కొద్దిగా నడుంనెప్పి అంతే పడుకో అమ్మా, అని పక్కకి తిరగటానికి అవస్థపడుతూ అంది

నా దగ్గర కూడా ఏమిటమ్మా మొహమాటం?

రాదిక లేచి తల్లి నడుం రాస్తూ కూర్చుంది కానీ ఎంత రాసినా నడుం స్వాదీనంలోకి రావటంలేదు మాణిక్యాంబకి నెప్పి ఏమాత్రం సర్దుకోవటంలేదు పక్కకి తిరగాలంటే ప్రాణం తడబడుతున్నట్టుగా వుంది

పదిహేను రోజులయింది నడుం బెణికి అప్పట్నించీ మరిదికి మొరపెట్టుకుంది అయొడెక్స్ తెచ్చిపెట్టు నాయనా అని మహానుబావుడు– ఎప్పుడూ మరిచి పోయానమ్మా అనటమే

ఉండమ్మా కాస్త కొబ్బరి నూనన్నా వేసుకొస్తాను లేస్తూ అన్నది రాదిక

ఒద్దులేమ్మా, ఆ నూనెసీసా వాళ్ళ గదిలో వుంది ఈ అర్థరాత్రి ఎందుకు, లేపటం అదే తగ్గుతుందిలే అని మాణిక్యాంబ వారిస్తున్నా వినలేదు రాదిక

తలుపు కొడితే తొందరగానే తీసిందిగానీ కోకిలాంబ మొహంలో చిరాకు కొట్టవస్తోంది

అమ్మకి నడుంనొప్పి మరీ ఎక్కువగా వుంది పిన్నీ కొద్దిగా కొబ్బరినూనె తీసుకుందామనీ వినయంగా అన్నది రాదిక

ఊ అని మూలిగి ఇస్తావుండు అంది కోకిలాంబ లోపలికి వెళ్తూ

సీసా ఇస్తుందనుకుంటే చేతిలో కాస్త వేసి మాయదారి కొబ్బరినూనెకే ఎక్కడలేని దరా వచ్చి పడ్డది మనకేమో నెత్తికీ అదేనయ్యె– ఒంటికీ అదేనయ్యె– రోగానికీ అదేనయ్యె అన్నది

నిశ్శబ్దంగా వచ్చేసింది రాదిక

చేతిలో చూసుకుంటే నాలుగు బొట్లు నూనెలేదు కళ్ళ నీళ్ళొచ్చాయి

'ఇంత నికృష్టులమయిపోయాం ఎందుకని' అని మౌనంగా ఆక్రోశించింది

ఆ కాస్త నూనెలోనే నాల్గు నీళ్ళ చుక్కలు వేసి రంగరించి రాస్తూ అన్నది రాదిక-



"పంచాంగ శ్రవణం"

(చిత్రం డి వి ప్రసాద్, గుంటూరు)

మనం మావయ్య గారింట్లోనే వుండి పోయుండాల్సిందమ్మా

మాణిక్యాంబ ఆశ్చర్యంగా చూసింది కూతురి మొహంలోకి వ్యదని దిగమింగిన జాడలు తెలిసినయ్ నిట్టూర్చి కనురెప్పలు మూసుకుంది

వెర్రి తల్లీ! నాదుడులేని ఆడదాన్ని కన్న తండ్రి కూడా ద్రోహం తలపెట్టే రోజులమ్మా ఇవి– మావయ్య అయితే ఏమిటి బాబయ్య అయితే ఏమిటి అంతా ఒకటే– అసలు మనకి అన్యాయం చేసినవాడు దేవుడమ్మా అన్నది విరక్తిగా ఆమె కనురెప్పల క్రిందనించి రెండు నీటి బొట్లు జారి తలగడలో ఇంకాయి

రాదిక తల్లి దుఃఖం గమనించలేదు ఏమయినా నాన్న లేకపోయాక ఆయన తమ్ముడికి మనల్ని ఆదరంగా చూసే అగత్య మేముంటుందమ్మా మావయ్య అంటావా– నీ తోబుట్టువు మన్ని ఇంత హీనంగా చూసేవాడు కాదేమో అసలు అక్కణ్నించి మనం వీరి పంచకు చేరుకోడానికి కారణమేమిటమ్మా? అన్నది

మాణిక్యాంబ కొన్ని క్షణాలు మాట్లాడలేదు

భర్త పోయాక ఇక్కడకు చేరటంలో పొరపాటు చేసిందా తను?

నెత్తి మీద గూడు పోయిన స్థితిలో తానేడుస్తుంటే తోడబుట్టినవాళ్ళే అయినా తన అన్నదమ్ముల ప్రవర్తన ఎత్తుగడలు అవన్నీ గ్రహించికాదూ ఎంత యోచించి, ఎంత మదనపడి తనక్కణ్నించి తప్పుకుని ఇక్కడికి వచ్చెయ్యాలనే నిర్ణయానికొచ్చిందో ఈ పసి బిడ్డకేం తెలుసు?

మాణిక్యాంబ భర్త పోయినప్పటి సంఘటనలు కళ్ళ ముందు తిరిగాయి

* * * * *

పన్నెండేళ్ళ క్రితం–

విధి హటాత్తుగా తన కటాక్ష వీక్షణాలు చాలించి కలకల్లాడుతోన్న మాణిక్యాంబకేసి వక్రంగా చూసిందావేళ

కడుపునిండా భోంచేసి, సుఖంగా ఆపీసుకు వెళ్ళిన భర్త నిరంజనం గంటకల్లా కడుపునొప్పంటూ మూలుగుతూ ఇంటికి వచ్చాడు ఏ అజీర్తో అనుకుని తనకు తోచిన గచ్చాకు పుచ్చాకు వైద్యాలేవో చేసింది తగ్గలేదు సరికదా హెచ్చాయి గిలగిల్లాడి పోయాడు

అప్పటిగ్గానీ తోచిందికాదు, డాక్టరు దగ్గరకెళ్ళాలని

## పెన్ ఫ్రెండ్

వెడితే ఏముంది? అదేదో మాయదారి జబ్బు ఆపరేషన్‌గ్గానీ తగ్గదట అదీ ఇరవైనాలుగంటలలో పున చెయ్యకపోతే చెయ్యి దాటిపోయినట్టేనట

గంపెడు బంధు బలగముంది ఏం లాభం? సమయానికి ఆదుకున్నది మనోధైర్యమే అయింది మాణిక్యాంబకి భర్తని ఆపరేషను థియేటరుకు పంపి ముక్కోటి దేవతలకీ మొక్కుకుంటూ కూర్చున్నది

కానీ ఏ మూల దైవానికీ మృత్యుదేవతని అడ్డుకునే శక్తిలేకనేమో ఆమె ప్రార్థనలు ఫలించలేదు ఆపరేషన్ పూర్తి కాకముందే కన్ను మూశాడు నిరంజనం

చావుకు పెడితే తద్దినానికి సాంక్షన్ అయ్యే ప్రభుత్వపు శెలవుల్లా అంతా ముగిశాక బిలబిల్లాడుతూ అప్పుడు వాలేరు బంధుజనాలు

నైరాశ్యంలో మునిగిపోయి, కంటనీరుకూడా ఇగిరిపోయి శూన్యమే మిగిలిపోయి, పెనిమిటిని అనుసరించేందుకు సిద్ధంగా వున్న మాణిక్యాంబని మళ్ళీ మనుషుల్లో పడేశారు

మేములేమూ అని ధైర్యం చెప్పేరు. లేక లేక కలిగిన బిడ్డను అనాథను చేస్తారా? అని నిష్ఠూరా లాడేరు, తండ్రి ఎలాగూ దాటుకున్నాడు కన్న తల్లివి నువ్వయినా ఆ పిల్లని పెంచి పెద్ద చేసి అచ్చటా ముచ్చటా చూసుకోవద్దా, అంటూ బాధ్యతలు గుర్తు చేశారు

ఆవిడ తెప్పరిల్లేలోగానే పదిరోజులు గడిచిపోయాయి ఉత్తరక్రియలు సయితం యధావిధిగా జరిగిపోయాయి బీరకాయపీచు చుట్టపక్కాలందరూ వెళ్తూ వెళ్తూ మళ్ళీ ఒకసారి పోయిన నిరంజనాన్ని స్ఫురణకు తెచ్చుకు విచారించారు తలకొకసారీ మాణిక్యాంబని ఏడ్పించారు వేదాంతం చెప్పి ఓదార్చి ఎవరి దారిన వాళ్ళు చక్కాపోయారు

మిగిలినవాళ్ళు– రామశర్మ మాణిక్యాంబ అన్నగారూ, తమ్ముడూను

అప్పుడు వచ్చింది ప్రశ్న– మాణిక్యాంబ ముందు జీవితం ఎక్కడ ఎలా వెళ్ళదీస్తుందీ అని–

అసలా విషయాన్ని లేవనెత్తినవాడు రామశర్మే కళ్ళు తెరవని ఈ పసిదాన్ని పెట్టుకుని నువ్వొక్కర్తివీ ఇక్కడేం వుంటావు వదినా మాతో వచ్చెయ్యి అన్నాడతను

అన్న పోయిన్నాటినించీ రాత్రనీ పగలనీ తేడా లేకుండా తినేదానికీ తాగేదానికీ బేధం తెలుసుకోకుండా, పందిరి లాగేసిన పాదులా కుప్పగా ఓ మూల పడివుంటున్న వదినగార్ని చూస్తుంటే బాధ తెములుకు వచ్చిందతనికి

అది విన్న కోకిలాంబకి మాత్రం చేదు మింగినట్టయింది ఇదెక్కడి తగలాటం అన్నలేడా– తమ్ముడులేడా? వాళ్ళకి లేని ఆరాటం ఈయనకెందుకు? మతిలేకపోతేసరి అని లోపలే గింజుకున్నది ఎక్కడ మాణిక్యాంబ ఊ కొట్టి బుర్ర వూపేస్తుందో అని కంగారుపడింది

ఆ ఆపద రాకుండానే అడ్డుపడ్డాడు మాణిక్యాంబ అన్న

అదేమిటి శర్మా! ఒక్క తల్లి పేగు తెంచుకు పుట్టినవాళ్ళం– వెనక మేమిద్దర ముండీ దిక్కులేని దానిలాగ దాన్నిక్కడ ఎలా వదిలి వెడతామను కున్నావ్ ? అని సిట్టూర్చి దాని బతుకు పూచి పండాలని మీ అన్న నీడకు పంపాం దాని దురదృష్టం ఆ అండ కాస్తా పోగొట్టాడా భగవంతుడు ఏం చేస్తాం మా కుదుట్లోకే మళ్ళీ వస్తుందది కలోగంజో మాతోపాటే తాగుతుంది అన్నాడాయన

ఇక రామశర్మ తర్కించలేదు ఎక్కడయితేనేమి ఆవిడ కాస్త ఈ దుఃఖం మరిచిపోయి స్థిమితపడ్డమే కావలసింది అని వూరుకున్నాడు

గండం గడిచిందని సంతోషించింది కోకిలాంబ

ఎక్కడ జిడ్డల్లే అంటుకు పోతుందో అన్నట్టున్న తోడికోడలి కలవరపు ముఖ కవళికలూ–

ఎక్కడ చేజారి పోతుందో అన్న ఆరాటంలో అన్నగారి మెచ్చుకోలు ఆప్యాయతలూ- ఇంకో సమయంలో అయితే మాణిక్యాంబ చిటికెలో పసిగట్టేదే

కానీ ప్రస్తుతం ఆమె మనస్సు వల్లమాలిన విషాదంలో మునిగిపోయి, ఇవన్నీ పట్టించుకునే స్థితిలో లేదు

అన్నట్టుగా నెల్లోపల మాణిక్యాంబని తన ఇంటికి తీసుకుపోయాడు అన్నగారు

మాణిక్యాంబ అన్నదమ్ములిద్దరూ కలిసే వుంటున్నారు అన్నగారు సీతాపతి ప్లీడరు గుమాస్తా అయిదుగురు పిల్లలతనికి తమ్ముడు తారకమయినా పెద్ద సంపాదన కలవాడుకాదు సెకండరీగ్రేడు టీచరు ప్రస్తుతం అతనికి పిల్లలు ముగ్గురే అయినా ఇంకా కనీ పెంచే వయసు దాటని వాడవటంవల్లా, కుటుంబ నియంత్రణానికి అతగాడు విముఖుడు కావటంవల్లా ముందు ముందు అతని సంసారం పెరగదన్న భరోసాలేదు

వారిద్దరి ఆర్జన ఆ కుటుంబానికి భారీ మనిషికి కప్పిన చిన్న దుప్పటిలా చాలీ చాలనిది

అటువంటి సంసారంలోకి వారు మాణిక్యాంబని కోరి ఆహ్వానించా రంటే అందుక్కారణం పైకి ప్రదర్శించినది అభిమానమే అయినా లోన పని చేసినది స్వప్రయోజనమేనని మొహమాటం లేకుండా చెప్పుకోవచ్చు

స్వార్థమన్నది పుట్టిన వాళ్ళకి అక్కేమిటి చెల్లేమిటి అంతా నా' నాది అన్న అహం తర్వాతనే

వాడకపోతే పాడయి పోతాయనే సాకుతో తమపాను అన్నగారు గదిలో బిగించుకొన్నప్పుడూ రేడియో తమ్ముడి గది నలంకరించినప్పుడూ పాత్రలూ మిగతా సామాన్లూ గట్రా ఇంట్లో వాటిల్లో కలగలిసి పోతున్నప్పుడూ ముసుగు కప్పుకుని వ్యవహరిస్తున్న వారి స్వార్థాన్ని మాణిక్యాంబ గుర్తించింది

అప్పుడప్పుడే కొద్ది కొద్దిగా దుఃఖం వెనక పడుతోంటే దానిస్థానే అన్నింటా ఉదాసీనతా వైరాగ్యమూ పేర్చుకుంటున్న మాణిక్యాంబ మనసు అంతగా వారి చర్యలను పట్టించుకోలేదు బ్రతుకుని వెలిగించే దేవుడే మాయమయి పోయాడు– ఇక ఈ వస్తువులు నన్నుద్ధరిస్తాయా పోనిమ్మని నిర్లక్ష్యం చేయబోయింది

కానీ– ఊహూ– ఇవి మావి మీవికాదు మీ గదిలో పెట్టుకుంటారేం అమ్మా అవి మనవికదూ మనం వెళ్ళి పోయేపుడు తీసుకుపోతాం కదూ ? అంటూ తమ్ముడి పిల్లలతో పేచీకి దిగి పసితనపు అమాయకత్వంతో ఆరాటపడే కూతుర్ని చూశాక తన పొరపాటు తెలిసి వచ్చింది

తన బ్రతుకు బుగ్గి అయిందన్న చింతనుపడి వున్న మాణిక్యాంబ కూతురి జీవితాన్ని కూడా అన్యాయం చెయ్యబోతున్నానన్న ఆలోచనతో, ఆమె వివేకం మేలుకుంది

దానితో ఆమె ఆలోచనల్లో మార్పుకూడా దానంతట అదే వచ్చేసింది

వీళ్ళు ఈ వస్తువులు దిగమింగడంతో సరిపెడతారనేమిటి నమ్మకం? రేపో మాపో ప్రావిడెంట్ ఫండ్ వస్తుంది, ఇన్సూరెన్సు వస్తుంది, ఆ కబంధ హస్తాలు వాటిదాకా ప్రాకవనేంటి రూఢి' అని అనుమానపడింది

అంత దూరం యోచన చెయ్యలేదుగానీ మొన్ననోసారి భోజనాల దగ్గర పెద్దదాని పెళ్ళి చెయ్యాలి ఈ ఏడాదన్నా ఎలాగో? ఏమిటో? అన్నాడు అన్నగారు

తను వినేట్టుగా రెండుసార్లు రైలు కట్టకవతల చవగ్గా స్థలా లమ్ముతున్నారట రెండొందల గజాలుకొని ఓ చిన్న పాక వేసుకున్నా ఈ అద్దెలు పొయ్యటం తప్పుతుంది అన్నాడు తమ్ముడు

ఏ ఉద్దేశ్యం కడుపులో దాచుకుని వాళ్ళలా అంటున్నారో ఇప్పుడు ఊహించ గలుగుతోంది

తీరా సొమ్ము చేతికందాక అవసరానికి వాడుకుంటామంటే వాళ్ళింటను పడితింటూ వుండి మొహమాటం లేకుండా కాదని ఎలా అనగలదు?

ముందు ముందు తనకు, తన బిడ్డకూ ఆధార మవుతుందనుకున్న ఆ కాస్త చేజిక్కించుకున్నాక వారి మనస్సు మారదనేమిటి? ఆ తరువాత తమను మామూలుగా ఆదరిస్తారనీ భరోసా ఏమిటి? అని భయపడింది

'ఇప్పుడేమిటి చెయ్యటం? వీళ్ళు కాక మాకు ఇంకో దారేముంది?' అని అలజడి పడింది

అట్లా మనస్సు పరిపరి విదాల పరుగు పెడుతున్న సమయంలో నే అన్నగారి తిరుపక్షం పెట్టడానికని రామశర్మ రావటం జరిగింది

అతను వెడ్తూ వెడ్తూ రాదిని తీసుకు వెళ్లనా వదినా? ఈ సారి వచ్చేప్పుడు తీసుకొస్తాను మళ్లీ అని అడిగాడు

రామశర్మకి పిల్లలులేరు రక్త స్పర్శమూలాన్నేమో రాదిక అంటే మమకారప్పేగు కదులుతుందతనికి

నన్ను విడచి పెట్టి ఎప్పుడూ వుండలేదయ్యా అది బెంగ పెట్టు కుంటుందేమో అన్నది మాణిక్యాంబ సంకోచంగా

ఆ మాటా నిజమె అనిపించి పోనీ నువ్వు రాకూడదా వదినా? కొంచెం మార్పుగా కూడా వుంటుందిగా ప్రాధేయ పూర్వకంగా అడిగాడు రామశర్మ వస్తుందో రాదో అన్న సందేహంతో

అతని అబ్యర్థనతో మాణిక్యాంబని సతమతం చేస్తున్న సమస్యకో పరిష్కార మార్గం దొరికినట్టయింది

మరిది తమ ఎడల అపేక్ష కలవాడు తమ బాద్యత స్వీకరించటానిగ్గూడా అతగాడు సుముఖుడేనన్న విషయం ముందొకసారి తమను తన ఇంటికొచ్చి వుండమని కోరినప్పుడే వెల్లడయింది

పోతే ఆర్థికంగా లోటు లేదతనికి పిల్లా పాపాలేని అతని ప్రాపకంలో తన డబ్బుకీ తనబిడ్డ బవిష్యత్తుకీ గూడా నిశ్చింత

కాకపోతే తోడికోడలి స్వబావమే ఒక్క రవ్వ పెళుసు తమరాక నావిడ ఇష్టపడుతుందో లేదో మరి

సరి ఆ శంకలన్నీ తరవాత తీర్చుకోవచ్చు ముందు అనాలోచితంగా తొక్కిన ఈ అడుసు కడుక్కోవాలి ఇక్కణ్నించి తప్పుకోటానికింత కంటే అనుకూల సమయం రాదు

వెంటనే మరిది వెంట బయలుదేరింది మాణిక్యాంబ

మద్య దారిలో మెల్లగా బయట పెట్టింది– తాను శాశ్వతంగానే అతని పంచను చేరుతున్నట్టు

నేను వద్దన్నానా వదినా అన్నాడు రామశర్మ సమ్మతంగా

వారిరాకకి కోకిలాంబ కూడా విముఖత వ్యక్తం చేయలేదు

దానికి కారణం వుంది

మాణిక్యాంబకి బర్త తాలూకు ప్రావిడెంట్ పండూ, గ్రాట్యుటీ ఇన్సూరెన్సు వగయిరాలు కొంచెం చెప్పుకోదగ్గ మొత్తంలో నే చేతికందుతాయి

ఆ మొత్తం బ్యాంకిలో వేస్తే వడ్డీ వస్తుంది అదిగాక కొద్దో గొప్పో పించను కూడా వస్తుంది

దానాదీనా వాళ్ల పొట్టలకి తాము తినేదాన్లో తీసేమీ పెట్టక్కరలేదు

ఇకపోతే కోకిలాంబ రవంత బద్ధకస్తురాలు పనిదొంగ మాణిక్యాంబ ఇంట్లో వున్నదంటే ఈ చెంబు తీసి అవతల పెట్టే పనుండదు

ఇంకోటి– వాళ్లకి పిల్లలులేరు కోకిలాంబకి మొన్న మొన్నటిదాకా తన తమ్ముడి పిల్లల్లో ఒకళ్ళని దగ్గరకి తీయాలనే ఉబలాటం వుండేది

ఈ మద్యన ఆ మరదలు ఆ గొడ్డుమోతు దృష్టి నా బిడ్డలమీద పడిందమ్మా తనకి పెంపకమివ్వాలట నాకంత ఎక్కువ అయినప్పుడు చూస్తాను అని వాళ్ల దగ్గరా వాళ్ల దగ్గరా వాగినట్టుగా బోగట్టా అంది ఆ వైపు మనసు విరిగింది

ఇప్పుడు చిన్నారి రాదిక రాకకి ఇల్లు కలకల లాడ్డమేకాదు మరదలి మొహం మీద కొట్టినట్టు వుంటుంది ఉయ్యాల ఎరగని తమ ఇల్లు పసిపాప కేరింతలతో సందడి నింపుకుంటుంది

దేవుడు మేల్చేస్తే ఆ పిల్ల పెద్దదయాక వాళ్ల సొమ్ముతో నే అవుగాక– వరుణ్ణి తెచ్చి కాళ్లు కడిగి కన్యాదాన పలంతోపాటు అన్న కుటుంబాన్ని ఆదుకున్నాడన్న కీర్తి కూడా దక్కించుకోవచ్చును

ఇవన్నీ రామశర్మ కోకిలాంబకి వివరంగా బోదించాడు

కాదనటానికి కారణం కనిపించలేదు కోకిలాంబకి

అలాగ ఆ తల్లీ కూతుళ్లు కరువు తప్పించుకుని అడివికొచ్చిపడ్డట్టు అక్కణ్నించి వచ్చి ఇక్కడ స్థిరపడ్డారు

* * * * *

ఒకనాడు ఈ స్థితికి మనని తెస్తారేమోననే బయపడి రక్తం పంచుకు



భగవతారాధనకు !! ఎల్లప్పుడూ వాడండి !!

శ్రీదుర్గాదర్బార్ బత్తి



Mfrs :
శ్రీ దుర్గా ఇండస్ట్రీస్
R. R. Pet — ఏలూరు - 534 201.

శ్రీ సాయిప్రసన్న కళ్యాణమండప నిర్మాణ సహాయార్థం విడుదల చేయబడిన
శ్రీ షిర్డీ సాయికథ
ఆడియో క్యాసెట్
రచన సంకలన వ్యాఖ్యానం: శ్రీ పేరూరు శర్మ
సంగీతం గానం: శ్రీ మోదుమూడి సుధాకర
సాయిరిలీఫ్ సర్వీస్
రామలింగేశ్వర అగ్రహారం
కాకినాడ - 533 004
వారికి రూ|| 35/- లు తక్కువ కాకుండా విరాళంగా పంపినవారికి పై క్యాసెట్ అమూల్య కానుకగా పంపించబడును




## పెన్‌ఫ్రెండ్

పుట్టిన వాళ్ళని నమ్మకుండా ఇక్కడకు పరిగెత్తుకొచ్చాను నా తెలివితక్కువ కాకపోతే వాళ్ళని తప్పించగలిగేనే కానీ మన ఖర్మని తప్పించ గలిగేనా అమ్మా కరుడు కట్టిన నిర్లిప్తత కరిగిపోతూంటె రుద్ధంగా అన్నది మాణిక్యాంబ

వాడిన తల్లి కపోలాలపై చేయివేసి మృదువుగా నిమిరింది రాదిక

అమ్మా నువ్వెంత ముందాలోచన చేసేవో తెలీక ఏదో వాగాను మనసులో వుంచుకోకమ్మా! అన్నది పశ్చాత్తాప పడుతూ

మబ్బు వెనుక వేకువలా నవ్వింది మాణిక్యాంబ

నీ మనసెంతగా నొచ్చితే అలా అన్నావో నే నెరగనా తల్లీ

కొంత సేపటికి మాణిక్యాంబకి మగతగా నిద్ర పట్టింది

మెల్లగా తన మంచం మీదికి వచ్చింది రాధిక

కానీ ఎంత దొర్లినా నిద్రమాత్రం కనికరించి దగ్గరకు రాలేదు

మంచందిగి లైట్ వేసి వ్యాపార శాస్త్రం పట్టుకుని పేజీలు తిరగేయసాగింది

చూపులు అక్షరాల బారుల వెంట పరుగులెత్తుతున్నాయి కానీ పాఠం బుర్రకి కించిత్తూ ఎక్కడంలేదు

మనసు మొన్న కీర్తి రాసిన ఉత్తరంలో సంగతుల్ని మననం చేస్తోంది

చప్పుడు కాకుండా అలమారు తెరిచి ఆ వుత్తరం తెచ్చుకు కూర్చుంది రాధిక

రాదికా— మనమింకా మామూలు స్నేహితులమేనా— అంటే— ఏదో కనబడ్డప్పుడు నాలుగు కబుర్లు పుస్తకాల గురించో సినిమాల గురించో ఎరుగున్న వారి గురించో – చెప్పుకుని గుడ్‌బై అనుకుని విడిపోయే వాళ్ళవంటి వాళ్ళమేనా అని

అంతకంటే సన్నిహితమవలేదూ మనం?

నీ మాటేమోకానీ నువ్విప్పుడు నా బహిఃప్రాణానివి రాధీ!

నీ మధుర స్నేహ స్మృతి అనుక్షణం నేనే పనిలో లీనమైవున్నా నా తలపుల్లో మెదిలి సన్నజాజి పరిమళంలా చుట్టుముట్టి నన్నలరిస్తూనే వుంటుంది

నువ్వు నమ్మవేమోగానీ నీ స్నేహం నన్ను ముసురుకున్న వంటరితనాన్ని చెదరగొట్టింది నువ్వెప్పుడూ నాకు తోడుగా నీడగా నన్నంటుకు తిరుగుతున్నట్టే అనిపిస్తుంది క్షణం తీరిక చిక్కితే లోలోపలె నీతో సంభాషిస్తూ ఆనందిస్తాను ఒక సుఖం అనుభవించినా ఒక కష్టం మనసును నొప్పించినా మౌనంగా నీతో చెప్పుకుంటాను నీవు ఇస్తున్నట్టుగా జవాబులు కూడా ఊహించుకుంటాను ఇదేమి వెర్రని అనిపించొచ్చుకానీ నా వరకూ ఈ భావన ఎంత హాయిగా ఎంత వూరటగా వుంటుందనీ!

ఏ జన్మాంతర సంబంధమో లేకుంటే మన మధ్యన ఇంతటి అనుబంధం ఎలా సాధ్యం?

రాధీ! స్వచ్ఛమయిన స్నేహంలో అరమరికలుండరాదు ఒకరిని గురించి ఇంకొకరికి క్షుణ్ణంగా తెలియాలి

మనం ఒకరి మనసు లొకరం అర్థం చేసుకున్నాం భావాలూ అభిరుచులూ కలబోసుకున్నాం కానీ ఒకరి వ్యక్తిగత విషయాల జోలికి ఇంకొకరం పోలేదు

ఇక నుండీ ఆ హద్దులకీ నియమాలకీ కూడా స్వస్తి చెప్పేయాలనుకుంటున్నాను

నాకు మీ కుటుంబం గురించి తెలుసుకోవాలనీ మీ ఇంటి సభ్యుల పరిచయం రాతలోనే అనుకో చేసుకోవాలనీ ఎంతో కుతూహలంగా వుంది

ముఖ్యంగా నీ జాబుల్లో లీలగా విరక్తి విషాదమూ తొంగి చూస్తాయెందుకని! చక్కగా నవ్వుకోవాల్సిన వయసుకదా నీది— నీ మాటల్లో నిరాశా నిస్పృహ ధ్వనిస్తాయి ఎందుకని?

రాధీ నువ్వు సుఖంగా లేవా? నువ్వే దుస్థితిలో వున్నావు? ఆ పరిస్థితులెలా వచ్చాయి? వీటన్నిటికీ జవాబులు కావాలి నాకు

నా గత చరిత్ర నీకు చెప్పకుండా నీ పర్సనల్ విషయాలు అడగడం ధర్మం కాదు కదా— అందుకని ముందు నా గురించే చెబుతాను నీకు

నా వంటరితనం గురించి నీకు అప్పుడప్పుడూ రాస్తూనే వున్నాను కదూ!

అయిన వాళ్ళకి దూరమవడంవల్లకానీ వాళ్ళు మరణించటం వల్లగానీ వచ్చిన వంటరితనం కాదది

నేను అనాథని రాధీ పుట్టుకతో నే వంటరిని

బొడ్డూడకుండానె అనాధ శరణాలయం మెట్లమీద విడువబడ్డ నిర్భాగ్యపు శిశువుని

ఒక్కో పసిబిడ్డ జననం ఒక్కో ఇంట వెన్నెలలు పండిస్తుంది

పొత్తిళ్ళలోని తనపాపను అపురూపంగా చూసుకుంటూ మురిసిపోతారు తల్లీ తండ్రీ కళ్ళయినా విప్పని ఆ బిడ్డ భవిష్యత్తుని ఘనంగా వూహించు కొంటూ కలల్లో తేలుతారు ఆ పాప పుట్టుకతో తమ జన్మలు సార్థక మయినా యనుకుంటారు

నా కంతటి భాగ్యంలేదు

నన్ను చూసి ఆ శరణాలయం పనివారు ముఖం చిట్లించుకుని వుంటారు ఇంకో దిక్కుమాలిన జీవివచ్చి చేరి వారి పని పెంచినందుకు నన్ను విసుక్కుని వుంటారు

అక్రమంగా కనిపడేసి పోయి వుంటుందని నన్ను కన్న స్త్రీని అసభ్యంగా నీచంగా నిందించి వుంటారు

ఛీత్కరించుకుంటూనే తప్పనిసరిగా నన్ను లోపలికి చేర్చివుంటారు

అలా మొదలయింది నా జీవితం

పాలుపోసి పెంచారో గంజిపోసి పెంచారోగానీ నా ఊపిరి ఆగకుండా మాత్రం కాపాడారు

నాకు ఊహ తెలుస్తోంది

లాలనగానీ బుజ్జగింపుగానీ ఆవంతైనా లేని స్పర్శ తెలుస్తోంది నిరసనగా నిర్లక్ష్యంగా చూసే చూపు తెలుస్తోంది

ఎవడికి పుట్టిన పాపతో నీ జన్మకి ఇదొక్కటే ఎక్కువ లాంటి అవమానకరపు మాటలవాడి తెలుస్తోంది

అదలింపులూ విదిలింపులూ భరించటం ఆంక్షలు హద్దులు పాటించటం భయంగా బెదురుగా మెలగడం— బ్రతుకంటే ఇదే కాబోలనుకున్నాను

గాలి పీల్చటం కూడా తప్పువనేమోనన్న జంకుతో తిరిగేను

కానీ అంత చిన్న తనాన కూడా ఏదో వెలితిగా మరేదో పోగొట్టుకున్నట్టుగా ఫీలింగు నన్ను వేధిస్తూనే వుంది

బడిలో చేరేను

అప్పట్నించే తెలీటం మొదలు పెట్టింది— నాకు లేనిదేమిటో— నేను పోగొట్టుకున్నదేమిటో

ఇదీ అని చెప్పుకునేందుకు నాకో కులమూ మతమూలేదు

నా ముద్దు ముచ్చటా చదువు చూసి మురిసేందుకు అమ్మా నాన్నా లేరు

నా శ్రేయస్సు కోరే బంధు జనమూ ఆత్మీయగణమూ లేరు

ఆస్తీ అంతస్తూ సంఘంలో ఫలానా అనే గుర్తింపూ ఏమీలేవు

నేను అనాథను

ఇది అర్థమయ్యాక ఇదివరకటి కంటే కుంచించుకు పోయాను

ఎంత మందిలో వున్నా ఏకాకిననే భావం నన్నొదిలేది కాదు

ఇట్లా కొన్ని సంవత్సరాలు ఆ శరణాలయంలో ప్రతి దాత ఎదుటా మాది ఎంత నికృష్టమైన జన్మో సిగ్గు విడిచి చెప్పుకొంటూ వారి మోచేతి నీళ్ళ కోసం దేవుళ్ళాడుతూ గడిపేను

ఏ దర్మాత్ముడో దయదల్చి దానం చేసిన చవకబారు దుస్తులే మహాప్రసాదం

ఏ పుణ్యవతో తన బిడ్డ పుట్టిన రోజనో జ్ఞాపకార్థమనో ఇన్ని స్వీట్లు పంచి పెడితే ఆ రోజే ఒక పండగ

కానీ కానీ ఒకరి దయాదర్మ భిక్షం స్వీకరించటానికి ఎంతో నిర్లజ్జ అవసరం

మిగతా ఎల్లలా బట్టలు కట్టుకు మురిసి పోతూంటే ఆ స్వీట్లు ఆబగా తింటూంటే నాకు మాత్రం ఆ బట్టల్లో ముళ్ళున్నట్టు గుచ్చుకునేవి ఆ మిఠాయి గొంతు దిగేది కాదు నన్నెవరో పని గట్టుకుని అవమానపరుస్తున్నట్టుగా నేననంటే నాకే జాలిగా అనిపించేది అప్రయత్నంగానే కళ్ళు చెమ్మగిల్లేవి

ఇంత దురదృష్ట జాతకంలో వున్న ఒకే ఒక అదృష్ట మేమిటంటే సరస్వతీదేవి తన కటాక్ష వీక్షణం నామీద ప్రసరించటం

నేను టెన్తు క్లాసు రాష్ట్రంలో మొదటి రాంకులో పాసయ్యాను


అక్కడితో నా చదువుకు ఫుల్‌స్టాప్ పడింది

ఎంత చదువులకు అధిదేవత అయినా అత్తగారి ముందు తల వాల్చవలసిందే కదా!

నాకు ఆసక్తి ఉన్నా ఇక నన్ను చదివించే శక్తిగానీ నన్ను పైతం పోషించే స్తోమతుగానీ శరణాలయానికి లేదిక నీ దారి నువ్వు చూసుకో నీ తిప్పలు నీవి అని వీధి తలుపు చూపించేసింది

చేతిలో అతి చిన్నదయిన నా చదువు సర్టిఫికెట్ ఆ శరణాలయం అధికారి నా మీది అభిమానంతో ఒక కంపెనీలో చిన్న ఉద్యోగానికని దయతో రాసిచ్చిన రికమండేషన్ లెటర్ ఇవి పుచ్చుకుని ఆ అనాధాశ్రమం గేటు దాటి శాశ్వతంగా బయట ప్రపంచంలోకి వచ్చాను

ఆ క్షణాన ఇప్పటిదాకా వున్న రక్షణ ఇక వుండదే అన్న వెరపు గానీ ఏ అండాలేని నేను ఉన్న ఈ ఒక్క ఆదారమూ పోయి ఏమయిపోతానో అన్న దిగులుకానీ ఎక్కడకు పోవాలా అన్న అయోమయంగా కానీ నా కనిపించ లేదెందుకనో




ఇకపై ఈ జీవితం నాది అనే సంతోషంతో హాయిగా స్వేచ్ఛగా గుండెల నిండుగా గాలి పీల్చుకున్నాను

—ఓహ్ రాధీ! చాలా పెద్ద వుత్తరమయి పోయింది కదూ

నీకు విసుగెత్తకుండా ఈ సారికి ఇక్కడితో ఆపుతాను

చివరిగా ఒక్కమాట— కాదు అనుమానం

నా నీచమైన పుట్టుక నా అల్ప జీవితం గురించి తెలిశాక నా ఎడల నీ స్పందన ఎటువంటి దవుతుందా అని'

ఏమయినా నా గత చరిత్రను మరుగుపరిచి నిన్ను వంచించటం నా అభిమతం కాదు గనక అంతా నీ ముందుంచు తున్నాను

అనామికతో చెలిమి ఏమిటని తిరస్కరిస్తావో ఈ అనాధపక్షి మీద కనికరంతో నీ స్నేహం కొనసాగిస్తావో నిర్ణయం నీకే వదిలేశాను

నీ తీర్పు కోసం ఎదురు చూస్తూ— కీర్తి

ఉత్తరం మడిచింది రాధిక

కనుకొలుకుల నుండి ఒక బాష్పబిందువు కపోలాల మీదుగా కిందికి జారింది

ఎంత అదృష్టహీనురాలివి కీర్తీ! గుండె మెలి తిరిగిన బాధతో మరోసారి ఆక్రోశించింది రాధిక హృదయం

పెద్ద గీత ముందు చిన్నగీతలా కీర్తి అనుభవించిన క్లేశం ముందర తను

# పెన్ ఫ్రెండ్

పద్మ బాధలు ఏపాటివి?

స్వల్ప కాలమే అయినా తండ్రి యొక్క ప్రేమాభిమానాలు చవి చూసింది తను మాతృదేవి అనురాగామృతంలో అనుక్షణం తానింకా తేలియాడుతూనే వుంది

కష్టంగానో నిష్ఠూరంగానో లోకులకి వెరిచో తమని వీధిపాలు కానీకుండా తలదాచుకోను ఇంత నెలవు నీడా ఇస్తున్న బంధువులు వున్నారు గుప్పెడు మెతుకులు వేస బాధ్యతా వహిస్తున్నారు

కానీ కానీ కీర్తి కీమాత్రపు భాగ్యమన్నా లేదన్నమాట

మమతల మూట కావాల్సిన కన్నతల్లి కసాయితనంతో కడుపు ఫలాన్నే గిరవాటేసింది కీర్తి తలపుల్లో అమ్మ అంటే అపరిచితమే కాకుండా తల్లి అనన్నా చెప్పుకోవాలని ఎంచని కరకు రక్కసిగా మిగిలి పోయింది

పాపం రెక్కలొచ్చేవరకూ ఆ పసిప్రాణం పరాయి చేతుల్లో ఎన్నిపాట్లు పడిందో ఊహ తెలిసాక తన పరిస్థితికి ఎగ్గని ఎంతగా కృంగిపోయిందో నా అన్నవారి ప్రేమ పొందలేని ఆ అభాగ్యురాలు అంతర్లీనంగా ఎంత వేదన పడిందో

నిన్ను అసహ్యించుకోవటమా కీర్తి – ఎందుకు–? నీ పుట్టుక అంటావా– అందులో నీ తప్పేమున్నదని? పంకంలో పుట్టిన పద్మం నిర్మలమూ నిష్కళంకమూ కాదా– ఎలా జన్మించినా నీ తనువూ మనసూ ఎంత పవిత్రమో ఉన్నతమో నాకు తెలుసు

కరకుగా మొరటుగా వున్న పరిస్థితుల్లో పెరిగినా సున్నితాన్ని పోగొట్టుకోని మనస్సు నీది

ఎవరి ప్రేమనూ చూరగొనక లేకపోయినా అన్ని ప్రాణులనూ ప్రేమించగలిగే దయార్ద్ర హృదయం నీది

నీ నేస్తాన్ని నేను ఒదులుకోను కీర్తి

నాకీ క్షణాన ఏమనిపిస్తోందో తెలుసునా కీర్తి? ఇప్పటికిప్పుడు నీ ముందు వాలి నిన్ను నా పరిష్వంగంలో ఇముడ్చుకోవాలనీ! నీ కెవ్వరూ లేరనుకోవద్దు నీకు నేనున్నాను కీర్తి అని చెప్పాలనీ అనిపిస్తోంది

మన మధ్యన కొన్ని యోజనాల దూరం కానీ మన మనస్సులు ఒకదాన్నొకటి అంటిపెట్టుకుని ఉన్నాయనిపిస్తోంది

నిజం కీర్తి

స్వచ్ఛమైన చెలిమికి ఉదాహరణ ఒకరి గురించి ఒకరికి పూర్తిగా తెలియటం అని కదూ చెప్పావ్ నిజమే నేనూ నా కథ నీకు వినిపిస్తాను కీర్తి

రాధిక చేతిలో కలం తెల్ల కాగితం మీద అక్షరాలు సృష్టిస్తూ చకచక కదులుతోంది




* * * * * * * * * * * *

రాధీ!

అనాథనని నన్నలక్ష్యం చేయక ఎప్పటిలాగే నన్నభిమానించిన నా రాధీ నీ విశాల హృదయానికి ఏమని కృతజ్ఞతలు తెలుపుకోను?

నీకు ఉత్తరం రాసిన మొదలుకొని మన చెలిమికిక స్వస్తి వాక్యం పలికేస్తావేమోనన్న ఆందోళనతో నేననుభవించిన క్షోభ నీ జవాబు అందగానే తుడిచిపెట్టినట్లు మాయమయింది మళ్ళీ కొత్తగా నీ స్నేహాన్ని సంపాదించుకున్నట్టుగా నూతనోత్తేజం కలిగింది నాకు

రాధీ అనురాగమనే వర్షపుచినుకు లేక నెరదవిచ్చిన నా హృదయ క్షేత్రం మీద కురిసిన సుధ నీ స్నేహం చేతులారా ఆ అమృతాన్ని అపుకున్నానేమోనని ఎంతో వ్యధ చెందాను

మిత్రమా నీకు నేనున్నాను అంటూ నువ్విచ్చిన భరోసా నా చింతలన్నీ తొలగించి నాకెంతో బలాన్నిచ్చింది

నిజం రాధీ– శరణాలయం పేరున ముష్టి ఎత్తుకు తినే బ్రతుకు చాలించి నా కాళ్ళమీద నేను నిలబడ గలిగిన రోజున కూడా కలగని ఆనందం ఈ రోజు నీ జవాబు చూశాక నాక్కలిగింది

ఆ రోజు మా శరణాలయం అధికారి రాసిచ్చిన రికమెండేషన్ లెటర్తో చిన్నపాటిది అటు ఫైళ్ళు ఇటు ఇటు ఫైళ్ళు అటు అందించేటంత చిన్న ఉద్యోగం దొరికింది నాకు

ఆ ఆఫీసరు కూడా సహృదయుడే నన్ను తన ఇంటి సర్వెంట్ క్వార్టర్సులో ఓ గదిలో వుండమని ఆశ్రయం కూడా చూపించారు

దిక్కూ మొక్కూలేక గాలి కెగిరి పోవాలిసిన చిత్తు కాగితం ముక్కలాంటి నేను స్థిరపడ్డాను దేహీ అని నిన్నటిదాకా చెయ్యి జాపితేగానీ దినం గడవని నేను స్వంతంగా ఆర్జించ గలిగే ప్రయోజకత్వం సాధించాను

నిజానికది ఘనంగా సంతోషించాలిసిన మలుపే కానీ నాకు ఆ రోజు కూడా కలగవలసినంత ఆనందం కలగలేదు

పోరాటం ముగిశాక ఏర్పడే నిరామయ స్థితి నిర్విరామంగా శ్రమించి అలిసిన అనంతరం దొరికిన విశ్రాంతి కాస్త రిలీఫ్ అంతే

ఆ తరవాత కూడా ఎన్నో విజయాలు– లోకం దృష్టిలో ఎంతో ఎత్తుకి ఎదిగాను కానీ అప్పుడూ అంతే

మా ఆఫీసరు ప్రోత్సాహంతో ప్రైవేటుగా పై చదువులు చదివాను టెస్టులు పాసయ్యాను అటెండరు నుంచి క్లర్కు నయ్యాను మరో రెండు ప్రమోషన్లు కూడా పొందాను

నా సమర్థతను గుర్తించి మా కంపెనీ యాజమాన్యం నన్నీ నగరానికి ట్రైనింగుకి పంపింది ఈ ట్రైనింగు తరవాత నేను ఆఫీసరు నవుతాను

ఇదిగాక ఇక్కడ నైట్ కాలేజీలో కొన్ని కోర్సులకి అటెండ్ అవుతున్నాను వాటివల్ల త్వరలో విదేశాలకి వెళ్ళే అవకాశాలు కూడా రావచ్చును

కానీ కానీ ఎన్ని ఉన్నత శిఖరాలు అధిరోహిస్తున్నా నన్నావహించిన నైరాశ్యం నా బ్రతుకులోని అపశృతి విషాదం వీటిని మాత్రం ఒదులుకోలేక పోతున్నాను

దానికి కారణ మేమిటో నాకు తెలుసు

ఎడారి బ్రతుకు నాది ఈ పయనంలో నాకు మణులు రత్నాలు అంతులేని సంపదలు లభిస్తున్నాయి ఏం చేసుకోను అవి? నేను వెతుకులాడేది ఆప్యాయత ఆత్మీయత అనే గుక్కెడు నీళ్ళు అవే నాకు కరువయ్యాయి

నా అభివృద్ధికి ఆనందించే వాళ్ళెవరు? నా భాగ్యాన్ని పంచుకునే వాళ్ళెవరు? నా హోదాకి గర్వపడే వాళ్ళెవరు? ఈ లోటు దేనితో పూడుతుంది?

ఇన్నాళ్ళకి ఓ ప్రేమైక హృదయం నేనున్నాను అంటోంది

ఇదే అన్నిటికన్న నా జీవితంలో అసలైన అదృష్టంగా నే సాధించిన విజయంగా భావిస్తున్నాను

రాధీ బాధాతప్త హృదయమే ఎదుటివారు పడే కష్టాన్ని గుర్తించ గలదు ఇది సత్యమని నువ్వు నిరూపిస్తున్నావు సుమా!

నా అన్నవారు లేక నేనొక రకంగా అన్నీ వుండి పరాయి పంచన చేరవలసి

# లక్ష్మీసాయి సిల్క్స్

## (కంచి సారీస్ హౌస్)

**మహిళల మనోభావాలకు అనుగుణమైన పట్టు చీరలు**
**అందించు ప్రత్యేక కేంద్రము.**

అనుభవజ్ఞుడైన నేత కార్మికునిచే ప్రారంభింపబడి నాణ్యమైన పట్టు చీరెలు, ఉత్పత్తి ధరలకు అందించు సదుద్దేశముతో హైద్రాబాదు నడిబొడ్డున మా ప్రత్యేక పట్టు చీరెల కేంద్రము ప్రారంభించబడింది నూతన శోభాయమానంగా దిన దిన ప్రవర్ధమానముగా అభివృద్ధిచెందుటకు మీ అందరి సహకారం అవసరం అందులకు నేను కొన్ని ప్రత్యేక సదుపాయములు మా కొనుగోలుదారులకు కల్గిస్తున్నాను

(1) ఈ ప్రతిని తెచ్చిన ప్రతి కొనుగోలుదారునకు ప్రత్యేక తగ్గింపు 10% అన్ని పట్టు చీరెలపై గలదు **ఈ అవకాశము వినియోగించుకుంటారని ఆశిస్తున్నాను**

(2) మా సేల్స్ ప్రమోషన్ స్కీములో మెంబర్లుగా ఇంతకుముందు చేరినవారికి మరియు క్రొత్తగా చేరువారికి ప్రత్యేక తగ్గింపు 10% ఎల్లప్పుడూ గలదు క్రొత్త గ్రూప్‌లు ప్రారంభిస్తున్నాము మెంబర్లుగా చేరండి

**రు. 30/- × 20 నెలలు మొ॥ 600/-**

**రు. 50/- × 20 నెలలు మొ॥ 1000/-**

**రు. 100/- × 20 నెలలు మొ॥ 2000/-** (కొద్దిమందికి మాత్రమే అవకాశం గలదు)

ప్రతి నెల లక్కీ డ్రా తీయబడును లక్కీ డ్రాలో గెలుపొందిన వారికి మిగతా నెలలు డబ్బు కట్టనవసరంలేదు వివరములకు మా షో రూంనందు సంప్రదించండి

## వివాహాది శుభకార్యములకు

కావల్సిన కంచి, వెండి జరీ చీరెలు, ధర్మవరం, కొత్తకోట, మైసూర్ క్రేప్, చందేరి,
వెంకటగిరి, కాటన్, పాలిస్టర్, గార్డెన్ మిక్స్, కోటా కాటన్ మరియు
మా స్వంత మగ్గములపై తయారు చేయబడిన పోచంపల్లి
పట్టు, కాటన్‌చీరెలకు మీరు, మీ స్నేహితులు
నూతన వధువులు మరియు బంధువులతో
విచ్చేస్తారని ఆశిస్తూ నా హృదయ పూర్వకముగా ఆహ్వానిస్తున్నాను

సీత ఆంజనేయులు
ప్రొప్రయిటర్.

# లక్ష్మీసాయి సిల్క్స్

**బషీర్‌బాగ్, లేడీ హైదరిక్లబ్ ఎదురుగా, లిబర్టి క్రాస్‌రోడ్ సమీపంలో, హైదరాబాదు.**

# ఉగాది వచ్చింది

మేషరాశియందు మిహిర ప్రవేశముకాగ
ఉగాది వచ్చింది ఉజ్వల తేజియై
వ్యధితజీవులను ఊరడించునా
ఉడికిల్లు ఎదపై శీతలోదకం ప్రోక్షించునా
ఉర్వి ఉల్లము నూత్నస్ఫూర్తితొ నుత్సహింప
ఉగాది వచ్చింది హితోపదేశియై
కర్కశులను కారుణ్యులుగ మార్చునా
కుటుంబీకులను కష్టముల నుండి కడతేర్చునా
వృక్షజాలము దివ్యవర్చసుతో విలసిల్ల
ఉగాది వచ్చింది అందచందాల రాణియై
అచలపై ఆకలిని అంత మొందించునా
అంతరంగముల అంధ తమ సమడగించునా
చిత్త వీధులు అలంకరింపబడు ఆశా కుసుమములతో
జీవుల నొసలు వ్రాతలతొ భావతరంగాలతొ
కాలపురుషుడు అపహాస్య కేళిసల్ప
ప్రభవకాలమా పరిహింస మాన్పుమా
మా అలతలు మాం ఆశీస్సులొ సగుమా
క్షోణిపై శాంతి కలశము స్థాపించి అరుగుమా

—జనస్వామి కోదండరామశాస్త్రి

## పెన్ ఫ్రెండ్

వచ్చిన నువ్వొక విధంగా ఇద్దరమూ దైవోపహతులమే ఇందులో హెచ్చు తగ్గులేమున్నాయ్!

కానీ రాధీ నాదో సందేహం

అకాలంలో మీ నాన్నగారు మరణించేరు చిన్న పిల్లవి నీవు కొత్తగా ప్రాప్తించిన వైధవ్యం కృంగదిస్తుంటే మీ అమ్మ దిక్కూ దరీ తోచని ఆ పరిసతుల్లో మీ చిన్నాన్న గారింటికి చేరటం సబబుగానే వుంది

కానీ ఆ తరవాత్తరవాత వారి ఆదరణ లోపించిందని చెప్పావు అలాంటప్పుడు అంతో ఇంతో ఆర్థిక స్తోమతు వుంది కాబట్టి మీ రక్కడ నుండి తప్పుకునుంటే బాగుండేది కదా?

మీ వ్యవహారల్లో మీ చిన్నాన్నగారి సలహా సహకారాలు కావాల్సివస్తే వేరేగా వుంటూనే పొందవచ్చు నే

ఎందుకన్ని తిప్పలు పడుతూ వారి ఇంట్లోనే బిగుసుకుపోయారు?

మీ కష్టాలు తొలగించలేనేమో కానీ సలహా ఇవ్వగలనేమో

వెంటనే జవాబు రాస్తావుకదూ కీర్తి

★ ★ ★ ★ ★ ★ ★ ★ ★

రెండు రోజులనించీ తెగ హడావిడిగా వుంది ఇంట్లో

అరిసలు వత్తి కొత్త కుండలో పేర్చి వాసెన గట్టిపెట్టారు జంతికలు వండి డబ్బాలకు ఎత్తారు గోడల వెల్లకి సున్నం రాసేశారు గడపలకి రంగులు తెప్పించారు

ఇక్కడ గమ్మత్తెక్కడంటే నువ్వు దంపు నేను దొక్క లిగరేస్తానన్నట్టు పనులు చేసేవాళ్ళు మాణిక్యాంబా రాధికాను అయ్యో ఎక్కడి పనులక్కడే వున్నాయే ఇంకా సున్నాలు వెయ్యాలి గడపలకి పసుపు కుంకాలు పెట్టాలి అటకమీది బొమ్మలు దించాలి ఇవన్నీ ఎప్పుడవుతాయో ఏమో అంటూ ఆయాసపడేవంతు కోకిలాంబది

ఇంతకీ పది రోజుల్లో రాబోయే సంక్రాంతికని కాదు రెండు రోజుల్లో దిగబోతున్న కోకిలాంబ మరదలి కోసం ఈ హడావిడంతాన

కోకిలాంబ ఇంకా చేయాలిసిన వంటూ అవీ ఇవీ లిస్టుకు చేరుస్తూనే వుంది ఈ లోపల మరదలు మీనాక్షి నలుగురు పిల్లల్నేసుకుని బండి దిగనే దిగింది

ఇక ఇల్లంతా సందడే సందడి

మాణిక్యాంబకీ రాధికకీ రెండు చేతులూ సరిపోవటంలేదు చాకిరీకి ఒక్క క్షణం తెరిపి వుండటం లేదు ఎంతసేపూ ఆ పిల్లలకు పాలూ నీళ్ళూ చూట్టం వాళ్ళు కిందా మీదా చేసినవన్నీ సరిచెయ్యటం ఆ పిల్లల తల్లి అవసరాలు తీర్చటం వీటితో ఇరవైనాలుగంటల పొద్దూ చాలటం లేదు

ఈ పని వత్తిడి గంద్రగోళం చాల లేదు కోకిలాంబకి పెద్ద పిల్ల లిద్దర్నీ కూడా తీసుకురావల్సిందే మీనూ అంటూ ఒకటే ఇదవటం

నువ్విలా నొచ్చుకుంటావని అనుకుంటూనే వున్నా నొదినా వాళ్ళూ కోకిలత్త ఇంటికి మేమూ వస్తాం అని ఎగబడ్డారు కూడాను కానీ నాకే ప్రాణం ఒప్పలేదు సుమీ ఎలిచిందే చాలని ఇంటిల్లిపాదిమీ ఇంకో ఇంటిమీద కొచ్చి ఎం పడమంటావ్ ఒంటిరెక్కేనా! అతనయినా ఎంత మందినని భరించగలడూ పాపం మీనాక్షమ్మ ఇచ్చకాలు బాగా మాట్లాడగలదు

సరేలే! నువ్వో ఎచ్చిదానివి హక్కు భుక్తంగా మేసేవాళ్ళు అయ్యో అనుకోటమే లేదు అత్తా అని అరుచుకు పడే వాళ్ళిద్దరూ మాకు బరువయి పోతారా కోకిలాంబ మూతి తిప్పింది

ఆ ఇద్దరూ మూకుమ్మడిగా వదిలే బాణాల లక్ష్యం ఆ తల్లీ కూతుళ్ళేనని వాళ్ళకీ వీళ్ళకీ కూడా తెలుసు

అసలు ఈ వదినా మరదళ్ళకి పొత్తు కుదరట మొక విచిత్రం

అయిదేళ్ళ క్రితందాకా ఆ ఇద్దరూ ఒకరు నిప్పయితే ఒకరు ఉప్పు

మా బిడ లేమా భాగ్యమమ్మా ఆ గొడ్రాలి చేతికి నా బిడ్డల నందిస్తానా – ఆవిడ ఆస్థెవరికి కావాలి అని మరదలు గారు తిరస్కరిస్తే

అది ఎంత – దాని బిడ్డ లెంత కో అంటే కోటి మంది నా కాళ్ళ దగ్గరికే వస్తారు అని ఒదినగారు బింకం చూపించేది

అట్టాంటిది రోజులు మారాయి

ఇద్దరే పిల్లల్నప్పుడు నాకేమని విర్రవీగి పొగరు మాటలు మాట్లాడింది మీనాక్షమ్మ ఆ తరవాత రెండు కానుపుల్లోనూ కవలలు పుట్టి సంతానం సంఖ్య ఆరుకు పెరిగేసరికి ఆలోచనలో పడింది ప్లేటు మార్చింది

అసలేం జరగనట్టు అతి నేర్పుగా తన పిల్లాణ్ణి తీసుకొచ్చి అత్తా అత్తా అంటూ ఒకటే కలవరింపమ్మా వీళ్ళు ఏం మంత్రం వేశావో ఏమిటో అంటూ కోకిలాంబ ఒడిలో వేసి ఏమన్నా అనాలంటే నన్నను పిల్లవాణ్ణి మాత్రం కాదనకు అని లయలుగా నాలుగు కబుర్లు చెప్పేసరికి ఐసయిపోయింది కోకిలాంబ

ఒళ్ళో పచ్చగా దుబ్బుగా పిల్లవాడూ తెల్ల జెండా ఎగరేస్తూ సఖ్యత చూపుతున్న మరదలి వైఖరీ చూసేసరికి మునుపు తిట్టుకున్న శాపనార్థాలన్నీ ఏమయి పోయాయో–

మాట కరుకేగానీ మనసు మెత్తనమ్మా మా మీనూది అని కోకిలాంబ

పిల్లలు లేకపోతేనేం మా వదినది తల్లి హృదయమమ్మా ఏ తల్లి చూస్తుంది నా పిల్లల్నావిడ చూసినట్టు అని మీనాక్షి

అప్పట్నించే మీనాక్షి రాకాపోకా సాగుతున్నాయి ఈ ఇంటికి పిల్లల్ని నింపాదిగా కోకిలాంబకి మాలిమి చేస్తోంది ఉచితార్థంగా ఇంట్లో తింటున్న ఈ తల్లీ కూతుళ్ళ మీద కోకిలాంబతో చేరి దిమాకీ చేస్తూంటుంది ఎత్తి పొడుస్తూ వుంటుంది

ఇదీ పరిస్థితి

ఈ రోజు ఉదయాన్నే బట్టలు కొనాలంటూ బజారుకి బయలు దేరారు వదినా మరదళ్ళు మళ్ళీ మళ్ళీ కుదరదు అటునించి అటు మధ్యాహ్నం షో కూడా చూసుకుని వచ్చేస్తాం అని చెప్పి మరీ వెళ్ళారు– నాలుగేళ్ళ వయసున్న చంటి పిల్లతో సహా నలుగురు పిల్లల్నీ వాళ్ళమీద వదిలేసి

పిల్లలు వెంట వుంటే పని తెమలనివ్వరట– సినిమా చూడనివ్వరట– మీరు ఇంట్లోనే వుంటారుగా అంటూ అక్కడికి వీళ్ళిద్దరూ పనీ పాటా లేకుండా తీరిగ్గా ఖాళీగా కూర్చున్నట్టు

అటు వంట చెయ్యాలి చుట్టా లున్నారు గాబట్టి స్పెషల్సేతో సహా అదీ రామశర్మ ఆఫీసు వేళకి ఇటీ పిల్లలు కాళ్ళ కడ్డం పడుతూ ఒక్కపనీ సాగనివ్వటం

లేదు ఒక పనికి పది పనులు చేస పెడుతున్నారు

పచ్చడికని తురిమి పెట్టిన కొబ్బరికోరు గిన్నె ఎత్తుకుపోయా డొకడు పోపు సామాన్ల డబ్బా దున్నేస పారిపోయా డొకడు వాళ్ళని పట్టుకోలేక ఒలికినవి ఎత్తుకోలేక అపసోపాలు పడుతున్న తల్లిని చూస్తే జాలనిపించింది రాధికకి

మహావుంటే రెండు మూడేళ్ళు తేడా వుంటుందేమో ఎనతల్లికీ తన తల్లికీను అ ఈడుదే మీనాక్షి వాళ్ళకి తిరుగుళ్ళూ షికార్లూ - అకాల వృద్ధాప్యం పైన వేసుకుని తనది కాని ఇంట్లో సేవ ఈవిడకి

నిట్టూర్చింది రాధిక

ముగ్గులకి రంగులు వేసే పని రాధికకి ఒప్పగించి వెళ్ళింది కోకిలాంబ

ఆ పని ఒదిలేస లేచింది రాధిక వీళ్ళని నేను దొడ్లో ఆడిస్తుంటాను అమ్మా! నువ్వు పని చూసుకో అని చెప్పి ఎల్లల్ని పెరట్లోకి తీసుకు పోయింది

బంతి ఎగరేసుకుంటూ వాళ్ళు ఆటల్లోకి దిగిపోయాక నిద్రకొచ్చిన ఆఖరి పిల్లను మాత్రం తను ఒడిలో వేసుకుని చిచ్చికొడుతూ కూర్చుంది

కేరింతలు కొడుతూ ఆడుతోన్న ఆ పిల్లల్ని చూస్తే ఈర్ష్యగా అనిపించింది రాధికకి వీళ్ళని చూసుకునే కదూ ఎన్నికి మేము వెక్కసమయినామ్ అనే భావం కదలాడింది

క్షణంలో తెలివి తెచ్చుకుని ఛ ఈ పసవాళ్ళేం చేశారు తమ అదృష్టాన్ని నిందించాలి గాని ఆ అదృష్టమే తిన్నగా వుంటే ఇంకొకరు తమని సరిగా ఆదరించటం లేదని బాధపడాల్సిన అవసరమే వుండేది కాదు అరణపు దాసిలా అమ్మా అదనపు బరువుగా తనూ ఈ ఇంట్లో పడివుండే అగత్యమూ వుండేది కాదు

ఒడిలో పాప నిద్రపోయింది దాన్ని తీస పక్కమీద పంద బెట్టాలన్న సంగతే విస్మరించి పరధ్యానంలో పడింది రాధిక

* * * *

వచ్చిన క్రొత్తల్లో కోకిలాంబ మాణిక్యాంబ నేమిటి రాధిక నేమిటి బాగానే చూసేది

పని ఒప్పజెప్పినా పెత్తనం కూడా నీదేనన్నట్టు ఏది చెయ్యబోయి చెప్పినా నీ యిష్టమక్కా నాతో చెప్పాలా? అనేది ఇంతో అంతో పనిలోనూ సాయపడేది

ఉండీ ఉండీ భర్త జ్ఞాపకాలతో కళ్ళ నీళ్ళు నింపుకుని మౌనంగా కుమిలిపోయే మాణిక్యాంబని చూస కదిలిపోయినట్టుగా అయి చిన్న వయసులో నీ ఖర్మ మిట్లా కాలిందా అక్కా అంటూ తానూ కంట తడిపెట్టేది

ఆ విచారం మరిపించటానికి అదిగో ఆ గుళ్ళో జనార్ధనస్వామి కళ్యాణమట చూసరా అనో గీతా మందిరంలో దేవీ భాగవతం పురాణం చెబుతున్నారట వినిరా అనో ప్రోత్సహించేది తోడికోడల్ని

ఇక రాధికనయితే చాలా ముద్దుగా చూసేవాళ్ళు భార్యా భర్తా కూడా

ఆ ఎల్లల సంరక్షణంతా ఇష్టపూర్వకంగా కోకిలాంబే స్వయంగా చేసేది

సనిమాకి వెళ్ళినా షికారు కెళ్ళినా పెళ్ళయినా పేరంటమయినా రాధిక వాళ్ళ వెంట వుండాలిసందే

రోజూ ఆ ఎల్ల మాటలూ చేష్టలూ అడిగిన వాళ్ళకీ అడగని వాళ్ళకీ సయితం వైన వైనాలుగా వర్ణించి ఆనందించ వలసిందే

రామశర్మ అన్నగారి తాలూకూ వదినగారికి రావాలిసన డబ్బుకోసం తెగ తిరిగాడు సొంత పనిలా కష్టపడ్డాడు ఒచ్చింది ఒచ్చినట్టు తీసుకొచ్చి వదినగారి చేతిలో పోశాడు కూడా ఇదిగో వదినా నీ సొమ్ము అంటూ

దాంతో మాణిక్యాంబకి మిగిలివున్న అనుమానాలన్నీ పటాపంచలయి నిశ్చింతపడింది కాకపోతే పెన్షన్ కూడా తెచ్చి ఇవ్వబోతే మాణిక్యాంబ తీసుకోలేదు

ఉండనీయి శర్మా ఇద్దరం తింటున్నాము అన్నది

ఎందుకమ్మా అన్నాడు గానీ జేబులో వేసుకున్నాడు రామశర్మ

ఇలా రెండు మూడు నెలలు గడిచాక ఇక పెన్షన్ మాత్రం ఆవిడ చేతికి ఇవ్వడం మానేస తీసుకొచ్చానమ్మా అని చెప్పి వూరుకునేవాడు

ఎల్లల్ని బంగారంలా చూసుకుంటున్నారు తననీ అభిమానంగానే చూస్తున్నారు ఈ మాత్రంగా మా రోజులు వెళ్ళమారితే చాలురా భగవంతుడా అని లోలోపలే వేయిదేవుళ్ళకి మొక్కుకునేది మాణిక్యాంబ

మొత్తంగా డబ్బంతా కూడుకున్న తర్వాత మనకు ఇప్పుడేమీ అవసరం లేదుకదా- ఆ డబ్బు పదేళ్ళపాటు అమ్మాయి పేర బ్యాంకిలో వేసేద్దాం అన్నది మాణిక్యాంబ

అలాకాదు నాకు తెలిసిన మిల్లుల వాళ్ళు వున్నారు వాళ్ళ కిద్దాం బాంకి వాళ్ళకంటే రెట్టింపు వడ్డీ వస్తుంది అని సూచించాడు రామశర్మ

నిముష నిముషమూ రూపాయి విలువ పడిపోతున్న ఈ రోజుల్లో పదేళ్ళ పాటు బ్యాంకిలో డబ్బు వుంచటం మనకెంతో నష్టమవుతుందమ్మా అని హెచ్చరించాడు

మరి ఆ మిల్లుల వాళ్ళు నమ్మకమేనా? అన్నది మాణిక్యాంబ

నమ్మకం లేకపోతే చెబుతానా వదినా! మా డబ్బంతా అక్కడే వుంది నెల ముందు మన అవసరం చెబితే చాలు మన డబ్బు పువ్వుల్లో పెట్టి ఇచ్చేస్తారు అన్నాడు రామశర్మ

ఏడాదికోసారి వడ్డీ ఇచ్చేస్తారక్కా నా బంగారమంతా అలా కొన్నదే బంపరిచింది కోకిలాంబ

అలాగ ఆ డబ్బు మిల్లులో దాచడానికి నిర్ణయమయింది

అయిదారు ఏళ్ళు గడిచాయి రాధిక వ్యక్తురాలయింది చదువులో కూడా ముందుకు వస్తోంది

మాణిక్యాంబకి ప్రశాంతత చిక్కినట్టుగా వుంది భర్త స్మృతులు వెనకన బడుతున్నాయి పెన్షన్ మీద వచ్చే స్వల్ప ఆదాయం తప్పితే తననించి మరిదిగానీ తోటికోడలు గానీ ఆశపడ్డం లేదు తన నిర్ణయం సరైనదే అన్న అభిప్రాయం ఆమెకు తృప్తి ఇస్తోంది

ఆ సమయంలో విధి మరోసారి ఆమెతో పరాచిక మాడింది

ఆ రోజు రామశర్మ ఆఫీసుకు వెళ్ళిన కాస్సేపటిలో నే తిరిగి వచ్చాడు

విపరీతమైన కలవరంతో అతని మొహం పాలిపోయి వుంది

ఎంత తుడుచుకుంటున్నా మళ్ళీ మళ్ళీ దిగజారుతున్న ముచ్చెమటలు కండువాతో ఒత్తుకుంటూ రాగానే పడక్కుర్చీలో వాలాడతను

అలావున్నా రేమిటండీ- ఏమయిందీ- అప్పుడే వచ్చేశారేం? కళవళపడుతూ ప్రశ్నమీద ప్రశ్న వేసింది కోకిలాంబ


వదినని పిలు అన్నాడు రామశర్మ రెండు చేతుల మధ్యనా తల ఇరికించి ఓపికలేనట్టు ముందుకు వంగి

అసలు సంగతి చెప్పకుండా కంగారు పెట్టేస్తా రేమండీ అంటూనే వుంది వంటింట్లోంచి ఎవరా? అనుకుంటూ మాణిక్యాంబ రానే వచ్చింది

మరిదిని చూస ఆశ్చర్య పడింది అతని వాలకం చూస ఆందోళనా పడింది

వదిన గార్ని చూస్తూనే కొంప నిలువునా కూలిపోయింది వదినా అన్నాడు రామశర్మ అతని కంఠం వణుకుతోంది

కూతురు స్కూలుకి వెళ్ళే త్రోవలో మూడు సెంటర్లు బ్రహ్మాండమైన



## పెన్ ఫ్రెండ్

రాఘక్ ఎల్లు ఇంటికి చేరేదాకా ఎ రోజూ గండమే అనిపిస్తుంది

భగవాన్ ఇంకా కక్ష తీరలేదా నీకు?

ఏమయిందయ్యా? అన్నది మాణిక్యాంబ గుండెల మీద చెయ్యేసుకుంటూ

వదినగారి మొహంలోకే చూస్తూ మాట్లాడక వుండిపోయాడు రామశర్మ

ఒక్క క్షణం నిదానించి వదినా మనం డబ్బుదాచిన మిల్లువాళ్ళు అయిపీ పెట్టారట అన్నాడు చల్లగా

రాధికకే ప్రమాదం లేదు

కాస్త స్థిమిత మనిపించినా అంగబలం దేవుడు లాక్కుంటే అర్థ బలం మానవులు లాక్కుని తమని మరింత దీనుల్ని చేశారని గ్రహింపుకు వచ్చి దేవుడా అంటూ చతికిల పడిపోయింది మాణిక్యాంబ

పెరుగుతుందనే ఆశ కొద్దీ ఈ అయిదారేళ్ల బట్టీ వడ్డీకూడా తీసుకోలేదు

అంతా నీట వదిలిన లవణమే

ఆశతో చాలాళ్ళు వాళ్ల చుట్టూ తిరుగుతూనే వున్నాడు రామశర్మ

తిరగ్గా తిరగ్గా చివరికి వీళ్ళకి దక్కింది రూపాయికి అయిదు పైసలు మాత్రమే

ఈ దెబ్బతో మాణిక్యాంబ తిరిగి కోలుకోని విధంగా కృంగి పోయింది

కానీ పైసా దండగ అయితే లబలబ లాడిపోయే కోకిలాంబ ఎందుకనో ఈసారి ఎక్కువ మనటం లేదు

పైనించి మాణిక్యాంబని ఓదార్చుతోంది మనది కాని సొమ్మనుకో అక్కా అని

అంత నిబ్బరం ఎలా వచ్చింది?

మీ మరిదిది ఏమీ పోలేదటమ్మా అంతా ఇచ్చేశారట అని రహస్యం చెప్పింది పక్కింటామె

అదెలాగ?

ఎలాగూ తెలీకపోదను కున్నాడో ఏమో నేను వెళ్ళింది ఆ మిల్లులో కాదొదినా వాళ్ల తమ్ముడి ధాన్యం వాళ్ల మిల్లు లాబాల్లోనే వుంది అయినా నేనే ఎటుపోయి ఎటు వస్తుందో రోజులు బాగా లేవని మొత్తం తీసుకొచ్చేశాను అని బయట పెట్టాడు రామశర్మ

ఏమనగలదు? ఎప్పటిలాగే తమ ఖర్మని నిందించుకోవటం తప్ప

ఈ సంఘటన తర్వాత కొన్నాళ్ళు సౌమ్యంగానే ప్రవర్తించినా రానురాను కోకిలాంబలో ఆ సౌమ్యత లోపించటం మొదలు పెట్టింది

నిరసనగా చూట్టం విసుక్కోవటం ఎక్కువయింది

ఏదో వంక పెట్టో ఎవరిమీదో పెట్టో నిందించటం సాధించటం అలవాటయింది

మాయదారిసంత ఇంటిమీది కొచ్చి పడింది ఎప్పటికి విరగడవుతుందో అని సణగటం మామూలయింది

ఏమీ అనదు మాణిక్యాంబ హృదయంలో పగిలే అగ్ని పర్వతాల సెగలు మనిషిని ఆర్చేస్తున్నా మూగదానిలా యంత్రంలా తన పని తాను చేసుకు పోతుంది

అంతకన్నా ఏం చేస్తుంది పుట్టింటి ఆశ తనే చేతులారా చెడగొట్టుకుంది ప్రమాదం లేదని భ్రమిస వచ్చిన ఈ చోట అంతవరకూ దేన్ని చూసుకుని ధైర్యం వహించిందో దాన్నే కోల్పోయింది

మరిక పౌరుషం చూపించి మిగిలిన ఈ కాస్త నీడనీ ఎలా పోగొట్టుకుంటుంది? కాదని బయటికి వెళ్ళినా ఏమి తింటుంది? ఎలా బ్రతుకు తుంది?

ఆ వచ్చే పెన్షన్ తన పొట్టకే సరిపోదు పైన తన ప్రాణంలో ప్రాణం రాధిక వున్నది దానికి పొట్ట నింపట మొక్కటే చాలదు చదువూ సామూ చూడాలి పెళ్ళీ పేరంటం చెయ్యాలి తను బ్రతికేదే అందుకోసం తనేమయి పోయినా ఫరవాలేదు దానికోదారి చూపించాలి

ఈ బాధ్యత తీరేవరకూ ఎన్ని కడగండ్లయినా భరించక తప్పదు తనకు

కష్టమో నిష్ఠూరమో ఓర్చుకుంటే వాళ్లతో పాటు ఒక ముద్ద తమకీ పడెయ్యకపోరు అలాగే- ఎల్లపెళ్ళిడు కొస్తే తప్పనిసరనుకుని నాలుగక్షింతలు వాళ్లే వేయిస్తారు

ఆ నమ్మకంతోనే తోటికోడలు మూతి ముడిచినా ముక్కు విరిచినా తన్ను కాదనుకుని రోజులు నెట్టుకొస్తోంది మాణిక్యాంబ

కాళ్ళకి చుట్టుకున్న పాము కరవక మానదని రాధికకి పెళ్ళి చేస్తే తప్ప తనెంత విసుక్కున్నా సణుక్కున్నా తగులుకున్న ఈ బంధం వదలదని కోకిలాంబ గ్రహించింది

ఈ కాలి కంటిన బురదని ఎంత త్వరగా వీలయితే అంత తొందరగా కడుక్కోవటం భద్రం

కోకిలాంబ ఇలా తొందర పడ్డానికి కారణం వుంది

మరదలు మీనాక్షికి వరసగా కవలలు అధిక సంతానంతో సతమత మవుతూ ఇప్పుడు కోకిలాంబ అంటే వెనకటి విముఖత్వం తగ్గిందని వార్తలు

ఒకానొక శుభకార్య సందర్భంలో మీనాక్షి స్వయంగా తెల్లజెండా ఎగరేస్తూ కోకిలాంబని పలకరించింది

నీ తమ్ముడి ఎల్లలు నీ సొత్తు కాదా? దబాయించి తీసకెళ్ళే అధికారం నీకుంది కాదంటానికి నేనెవర్ని? వీళ్లకీ నువ్వంటే ప్రాణం ఎవర్ని తీసుకున్నా సరే అన్నది సంధి షరతులంటూ కూడా ఏమీ పెట్టకుండా

అప్పట్నించీ మరీ వెక్కసమయి పోయారావిడకి తోడికోడలూ ఆవిడబిడ్డా పొమ్మన లేక పొగబెట్టినట్టు విసుగులు చిరాకులు ధిమాకీలు

చప్పున వీళ్లని బయటికి సాగనంప తమ్ముడి కొడుకుని తెచ్చుకోవాలని ఆత్రం

రాధిక టెన్తులో వుండగానే కోకిలాంబ రెండు సంబంధాలు తెచ్చింది వరులు ఇద్దరూ ఆవిడ పుట్టింటి తరపున దూరపు బంధువులు

ఇందులో ఒకతనిది పెద్దకుటుంబం అయిదుగురు అన్నదమ్ముల్లో నాలుగవవాడు వరుడు పల్లెటూరు సొంత వ్యవసాయం

పెళ్ళి చూపులకే ఎల్లా మేకా కలస బిలబిల్లాడుతూ ఓ పాతిక ముప్పయి మంది తరలి వచ్చారు

అడవి మూకలావున్న ఆ కుటుంబ సభ్యుల మాట అటుంచినా పెళ్ళికొడుకు గూడా పంచకట్టూ గుబురు మీసాలతో బహుమొరటుగా వున్నాడు వాళ్ళు వయసు పాతికేళ్ళే అనిచెబుతున్నా నలభైకి తక్కువ లేనట్టు ముదరగా మందకొడిగా వున్నాడు

ఎల్లవాడు బుద్ధిమంతుడు అర్థబలం అంగబలం గల కుటుంబం కష్టానికైనా సుఖానికైనా పది మంది వున్న ఇంట్లో పడ్డం ఎంత అదృష్టం వాళ్ల గురించి కోకిలాంబ చెప్పిన విషయాలు ఇవయితే –

ఆ పెళ్ళి కొడుకు ఉబ్బసపురోగి అట్టే మాట్లాడితే నత్తి బయట పడుతుందని ఎప్పుడో గానీ నోరెత్తడు ఈ కారణాల మూలంగా ముదిరిపోయిన అతగాడికి ఎల్ల దొరికితే చాలని ఉభయ ఖర్చులూ భరించటానికి సిద్ధంగా వున్నారు వాళ్ళు

ఇంకో రహస్యం – సత్రంలాంటి వాళ్ల ఇంట్లో ఏదో ఒక పని చేస్తూ ఓ పక్కన పడివుంటుందని మాణిక్యాంబని కూడా కూతురుతో పాటు తీస కెళ్ళటానికి ఒప్పుకున్నారు వాళ్ళు -- ఇవి కోకిలాంబ చెప్పని సంగతులు

ఈ సంబంధం లక్షణం ఇలావుంటే మరో సంబందం వరుడు తల్లీ తండ్రీ అక్కా చెల్లీ లాంటి బాదర బందీ లేని ఏకో నారాయణ అలాగే స్థిరాస్తీ చరాస్తీ లాంటివేమీ లేని నిరాడంబరుడు

చిన్న టీ స్టాల్ నడుపుకుంటూ స్వతంత్ర జీవనం సాగిస్తున్న వాడు

ఇతనికి సివిల్ మారేజీ చేసిచ్చినా చాలట! గుళ్లో దండలు మార్చుకొమ్మన్నా సరేనట

ఇక లోపాయికారీ ఒప్పంద మేమిటంటే హోటల్ పనికి పనికొస్తుందని మాణిక్యాంబని కూడా తీస కెళ్ళి పోషించటానికి సంతోషంగా ఒప్పుకున్నాడు

ఎల్లవాడు చిన్నవాడే కాకపోతే చప్పదవదలూ గిడస బారిన వాలకమున్నూ చిన్నతనంలోనే పోలియో వచ్చి చచ్చుపడిన కాలుకూడా

ఇంత ఘనమైన సంబంధాలు చూసినందుకు – ఇంత ఉపకారం

చేస్తున్నందుకు తన్నభినందించి కృతజ్ఞతలు చెప్పక పోగా మొహం ముడుచుకున్న తోడికోడల్ని చూస్తే మండు కొచ్చింది కోకిలాంబకి

మనకున్న ఐశ్వర్యానికి ఇంతకన్నా గొప్ప సంబంధాలొస్తాయా? తిండికి తికాణా లేకపోయినా అందరికీ రాకుమారుళ్ళే కావాలి ఎత్తులకి పోయే ముందర మన తాహతు కూడా చూసుకోవాలి ఉన్న సంగతి చెపుతున్నా కాళ్ళ దగ్గర కొచ్చిన వాటిని కాలదన్నుకుంటే చివరికి ముష్టివాడి కివ్వాల్సొస్తుంది అంటూ చెరిగేసి ఏపమ్మోయ్ అక్కయ్యా! నువ్వేమనుకున్నా సరే నాకు మొహమాటం లేదు నువ్వు లక్షాధికారులతో వియ్యమందాలని వువ్విళ్ళూరుతున్నావ్‌లా వుంది వాళ్ళ కట్నాలకి లక్షలు కావాలి మాకున్నదంతా వూడ్చి ఇచ్చి ఆనక మేము అడుక్కుతినలేం ఆ ఉద్దేశం మాకు లేదు ఇంతకన్న గొప్ప సంబంధం మేము తేలేం ఇయిష్టం ఆలోచించుకో అని వార్నింగిచ్చేసింది

గుక్క నీరు కుక్కుకోటం మినహా నోరెత్తలేదు మాణిక్యాంబ

అలాగని అక్కడితో కూతురు భవిష్యత్తు ఏదవుతే అదవుతుందని వదిలెయ్యనూ లేదు మదన పడుతూనే వుంది

నాలుగు రోజులు గడిచాయి ఇంట్లో వేడి కాస్త కాస్త పలచపడుతోంది

కోకిలాంబ ఇంట్లో లేని సమయం చూసి రామశర్మ దగ్గరకు వచ్చి తలవాల్చి నుంచుంది మాణిక్యాంబ

ఏం వదినా? అన్నాడు

శక్తిలేక చూసి రాధికకి నువ్వు పెళ్ళి చెయ్యొద్దయ్యా డిగ్రీదాకా చదువు చెప్పించు చాలు దాని పొట్ట అది పోషించుకుంటుంది పెళ్ళిమాట అంటావా— అది కాలానికే వదిలేద్దాం

చుట్టమై వచ్చి నీకు గుదిబండలమైన మాట నిజమే శర్మా ఏలోకానో ఉన్న మీ అన్నను తలుచుకుని ఆయన బిడ్డకి ఈ ఉపకారం చెయ్యి అన్నది గాద్గదికంగా

ఏమనుకున్నాడో ఏమో అలాగే వేద్దాంలే వదినా అని భరోసా ఇచ్చాడు రామశర్మ

ఆ తరవాత భార్య ఎగిరిపడినా రామశర్మ తన మాట నిలబెట్టుకున్నాడు

మధ్య మధ్య కోకిలాంబ ఏవేవో ఉత్పాతాలు లేవదీస్తున్నా రాధిక చదువు మాత్రం ఆగలేదు

* * * * * * * * * *

ఎల్లలాడుతున్న బంతి వచ్చి తగిలేసరికి ఈ లోకంలో కొచ్చి పడింది రాధిక

నెంపాదిగా విసరండిరా ఆ మొక్కలు తొక్కకండి అంటూ ఆ ఎల్లలికి జాగ్రత్తలు చెప్పింది ఒడిలో పాపని నెంపాదిగా భుజాన వేసుకుని లోపల పక్క మీద పండ వేసింది కాగితమూ కలమూ తీసి కీర్తికి ఉత్తరం రాయటాని కుపక్రమించింది

విధి ఎంత గత్యంతరం లేని పరిస్థితుల్ని సృష్టించి మమ్మల్నిక్కడ బంధించి వేసిందో చూశావా కీర్తి

ఇప్పుడు నాధ్యేయం దీక్ష నాగమ్యం ఒకటే కీర్తి నా కాళ్ళ మీద నేను నిలబడే శక్తి సంపాదించాలి అమ్మకి ఈ చివరి రోజుల్లో అయినా ప్రశాంతతనివ్వాలి అని

ఇప్పుడు చెప్పు కీర్తి! అందరి ఆడపిల్లల్లా నిమ్మోచీగా నిర్లక్ష్యంగా నేనెలా వుండగలను?

ఒకరిని ఆశ్రయించుకుని బ్రతికే బ్రతుకు ముళ్ళ మీద నడుస్తున్నట్టు ఎంత బాధావహంగా ఎంత దయనీయంగా వుంటుందో నీకూ తెలుసు

మరి తల్లితండ్రుల నీడన స్వేచ్ఛగా పెరిగిన అందరు ఆడపిల్లల్లా ఉత్సాహం చలాకీతనం నాకెక్కడ నుండి వస్తాయి?

ఇదీ నా చరిత్ర కీర్తి

* * * * * * * * * *

మూడు నెలలు గతంలోకి నడిచాయి

ఆరోజు కాలేజీలో కీర్తి నించొచ్చిన జాబుని అందుకున్నది రాధిక

సరిగ్గా రెండేళ్ళ క్రితం ఇదే రోజు — కీర్తి నించి తొలి జాబు అందుకున్నది పరిచయమయితే రెండేళ్ళ నాటిదే కానీ పెరిగిన అనుబంధం మటుకు ఎన్ని తరాల ముందు నాటిదో కనరు జాగ్రత్తగా విప్పుతూ అనుకున్నది రాధిక



# పెన్ ఫ్రెండ్

నారాధీ

నీకు తెలుసా నాకీ రోజెంతో ప్రియమైనదని

రెండేళ్ల నాడు ఇదే రోజున శాశ్వత శిశిరం లాంటి నా బ్రతుకు కొక వసంతాన్నిమ్మని ఓ దేవతకి అర్జీ పెట్టుకున్నాను

అదేవత కటాక్షించింది స్నేహామృతాన్ని వర్షించింది

మరుభూమిలాంటి జీవితాన చిన్ని మొలకై మొలిచి నీకూ పుష్పించి ఫలించే అర్హత వున్నదన్నది న్యూన తా భావంతో ముకుళించు కున్న నన్ను తలెత్తి నలుగుర్లోనూ కదల గలిగే ఆత్మ స్థైర్యాన్ని ప్రసాదించింది

ఆదేవతవి నీవే రాధీ

అందుకో నా కృతజ్ఞతాభినందనలు

రాధీ నీకో సర్‌ప్రైజ్ నేను నీదగ్గరకు వస్తున్నాను నిన్ను చూడాలనే నా కోరిక నెరవేరబోతున్నది

నమ్మటం లేదుకదూ?

నిజమే మన మద్య వున్న దూరం తలుచుకుంటే నమ్మ శక్యం కాదు

కానీ మనసుంటే మార్గముంటుంది

మా కంపెనీ బిజినెస్ పని మీద ఒకరిని వైజాగ్ పంపాలిస వుంది కానీ ఆ పని మా సెక్షన్‌కి సంబంధించినది కాదు నేను మా బాస్‌ని రిక్వెస్టు చేసి ఆ సెక్షన్ హెడ్‌కి రికమెండ్ చేయించి అవర్కి నాకు మార్పించుకున్నాను

నాకు నిర్ణయించిన ప్రోగ్రాం ఎమిటంటే ఫ్లైట్లో సికిందరాబాదు వచ్చి అక్కడ కొంత పని వుంది అది చూసుకుని మళ్ళీ ఫ్లైట్లోనే వైజాగ్ వెళ్ళి పోవాలి

నేను దాన్లో కొద్దిగా మార్పు చేసుకున్నాను సికిందరాబాదు నించి ప్లేన్‌లో కాక ట్రైన్‌లో ప్రయాణం చేసి విజయవాడలో ఆగుతాను సరిగ్గా ఆరో తారీఖున నీ సమక్షంలో వుంటాను మళ్ళీ తొమ్మిది రాత్రికి రిజర్వేషన్ చేయించుకున్నాను వైజాగ్‌కి


రాధీ యుగాల తరబడి కలిసి వున్నా తనివి తీరని ఆర్తి నాది నాలుగు రోజులంటే చాలా తక్కువ వ్యవధే కానీ ఇంతకంటే ఎక్కువ రోజులు వుండేందుకు అవకాశం లేదు

నీతో గడిపే ఈ నాలుగు రోజుల్నీ నాజ్ఞాపకాల్లో నిక్షిప్తం చేసుకుని నాజీవిత కాలం నెమరు వేసుకుంటాను

ఒక మాట చెప్పనా!

ఈ ఉత్తరం చూసిన మొదలు కొని నాకోసం ఎదురు చూస్తుంటా వేమో కదూ!

నారాక కోసం కూడా ఎదురు చూసే వారొకరున్నారనే భావన ఆ అనుభూతి ఎంత తృప్తిగా వున్నదని!




రాధీ! స్టేషన్‌కి వస్తావు కదూ! మరినన్నెలా గుర్తు పడతావు?

మానసికంగా మన మెంత సన్నిహితులం కానీ ఒకరి కొకరం ఎదరు బడితే తెలుసుకోలేం గమ్మత్తని పించటం లేదూ!

నేను నీ కోసం లిల్లీ పూల బుకే పట్టుకొస్తున్నాను నేస్తం అది నాచేతిలో వుంటుంది అదే గుర్తు సరేనా

రాధీ నిన్ను కలుసుకుంటానన్న ఆనందం నన్ను నిలవనీటం లేదు

కానీ కానీ అతి దురదృష్ట జాతకం నాది ఈ ఆనందం నాకు దక్కుతుందా అని అసలుకే మోసంగా ఇన్నినాళ్ల ఈ స్నేహానిగ్గూడా తెర పడిపోతుందేమోనన్న బయం నల్ల మబ్బులా కమ్ముకొస్తుంది

ఎందుకు నీకా సందేహం అంటావేమో

ఏం చెప్పను ఏమీ చెప్పలేను

ఏమయినా కానీ ఒక్కసారి నాకళ్లతో నిన్ను చూసుకోవాలి ఈ కోరికను అధిగమించే శక్తి నాకు లేదు

రాధీ! నీతో గడిపే ఆ నాలుగు రోజులే నాజన్మకి మరువురాని మధుర స్వప్నాలు ఆ కలల మాదుర్యాన్ని నా జీవితం పొడవునా పరుచుకుని అస్వాదించాలనే నా ఆశని వమ్ము చేయకు ఆ తరువాత నన్ను తిరస్కరించినా ఏవిధంగా తలచినా పర్వాలేదు ఆ నాలుగు రోజులూ నీ సాహచర్య భాగ్యాన్ని నాకు మిగుల్చు

మన చెలిమి చిరకాలం కొనసాగాలనే ఆశతో – కీర్తి

కీర్తి వస్తోంది

ఉన్మత్త కెరటంలా ఒక్కసారి రాధిక హృదయం ఉత్సాహంతో ఎగిసి పడింది

పక్కనే ఉన్న వసంత చెయ్యి నొక్కేస్తూ వసూ కీర్తి వస్తోంది అన్నది ఉద్విగ్నతతో కేకపెడుతున్నట్టుగా

అయోమయంగా చూస్తున్న వసంత చేతిలో ఉత్తరం కుక్కి తెరిచి చూడు అన్నది గుసగుసగా–

నోట్సు మధ్యలో ఉత్తరం పెట్టి సీరియస్‌గా చదివేసి తిరిగి ఇచ్చేస్తూ

మంచిదే అన్నది వసంత ఉదాసీనంగా

చిత్రంగా చూసి వూరుకున్నది రాధిక

ఏమ్మా అంత కూల్‌గా మంచిదే అనేసి వూరుకున్నావు? అడిగింది రాధిక

లీజర్లో ఇద్దరూ కాలేజీ గ్రౌండ్‌లో నిద్రగన్నేరు చెట్టుకింద మెంటు బెంచీ మీద కూర్చున్నారు

ఇంకేమనమంటావ్ నీకులా ఎగిరిగంతెయ్య మంటావా? పుల్ల విరుపుగా అని రాధిక మొహం చిన్న బోవటం చూసి నొచ్చుకున్నది వసంత

అదరపూర్వకంగా రాధిక చెయ్యి నొక్కి తిరిగి మళ్లీ తనే మాట్లాడింది

రాధీ! నిజం చెప్పనా ఆ ఉత్తరం చదువుతూ ఎంత జలసీ ఫీలయ్యానో తెలుసా! ఏమి అపూర్వ ఆరాధననీ వంటే ఆ ఉత్తరం నాదికానందుకు నిజంగా కాస్సేపు వుక్రోష మనిపించిం దనుకో ఏమి పుణ్యం చేశావో ఈ అదృష్టానికి మాత్రం నిన్నభినందించి తీరాల్సిందే సుమా అన్నది

రాధిక తేలిగ్గా నవ్వింది

ఓస్ ఇదా నీ మూతి ముడుపు నాపిచ్చి వసూ కాగితాల మీద కనబడుతోంది కాబట్టి కీర్తి స్నేహానికి ఆరాధన అని పేరు పెట్టి గొప్ప చేస్తున్నావ్ గానీ అంతకన్న ఎక్కువగానే నిన్నభిమానిస్తున్న నన్ను మాత్రం గుర్తించట్లేదు నువ్వు ప్చ్ అన్నది విచారంగా ఫోజు పెట్టి

కాయ్ ప్రసన్నంగా చూస్తూ కొంటిగా నవ్వింది వసంత

పోనీ ఎలా నిరూపించుకోను చెప్పు పిన్నితో తిట్లు తినైనా సరే నీతో ఫస్టు షో సినిమాకి రానా మొన్న నువ్వు పోగొట్టుకున్న కెమిస్ట్రీ రికార్డు తిరిగి రాసి పెట్టనా? పోనీ నీ ఫర్ శకుంతల దగ్గరకెళ్లి పొగరుబోతువీ వదరుబోతువీ అని తిట్టి రానా? ఏం చెయ్యను చెప్పు అన్నిటికీ సిద్ధం అన్నట్టు కొంగు నడుంచుట్టూరా బిగించి దోపుతూ అన్నది రాదిక

పక్కున నవ్వింది వసంత

అబ్బో ఫ్రెండ్ వస్తోందనగానే అమ్మాయి గారిలో ఎరికి తనం పారిపోతోందే సరేలే అంతంత సాహసాలు వద్దులే గానీ ఇప్పుడు జరగాలిసిందేమిటో చూడు అరవ తేదీ అంటే రెండు రోజులే వుంది కీర్తి వస్తే మీ ఇంటికి తీసకెళ్ల గలవా?

ఆ నాలు రోజులూ తనతో కొంత టైమన్నా స్పెండ్ చేయగలవా? ఇవన్నీ ఆలోచించు మొదట ఆ తర్వాత తను వస్తోందని సంబర పడొచ్చు గాని అన్నది రాదికని ప్రస్తుతం లోకి లాక్కొస్తూ

రాదిక మాట్లాడలేదు

ఆలోచించ లేదూ తను? ఉత్తరం వచ్చిన దగ్గర్నించి తన్ను కుంటోంది లోపల్లోపల ఎప్పుడూ చూపించనిది కీర్తి ఉత్తరం వసంతకి చూపించిన కారణం కూడా అదే తనే దయినా దారి చూపిస్తుందని ఆలోచించు అని తనని హెచ్చరించినా ఆఖరికి ఆ మార్గం తనే చూపిస్తుందని కూడా తనకు తెలుసు

బెల్ మ్రోగటం వినిపించింది లేచారిద్దరూ

రాదిక క్లాస్ రూమ్ నాల్గు అడుగులుందనగా ఆమె భుజం పట్టి ఆపింది వసంత

మొద్దూ వస్తుందీ అని తెలియగానే నీ మెదడు మొద్దుబారి పోయుంటుంది ఇక నువ్వే మాలోచిస్తావ్ గానీ నే చెప్పేది విను కీర్తిని మీ ఇంటికి తీసకెళ్లావంటే మీ ఎన్ని నీ పీక తెగ్గోస కోటగుమ్మానికి వేలాడ దీసనట్టు సింహద్వారానికి వేలాడేస్తుంది దెబ్బకి ఆ కీర్తి రైలు పట్టాల వెంటన్నా పరిగెట్టి తిరిగెళ్లిపోతుంది అంత రిస్కెందుగానీ ఆ రోజు మనిద్దరం వెళ్లి స్టేషన్నించి సరాసరి మా ఇంటికి తీసుకొచ్చేద్దాం మన చిన్నప్పటి ఫ్రెండు అని మా అమ్మకి టోకరా ఇచ్చేద్దాంలే నమ్మేస్తుంది పరవాలేదు మా అన్నయ్య అమెరికా వెళ్లాక వాడి గది ఖాళీగానే వుంచేశాం అది తన కిచ్చేస్తాను

ఇక ఆ నాలుగు రోజులూ ఆవిడని ఎంటర్టైన్ చేసే పని నీది కాలేజీకి డుమ్మా కొట్టియ్ నీ అటెండెన్సు సంగతి నే చూసుకుంటాలే నీ క్లాసులో ఎవరో ఒకరికి అప్పజెప్పేస్తాను మీ ఇంట్లో వాళ్లకి తెలిసేపనే లేదు ఏమంటావ్ అని తన ప్లాను టకటక వివరించేస రాదిక తలవూపేలోగానే సరేలే ఇక క్లాసుకి వెళ్లు మీ కామర్సు ఉపాధ్యాయులుం వారు ఏదో వూక దంచుతున్నట్టుంది దాన్నయినా ఒంట బట్టించు కోగలవేమో ప్రయత్నించు అంటూ రాదికని ఆమె క్లాసు వైపు ఓ నెట్టు నెట్టి తను ముందుకు కదిలి పోయింది వసంత

★ ★ ★ ★ ★ ★ ★ ★ ★ ★

ఆ రోజు ఆరవతేదీ

ఇద్దరూ కలిసే షన్‌కి వెడదామనుకున్నది అనుకున్నట్టుగా కాలేదు

బాత్‌రూమ్‌లో నానిన సబ్బు ముక్క మీద కాలు వేస జారి పడ్డది వసంత క్షణాల్లో కాలు బురబురమని ఈ లావున వాచి పోయింది

పక్క మీద చేర్చటమూ డాక్టరూ ఇంజక్షనూ కంగారూ వసంతంటే ఆ ఇంట్లో ఎంతో అపురూపం

హడావిడిగా వచ్చి మంచం మీద వసంతని చూస ఖిన్నురాలయి నించుండి పోయింది రాదిక

నొప్పిని పంటితో నొక్కిపట్టి నవ్వింది వసంత

సారీ రాదీ అనివార్య కారణాల వల్ల మన్ల పథకంలో కొంత మార్పు తేవడమైనది నువ్వొక్కదానివే సూటిగా దర్జాగా వెళ్లి కీర్తిని రిసీవ్ చేసుకుంటావ్ మా ఇంట్లో విడిది దింపుతావ్ మిగతా అంతా మామూలే అన్నది

రాదిక మొహం దిగాలుగా అవటం చూస ఏమిటాషేక్స్పియర్ మొహం! ఒక ఆడపిల్లని రిసీవ్ చేసుకోడానికూడా బాడీ గార్డులు కావాలా సిగ్గు లేదూ అని చురుకు పుట్టిస్తూ కసరింది

వసంత తల్లి కూడా పాపం ఆ అమ్మాయెవరో రాక రాక వస్తోంటే ఇప్పుడే ఇది మూలపడింది నువ్వన్నా వెళ్లక పోతే ఆ అమ్మాయి బాద పడదూ వెళ్లమ్మా వెళ్లు వెళ్లి తీసుకురా రేపు దీనికి కాస్త తేలిగా వుంటే మీరు సరదాగా కాలక్షేపం చెయ్యొచ్చును అన్నది

వసంత తల్లి చూడకుండా కొంటిగా కన్నుకొట్టి మనిద్దరికీ చిన్నప్పటి ఫ్రెండని చెప్పాలే అని రహస్యంగా చెప్పి సరే వెళ్లు వెళ్లు టైమయినట్టుంది బెస్టాప్ లక్ అంటూ తరిమింది

రిక్షామీద స్టేషన్‌కి చేరుకున్నది రాదిక బుకింగ్‌లో ప్లాటుఫారం టికెట్ తీసుకున్నది ఎంక్వయిరీలో సికిందరాబాదు నించి ఒచ్చే ట్రైను ఎన్నో ప్లాటుఫారానికి వస్తుందో కనుక్కుని లోపలికి వెళ్లింది


# నేడు మీరు వాడే సౌందర్య సాధనం రేపటి మీ అందానికి ఆధారం

చర్మ సంరక్షణ ఉత్పాదనలు :
- అల్మండ్ లనోలిన్ (అండర్ ఐ క్రీమ్)
- హైడర్ అండ్ హీలర్
- డీప్ అక్షన్ సింపుల్ ట్రీట్‌మెంట్ క్రీమ్
- టచ్ అండ్ గ్లో (ఫేస్ మాస్క్)
- టెండర్ ఫేర్ (వానిషింగ్ క్రీమ్)
- లెమన్ అలో (క్లెన్సింగ్ క్రీమ్)
- పెటల్ సాఫ్ట్ (రోజ్ స్కిన్ టానిక్)
- స్కిన్ ఫుడ్ (నైట్ క్రీమ్)

కేశ సంరక్షణ ఉత్పాదనలు :
- అమ్లా మసాజ్ హేర్ ఆయిల్
- శీకకాయ షాంపూ
- నేచర్స్ మ్యాజిక్ హెర్బల్ హేర్ డై

Banjara's
HERBAL

మెసర్స్ బంజారాస్ హెర్బల్ ప్రొడక్ట్స్ ప్రై లి
ఇండియా ఎస్టేట్
207 సిల్ రోడ్
సికందరాబాద్ 500 003
(ఆంధ్ర ప్రదేశ్)




*Distributors for Andhra Pradesh*
EVE AIDS PRIVATE LIMITED Suryaraopet Vijayawada 2 Meridian Marketing Services
5 9 24/78 (A 6) Lake Hill Road B h B gh HYDERABAD 500 63

# పెన్ ఫ్రెండ్

ఇంత దాకా ఇట్లా చెయ్యి అని వసంత ఇచ్చిన సలహా ప్రకారం నడుచుకొచ్చింది

ప్లాటు ఫారం మీద ఆ జనసందోహాన్ని చూస్తుంటే డిగ్రీ చదువు తున్నదన్న మాటే గానీ ఒంటరిగా ఎక్కడికీ వెళ్లి ఎరగదేమో కాళ్ళు తడబడ్డాయి

మెల్లగా వెయిటింగ్ రూమ్ వెతుక్కుని అప్పుడే ఖాళీ అయిన కుర్చీ ఆక్రమించు కున్నది రాధిక

వెయిటింగ్ రూమ్ నాలుగిళ్ల చావిడిలా కోలాహలంగా వుంది

కొత్తగా పెళ్లయిన ఓ జంట లగేజీ మాత్రం లోపల పెట్టి గుమ్మం దగ్గరే నిలబడి వచ్చే పోయే వాళ్లని గూడా గమనించ కుండా కబుర్లాడేసు కుంటున్నారు నవ్వులు రువ్వేసుకుంటూ

గుమ్మానికి పక్కనే పచ్చరంగు తెల్ల చీర కట్టుకున్న ఒకావిడ వాలుకుర్చీలా వున్నదాన్లో పడుకుని నిద్ర పోతున్నది

ఒకమద్యవయస్కురాలైన మధ్య తరగతి గృహిణి స్టీలు టిఫన్ కారియర్లో వున్న పులిహోరని చక చక ఆకుల్లో సద్ది చుట్టూరా కూర్చున్న పిల్లలకి అందిస్తూ గబగబ తినెయ్యండి అని హెచ్చరిస్తోంది

అద్దం ముందు నిలబడి ముంగురుల్ని వేలికి చుట్టుకుంటూ పౌడరు సరిచేసుకుంటూ బొట్టు దిద్దుకుంటూ తాపీగా ముస్తాబవుతోందో పడుచు ఆవిడ కొడుకే గాబోలు క్రింద తువ్వాలు మీద కాళ్లూ చేతులూ కొట్టుకుంటూ గుక్క పట్టి ఏడుస్తున్నాడు

అప్పుడే దిగిన ఓ పంజాబీ బిగ్ ఫామిలీలో పెద్ద పిల్లలు కూలీల్నించి సామాన్లు అందుకుని అక్కడక్కడే సర్దేస్తుంటే చిన్న పిల్లలు ఖాళీ కుర్చీలని ఆక్రమించేశారు ఇక ఆ పిల్లల తల్లి గావున్సు మొగుడిని నిలబెట్టి టకటక వాయించేస్తోంది హిందీలో ఆ మానవుడు దులుపుకుని బయటకు పోబోతూంటే ఒక్క ఉరుమురిమి ఒక పనబిడ్డనీ నాలుగు వాటర్ బాటిల్సనీ ఇచ్చి మరీ పంపింది

ఇక బాత్ రూమ్‌కో ఇతర అవసరాలు తీర్చుకోటం కోసమో వచ్చి పోయే వాళ్ళకు కొదవేలేదు

రాధిక మనసు వీళ్లందరినీ దాటి రాబోయే స్నేహితురాలి గురించిన ఆలోచనల్లో పడింది

పావు గంట ఎలా గడిచిందో తెలీలేదు సికిందరాబాదు నించి వచ్చే రైలు కొద్ది నిముషములలో ఫలానా ప్లాటుఫారం మీదకు వస్తుందన్న ఎనౌన్స్‌మెంటుతో ఈలోకాని కొచ్చింది రాదిక

తన ప్రియ బాంధవిని కలుసుకోబోయే సుఖ సమయ మాసన్న మయింది గుండెల్లో చిత్రమైన స్పందన ఇన్నాళ్ళు అక్షరాల్లో చూసిన నేస్తాన్ని కొది క్షణాల్లో కలుస్తున్నాననే ఎక్సయిట్ మెంట్

రాధిక లేచి ఇవతలకు వచ్చింది

దూరాన్నుంది రైలు కూత పెట్టుకుంటూ వస్తోంది ప్లాటు ఫారం మీద హడావిడి తారాస్థాయి నందుకున్నది

బండి వచ్చి ఆగింది రద్దీ తోపులాట

రాధిక తల విదిలించి మెదడుకి పని చెప్పింది

తను బండి మొత్తం ఒక్కొక్క కంపార్టు మెంటూ వెతికే బదులు ఎంట్రెన్సుకు చేర్చే మెట్ల దగ్గర నిలబడితే మంచిదేమో! ఎవరూ తన కళ్లబడ కుండా పోయే ఆస్కార ముండదు

మెట్ల పక్కగా వెళ్లేవాళ్లకి కాస్త ఎడంగా నుంచున్న రాధిక ఒంటి నిండా కళ్లే

ఆమెలో టెన్షన్ పెరిగి ఆ తరవాత తిరిగి తిరిగి యధాస్థితికి వచ్చింది

మెట్ల మీద వెళ్లే వాళ్ల సంఖ్య రాను రాను మందగించి ఆగిపోయింది ప్లాటు ఫారం దాదాపూ ఖాళీ అయింది

కీర్తి రాలేదు రాధికకి నిలబడ లేనంత నీరసం లంఖణాలు చేసినట్టు చెప్ప లేనంత నిస్సత్తువ ఆవరించినయ్

ప్లీజ్ ఎక్స్క్యూజ్‌మీ మీరు రాదికా ?

గిరుక్కున వెనక్కి తిరిగింది రాధిక

ఆరడుగుల విగ్రహం చేతిలో లిల్లీబుకే

అయాం కీర్తి

మీరు మీరు బిత్తర పోయింది రాదిక ఆ మాట అర్థం కానట్టు వెర్రిదానిలా చూసింది

మీరు స్టన్నవుతారని తెలుసు ఇబ్బందిగా నవ్వుతూ అన్నాడతను

ముందు అయోమయంగా అనిపించినా తరవాత నెమ్మది నెమ్మదిగా అర్థమయి రాదిక మొహం జేవురించింది

ఎంత మోసం ఎంత దగా ఆమెకు తెలియకుండానే పెదవులు ఏడి వడి పలికాయా మాటల్ని

అతని మొహం చిన్నబోయింది

రాదిక గిరుక్కున వెనుదిరగ బోయింది

రాదికా మీతో కాస్సేపు మాట్లాడే అవకాశమివ్వండి వెనకనించి అతని మాటలు వినిపించాయి

ఇంకా ఏమిమ టలు ఈ నయవంచకుడితో సభ్యత మరిచి నేను వెళ్లాలి అన్నది రాదిక ఆమె మొహం చిట్లింపులో నిరసన ప్రస్ఫుటంగా కానవస్తోంది

రాదికా కనీసం నేను దోషిగా మీముందు ఇలా ఎందుకు నిలబడవలిసి వచ్చిందో సంజాయిషీ అయినా చెప్పనీయండి దయచేసి ప్రాదేయతగా అని మరి మాట్లాడేందుకు అవకాశ మివ్వకుండా ప్లాటు ఫారం చివర్ని వున్న బెంచీకేసి దారితీశాడతను

అయిష్టంగానే ఉన్నా మూర్ఖంగా వెళ్లిపోలేక పోయింది రాధిక

కూర్చోండి రాదికా బెంచీ మీద తను కూర్చుంటూ అన్నాడు కీర్తి

తటపటాయిస్తూనే ఓ అంచున కూర్చుంది రాధిక

నన్నపార్థం చేసుకున్నారు రాధికా మీరు ఉద్దేశ్య పూర్వకంగా నేను మిమ్మల్ని మోసం చేసిందేమీ లేదు ప్రారంభించాడతను

చివ్వున తలెత్తింది రాదిక

లేదూ లేదూ మరి ఆడపిల్ల పేరుతో జాలికలిగేలా ఉత్తరాలు రా స్నేహం పెంచి ఏమంటారు దీన్ని ఉక్రోషంతో మాటలు పెగలటం లేదు ముక్కుపుటాలు అదిరి పోతున్నాయి ఆమెకి

ఆవేశపడకండి రాదికా నాపేరు నిజంగానే కీర్తి ఆ పేరు మీద మిమ్మల్ని నేను మభ్య పెట్టిందేమీ లేదు అదీగాక మొదట్లో నేను మగవాడినన్న సంగతి మీకు తెలుసుననే అనుకున్నాను తెలిసే నాప్రార్థన ఆలకించి నాతో స్నేహం పొడిగించారనుకున్నాను

ఎలా అనుకున్నారలా? కోపాన్ని దిగమింగుతూ అన్నది రాధిక

మీ ఫ్రెండు విజయ రాధికకి తెలుసు నేను మగవాడినని

నిర్ఘాంత పోయింది రాధిక

నిజమా? విజయకి తెలుసునా? తెలిసీ తనకు చెప్పలేదా? అందుకేనా ఉత్తరం మాట ఎత్తేసరికి అంత గాభరా పడిందావేళ తను ఉత్తరం రాసిన వ్యక్తిని అమ్మాయిగా సంబోధించినప్పుడు కళ్ళెగరేసి అదోలా నవ్విందందుకేనా? రాధిక ఆ రోజు విజయరాధిక మాటల్ని చేతల్ని గుర్తు చేసుకుంటూ అనుకున్నది

కొన్ని ఉత్తరాలు నడిచిన తరవాతగానీ నాకు బోధ పళ్లేదు మీరు నన్ను ఆడపిల్లగా బావిస్తున్నట్టు చెప్తున్నాడు కీర్తి

మరి అప్పుడయినా తెలుపవచ్చునుగా పైగా ఆడపిల్లను కాను అని చెప్పటం మాట అటుంచి పొరపాటున గూడా ఆడో మగో తెలీని విధంగా వున్నాను చేశాను అనే రాసేవారు కదా ఆ చమత్కారం నేర్పరితనం ఇలాగ ఎప్పుడైనా బయటపడినప్పుడు నిన్నేం మోసం చేశాను ఆడపిల్లనని మాత్రం రాసానా అని దబాయించవచ్చుననే కదా! '

మొహం పైకెత్తి ప్రశ్నించిన ఆమె కళ్లల్లోకి సూటిగా చూసి తల తిప్పుకున్నాడు కీర్తి

అది అది నా తప్పిద మదే రాధికా అక్కడే నా మనసు నా మాట వినడం మానేసింది అతని స్వరం మంద్రంగా అయింది ఒక మాట చెప్పండి రాధికా

నేను మగవాణ్నని తెలిసుంటె నాతో ఫ్రెండ్‌షిప్ సాగించేవారేనా మీరు?

ఆ సూటి ప్రశ్నకు తడబడిపోయింది రాధిక మగవాళ్లతో స్నేహమే అమ్మో

ఊహూ కుండ బద్దలుకొట్టినట్టు చెప్పడానికి మొహమాటంగానే వున్నా నిజాన్ని ఒప్పుకున్నది రాధిక

నాకు తెలుసు రాధికా విజయ రాధికలాటి ఏ ధైర్యస్తురాలో తప్ప మన ఆంధ్ర దేశంలో ఏ మధ్య తరగతి ఆడపిల్లా మగవాడిని పెన్‌ఫ్రెండ్‌గా అయినా సరే అంగీకరించదని

అం ధుకేనా మనసు నన్ను హెచ్చరించింది

కళ్ళు విప్పార్చి వింటోంది రాధిక

ఒక స్నేహమయిని నీ చీకటి జీవితాన్ని వెలిగించ వచ్చిన చిరు దీపాన్ని పోగొట్టుకుంటావ్ సుమా అని బెదిరించింది నీకు ఆత్మీయత పంచేవాళ్ళున్నారని కాలరెత్తుకు తిరిగావ్ ఇంకా ఇంకా అభిమానాలు బంధాలు పెంచుకుంటామని కలలు కన్నావ్ అవన్నీ కల్లలవుతాయి నీవు వెనుకటి అనాథ కీర్తిగానే మిగులుతావ్ అని భయపెట్టింది

నేను లొంగిపోయాను రాధికా నా నేరమదే ఈ చిన్న అపరాధాన్ని మన్నించలేరా? అతని గొంతులోని దీనత ఆమెలోని ఆగ్రహాన్ని చల్లబరుస్తోంది మనసు ప్రఫుల్లమవుతోంది

రాధికా అన్నార్తునికి ఆహారం వాసన చూపించనంత కాలం దాని కోసం ఆరాటపడతాడు అలమటించిపోతాడు అంతే అంతకంటే ప్రమాదం లేదు కానీ అన్నాన్ని రుచి చూపించి ఆకు లాక్కుంటే మాత్రం తట్టుకోలేడు రెచ్చిపోతాడు అది దక్కించుకుందుకు ఏం చెయ్యటానికైనా తెగిస్తాడు

ఆ సమయంలో నా పరిస్థితి అదే ఆరంభంలోనే నీవు మన పరిచయాన్ని తుంచి వుంటే ఆ పరిస్థితి మరోలా వుండేది

కానీ అనాథనని తెలిసీ చులకన చెయ్యక నన్ను నన్నుగా ఆదరించి పలకరించి నీ ఔదార్యంతో నన్ను సంపన్నుణ్ని చేశావు

స్నిగ్ధంగా ప్రతికే నా చెదిరిన గుండెల్లో కొత్త పూపిరులూదావు ఆప్యాయతకూ ఆత్మీయతకూ వాచిపోయి ఎవరున్నారు నాకు అని వెతుకులాడే ఈ దౌర్భాగ్యుడికి నేనున్నాను నీకు అంటూ అభయమిచ్చి ఓదార్చావు

అపురూప వరంలా లభించిన నిన్ను పోగొట్టుకోగలిగే మనోబలం నాకు లేకపోయింది ఈనా చిన్న బలహీనతని మన్నించలేవా రాధికా

రాధిక మనసు ఆమెకు తెలియకుండానే అతని పట్ల మృదువుగా అయిపోతోంది

కానయితే ఆ భావం వ్యక్తం కానీకుండా ముఖం దించుకు కూర్చున్న ఆమె వాలకం అతన్ని నిస్పృహ పరిచింది

'ఇంత చెప్పుకున్నా మీరు నన్ను అర్థం చేసుకోకపోవటం నా దురదృష్టం పోనీండి రాధికా మిమ్మల్నిక విసిగించను ఇంకో గంటలో నాకు బండి వుంది దాన్లో వెళ్ళిపోతాను మీరిక వెళ్ళి రండి రాధికా నిట్టూర్చి లేచాడు కీర్తి

ఏమని చెప్పాలి అతనికి మిమ్మల్ని క్షమించాను అనా? ఏం తప్పు చేశాడని? కానీ ఏదో ఒకటి చెప్పాలి అతన్నాపాలి తొందర పడుతూ తానూ లేచింది రాధిక

దానితో ఆమె వెళ్ళటానికే నిశ్చయించుకున్నట్టు భావించాడు కీర్తి ఇక్కడితో తమ స్నేహం ఆఖరవుతుంది ఉత్తరాల వారధి కూలిపోతుంది గుండె కోత పడి మొహం మ్లానమయిందతనికి

ఒక్కడుగు ముందుకు వేసి వెళ్ళే ముందు ఒక్క మాట వినండి రాధికా మగవాడిని అన్న సంగతి మినహా మీనుంచి నేను దాచిందేమీ లేదు మీకు నేను రాసినవి ఉత్తరాలు కావు విప్పిన నా గుండెల్నే మీ ముందు పరిచేను నిష్కల్మషంగా మీ చెలిమిని వాంఛించేను ఈ లోకంలో నాకున్న ఒకే ఒక ఆత్మీయురాలు మీరేననుకున్నాను

ఏ స్వల్ప అంశమైనా ఏ చిన్న ఆలోచనైనా మీతో చెప్పాలనీ మీతో పంచుకోవాలనీ ఆరాటపడేవాణ్ని రాధికా ఇది నిజంగా నిజం కనీసం ఇదైనా నమ్ముతారా?

అతడు వ్రాసిన ప్రతి ఉత్తరంలోనూ అతని హృదయాన్ని చదువుకొని భావోద్వేగంతో కదలి కన్నీరు పెట్టుకొన్న తాను అది నిజం కాదని ఎలా



# పెన్‌ఫ్రెండ్

అనగలదు?

రాధిక కళ్ళెత్తి అతన్ని చూసింది

బుకేను బెంచి మీదనే వదలి సూట్‌కేస్ చేతికి తీసుకుంటున్నాడతను

తన ముభావం అతన్నెంత బాధించిందో సామ్రాజ్యాన్ని కోల్పోయినట్టు మలినమయిన అతని మొహం చూస్తూనే అర్థమయి ఆర్ద్రమయిందామె అంతరంగం

అవును ఆడో మగో ఆ సంగతి తరవాత కీర్తి అనే వ్యక్తి నా ఫ్రెండ్ నా ఆరో ప్రాణంగా ప్రేమించిన మనిషి ప్రియాతి ప్రియంగా భావించిన చెలిమి తమది అతడే కాదు ఆ చెలిమిని తానూ ఒదులుకోలేదు

కీర్తీ!

వెను తిరగబోతున్న కీర్తి కళ్ళలో వేల మెర్క్యురీ లైట్ల కాంతి ఆశ ఆనందం

నిజమేనా నేను విన్నది

రాధిక వంగి చిన్నగా నవ్వుతూ బల్ల మీది బుకేను చేతిలోకి తీసుకున్నది

ఊహించనిది తటస్థించటంతో కొంత హర్ట్ అయిన మాట నిజం కానీ మీ నిజాయితీని శంకించటం లేదు కీర్తీ నేను మీ స్నేహాన్ని కాదనటం లేదు కూడా మీరిప్పుడు వెళ్ళటానికి వీల్లేదు అన్నది

అనుమానాలు సంకోచాలు తొలగాయి చాలా సేపు వారిద్దరూ ఆ బెంచి మీదే కూర్చుని మాట్లాడుకుంటూండిపోయారు

వచ్చే పోయే రైళ్ళుగానీ కోలాహలమై తిరిగి ప్రశాంతమవుతున్న పరిసరాలుగానీ వారి మాటలకు అవరోధంగానీ ఆటంకంగానీ కలిగించటం లేదు

మీరూ నాబోటి అమ్మాయేగదా అని ఒకస్నేహితురాలి ఇంట్లో బస ఏర్పాటు చేశాను కానీ ఇప్పుడు ఎలాగ మిమ్మల్ని అక్కడకి వెంటబెట్టుకు వెళ్ళేది? ఎక్కడ వుంచను మిమ్మల్ని? తెలీటం లేదు నాకు రాధిక దిగులుగా అన్నది

ఓస్ ఇదో సమస్యా? నేను ఏదైనా హోటల్లో వుంటాను ఆ విషయమై వర్రీ కాకు అన్నాడు కీర్తి తేలిగ్గా

స్టేషన్ దాటి ఇవతలికి వచ్చారు

ఆటోలో హోటల్ నారాయణస్వామి దగ్గర దిగారు

కీర్తి రూమ్ బుక్ చేసుకున్నాడు

మరీ నేను వెళ్ళి రానా? వాచ్ చూసుకుంటూ అన్నది రాధిక

ఒంటి గంటకి స్టేషన్‌కి వచ్చింది ఇప్పుడు టైము నాలుగు

ఇంకా వుండమని అనలేను రాధికా నీ ఇబ్బంది గ్రహించుకోగలను కానీ రేపు ఉదయాన్నే మాత్రం నీ దర్శనం ఇవ్వాలి నాకు నేనిక్కడ నీ కొరకు తపస్సు చేస్తూంటానన్న సంగతి మరచిపోవద్దు

రాధిక నవ్వి ఎంత మాట అన్నది

అతన్నుంచి శెలవు తీసుకుని రిక్షా ఎక్కి కూర్చున్నాక ఈ లోకంలోకి వచ్చింది రాధిక

నేను నేనేనా? ఎవ్వి గట్టిగా కేక పెడితే అదరుకుని వణికిపోయే నేను తండ్రి లేని బిడ్డవు అణిగి మణిగి వుండాలమ్మా అనే తల్లి మాట మీరకుండా అందరి దగ్గరా గులాములా అణకువగా ఒద్దికగా మసులుకొనే నేను ఒక బాయ్ ఫ్రెండుని కలుసుకుని అతన్ని హోటల్ దాక దిగబెట్టి వస్తోందా? తన సాహసానికి తానే ఆశ్చర్యపోవాందసాగింది రాధిక

రిక్షా దిగి సావకాశంగా వస్తూన్న రాధికని చూస్తూనే మండి పడిపోయింది వసంత

వచ్చావా? ఈ నాలుగు రోజులూ ఆ ప్లాటు ఫారం మీదే మకాం పెట్టేస్తావేమో ననుకుంటున్నాన్లే అని మొదలు పెట్టి నీకేమన్నా బుద్ధుందా? ఎప్పుడనగా వెళ్ళేవ్ ఎప్పుడొస్తున్నావ్ అని చివాట్లు పెట్టి ఇంతకీ ఏదీ నిన్ను మిన్ను మన్నూ కాననీకుండా చేస్తున్న ఆ నెరజాణ? అని నొసలు చిట్లించి రాధిక వెనక గుమ్మంలోకి తొంగి తొంగి చూడసాగింది

రాధిక నవ్వుతూ రాలేదు ఒక వేళ వచ్చుంటే నీ ధాటికి వచ్చింతోవంట పారిపోయుండేది అన్నది

అసలు సంగతి చెప్పనీకుండా ఏమిటే అమ్మడూ నీ గొడవ అని కూతుర్ని కోప్పడి ఏమ్మా రాధికా ఆ అమ్మాయేది ఇంతకీ అని అడిగింది వసంత తల్లి

తను వాళ్ళ అమ్మా నాన్నలతో కలిసి ఒరిస్సా వైపు వెడుతోందండి ఇక్కడ ఆగటానికి వీల్లేదన్నది వాళ్ళిక్కడ బండి మారాలి అది రావటం లేటయింది అది వచ్చి కదిలిందాకా వుండేసరికి ఇంతాలస్యమయింది వసు రానందుకు అది ఎంతో బాధపడింది మొత్తానికి ఏదో అల్లి బిల్లి కథ అల్లి చెప్పింది రాధిక

ఆ తరవాత ఆవిడ వసంత కాలికి తైలం వేసి పామటం వసంత పెదబొబ్బలు మళ్ళీ ఆహారం దగ్గరో యుద్ధం ఒక పావు గంట తరవాత గానీ రాధికకి వసంతతో ఏకాంతం కుదరలేదు

వసూ కీర్తి ఆడపిల్ల కాదు ఎవరూ దగ్గర లేకుండా చూసి మెల్లిగా చెప్పింది రాధిక

వాట్ వాట్ వాట్ ఆడపిల్ల కాదూ మరి కళ్ళు ఎంత వెడల్పు చెయ్యగలదో అంతా చేసి అరిచింది వసంత

ఉష్ నెమ్మది తల్లీ నెమ్మది ఎవరైనా వినగలరు కంగారుగా మందలించి అవును ఆడపిల్ల కాదు మగవాడే అన్నది రాధిక

వసంత తగ్గింది ఆ తరవాత కొద్దిగా అనుమానంగా మొహం పెట్టి రెండేళ్ళనించీ ఉత్తరాయణం సాగిస్తున్నావ్ నీకు నిజంగా తెలీదూ ఆ రోసేది మగవాడనీ అంటూ రాధిక కళ్ళలోకి ఆరాగా వెతికింది

ప్రామిస్ నిజంగా నాకు తెలీదు కావాలంటే ఆ ఉత్తరాలన్నీ చూపిస్తాను చూడు ఆడో మగో ఏమన్నా అంతు పడుతుందేమో కీర్తి అంటే ఆడపిల్ల పేరులా వుండి అలాగే అనుకున్నాను నేను తనూ ఎప్పుడూ తెలుపలేదు అన్నది బిక్క మొహం వేసి

సర్లే సర్లే నమ్మేన్లే ఏడుపు మొహం పెట్టకు ఇంతకీ చీర జాకెట్టిసి పలకరించుదామని వెడితే సూటూ బూటూ ఎదురయి అదరగొట్టిందన్న మాట బలే బలే గొప్ప ప్రహసనం! అని విరగబడి నవ్వి అప్పుడేం చేశావ్ నువ్వు? నాలుగు బాదించి మళ్ళీ రైలెక్కించేశావా? లేకపోతే డియర్ రాధీ అని భుజం మీద చెయ్యెయ్యబోతే హడలిపోయి బావురుమన్నావా? ఏం చేశావ్ చెప్పు చెప్పు వసంత ఉత్సాహంతో ఊదరగొట్టింది

రాధిక టూకీగా జరిగినదంతా చెప్పింది

గుడ్ ధైర్యంగా మరో నిర్ణయం తీసుకున్నావ్ ఇన్నాళ్ళకు నేను మెచ్చే పని చేశావ్ నిన్నంత అభిమానించిన మనిషి నిన్ను చూడాలని అంత దూరం నించి పరుగెత్తుకొస్తే నువ్వు ఆడపిల్లవి కావు అని మొహం తప్పించటం ఏం సబబు! మంచి పని చేసావ్ అన్నది వసంత మనస్ఫూర్తిగా సంతోషిస్తూ

ఏమో నాకు మాత్రం కాళ్ళు గడగడలాడిపోతున్నాయ్

అదిగో ఆ ఎరికితనమే ఒద్దంటాను ఏం ఫరవాలేదు హాయిగా ఈ నాలుగు రోజులూ మన వూళ్ళో చూడదగ్గ ప్రదేశాలన్నీ చూపిస్తావు అతన్నించి కృతజ్ఞతలందుకుని రైలెక్కించేస్తావు బస్ దీన్లో భయపడాల్సింది ఏవుందని? ఓ సలహా మాత్రం గుర్తుంచుకో తెలిసిన వాళ్ళు ఎదురు పడకుండా చూసుకో తెలివి తప్పి మైకంలో పడకుండా మనసుని కాచుకో చివరి మాటంటూ చిలిపిగా నవ్వింది వసంత

థాంక్స్ చిరు నవ్వుతో లేస్తూ అన్నది రాధిక

* * *

గాంధీ హాల్ మీద ఫౌంటెన్ దగ్గర మెట్ల మీద కూర్చున్నారు కీర్తి రాధికలు

రాధికకి జరిగేదంతా కలగా అనిపిస్తోంది కళ్ళ ముందు కదిలేదంతా నిజమేనా అన్న దిగ్భ్రమ

ఉదయం సరిగ్గా కాలేజీ వేళకి ఇంటి నించి ఇవతలికొచ్చింది తల్లితో సాయంత్రం ప్రయివేటు క్లాసుంది ఆలస్యంగా వస్తానని చెప్పింది తల్లి దగ్గర దాపరికం చెయ్యటం ఇదే మొదటిసారి అలవాటు లేక మనసూ మాటా కూడదీసుకోవాలసి వచ్చింది

అదృష్టం కోకిలాంబ వూళ్ళో లేదు మరదలి తమ్ముడి పెళ్ళికి వెళ్ళింది వుంటే సవా లక్ష ప్రశ్నలేసి తనని తబ్బిబ్బు చేసి కొంత వరకన్నా నిజాన్ని తననించి రాబట్టి

వుండేది

పాపం తల్లి అమాయకురాలు వచ్చేప్పుడు జాగ్రత్తగా రామ్మా అని మాత్రం అన్నది

తను వెళ్ళేసరికి కీర్తి రెడీగా వున్నాడు తన కోసం ఎదురుచూస్తూ

ముందు సీతానగరం వెళ్ళారు అక్కణ్ణుంచి బేరేజీ మీదుగా తిరిగి వచ్చి మనోరమలో భోజనం చేశారు

సినిమాకి వెడదామా? అన్నాడు కీర్తి

తల వూఎంది రాదిక సరేనన్నట్టుగా లీలా మహల్లో మ్యాట్నీ చూశారు

సినిమా విడిచాక ఇక నువ్వు వెళ్ళిపోవాలిగాబోలు రాధీ అని కీర్తి దిగులుగా అంటుంటే ఏడు గంటల దాకా ఫరవాలేదు అంది రాధిక

సరాసరి ఇక్కడికి వచ్చారు

కాలేజీ తప్పితే కూరల మార్కెట్టు మినహా వూరేమిటో ఎరుగని తను ప్రొద్దుటనించీ ఈ తిరుగుడు అందునా ఓ యువకుడి వెంట షికార్లు చేస్తోందంటే ఇప్పటికీ నమ్మ శక్యం కాని ఆశ్చర్యంగా వుంది రాధికకి

మోకాళ్ళ చుట్టూ చేతులు చుట్టి ముడుకులపై చుబుకముంచి ముద్దరాలిలా కూర్చున్న రాధికకేసి ఆప్యాయంగా చూస్తున్నాడు కీర్తి

ఆలోచనలో పడ్డావా రాధీ

ఉదయం బయలుదేరినప్పుడు టాక్సీలో అడిగాడు కీర్తి రాదికా నన్ను నీ మునుపటి కీర్తిగానే బావిస్తున్నావు కదూ? అని

ఎందుకొచ్చినట్టూ సందేహం? తెల్లబోయింది రాదిక

ముందు చెప్పండి చిన్న ఎల్లాడిలా అన్నాడు కీర్తి

అవును రాదిక తల వూగించింది

అయితే నిన్ను నేను ఎప్పటిలా రాధీ అంటాను నువ్వు నన్ను కీర్తి అనే ఎలువు లేకపోతే ఇంకా నన్ను నువ్వు క్షమించనట్టుగానే అనిఎస్తోంది అన్నాడు

నవ్వింది రాధిక ఒప్పుదలగా

అమ్మయ్య బెంగ తీరింది తేలిగ్గా అన్నాడు కీర్తి

అప్పట్నుంచీ ఏక వచనంలోనే సంబోదించుకుంటున్నారు ఇద్దరూ అది వారిద్దరి మధ్య ఏకాస్తో మిగిలిన కొత్తదనాన్ని పక్కకి నెట్టి తిరిగి ఉత్తరాల్లోని కీర్తి రాదికల్ని చేసింది

కానీ కానీ అతడు రాధీ అని ఎలుస్తోంటే ఉత్తరాలలో, ఒక స్నేహితురాలిగా నా రాధీ అని రాసినప్పుడు కలగని సంచలనమేదో కలుగుతోంది రాధికలో

నీవే నాలోకమన్నట్టు తన చుట్టూరానే భ్రమించే అతని చూపులు మృదువుగా స్నేహం చిప్పిల్లుతోన్న అతని మధుర బాషణ ఎద లోయల్లో సుతి మెత్తని మీటలేవో మీటుతున్న అనుభూతి కలిగిస్తున్నాయి స్వతహాగా మితబాషి అయిన తనకు గూడా ఏదో మాట్లాడాలనీ ఏవేవో చెప్పాలనే ఉత్సాహాన్ని రేకెత్తిస్తున్నాయి

తనలో ఏవో నూతన ద్వారాలు తెరుస్తున్న ఆ యువకుని పైన తెలీని మక్కువ కలుగుతోంది రాధికకి

పర ధ్యానం లేదు తమ ధ్యానమే రాధిక మందస్మితం చేసింది

పరమ వీరచక్ర బహుమతి అందుకున్న సంబరం కనబడింది కీర్తి మొహంలో

చటుక్కున రాధిక చేయి అందుకుని నొక్కి వదిలాడు

రాధిక గుండెలు ఝల్లుమన్నాయి

వాతావరణం ప్రశాంతంగా వుంది ఆకాశం తెల్ల మబ్బుల నీలి చీర కట్టుకుని సుందరంగా వుంది

శెలవు దినం కాకపోవటం వల్ల జనం సందడి అంతగా లేదు పల్చ పల్చగా మాత్రమే కనిపిస్తున్నారు అక్కడక్కడా కొన్ని జంటలు ఏకాంతాన్ని దూర దూరాన వెతుక్కుంటున్నారు ఎల్లలతో వున్న కుటుంబాలు చూడాలిసిన వన్నీ అదిగూడ ఒక పనే అన్నట్టు చక చక చూసేసి పద పద అంటూ తిరుగు మొహం పదుతున్నారు

కీర్తి వేరుశెనక్కాయలు కన్నాడు అవి ఒలుచుకు తింటూ ఇదరూ కబుర్లలో పడ్డారు



# పెన్‌ఫ్రెండ్

ఇదీ సిటీనే నేనుంటున్నదీ సిటీనే కానీ అక్కడికీ ఇక్కడికి ఎంత బేదం రాధీ! మిగతా ప్రాంతాల వుండే తొందరా హడావిడీ మన వైపున వుండవు సుమా! తెల్లవారిందంటే అక్కడందరికీ కంగారే ఒక కొసన మకాం! ఒక కొసన నౌకరీ! ఇంకొక కొసన ఎల్లల స్కూళ్ళు దాంతో లేచిన దగ్గర్నించీ అంతా పరుగే ఇల్లు విడిచిన దగ్గర్నించీ బస్సుల కోసం వెయిటింగు ఆఫీసులో చాకిరీ ఆ తరవాత షాపింగో మరో అవసరమయిన పనుల్తోనో పగలంతా ఊపిరి పీల్చుకునే సందయినా లేకుండా వడి వడిగా గడబిడగా గడుపుతారు చీకటితో చూసుకుంటే తిరిగి చీకటి పడింతరవాతే ఇంటి మొహమైనా తన వాళ్ల మొహమైనా చూడగల్గటం ఆడేమిటి మొగేమిటి ఎల్లలేమిటి అందరికీ ఇదే పరిస్థితి

వారితో పోల్చుకుంటే ఇక్కడి వారి జీవనమెంత నెమ్మదిగా సాగుతోందో ప్రశాంతతలోని హాయీ సుఖమూ వీరిలా వారికెప్పటికీ అనుభవానికి రాదనిపిస్తుంది నాకు

అక్కడనేమిటి ఇక్కడనేమిటి భార్యాభర్తలిద్దరూ ఉద్యోగస్తులయిన ఏ కుటుంబానికైనా ఈ పరుగు పందెం తప్పనిసరి కాకపోతే ఇది అంత పెద్ద సిటీ కాదు కాబట్టి ఉద్యోగానికి దగ్గరగా నివేశనం చూసుకోవడం అంత ప్రాబ్లమ్ కాదు అందువలన కొంత టైము కలిసి వస్తుంది ఉద్యోగం చెయ్యని ఆడవాళ్ళున్నారంటే ఇంటి పనితోపాటు కొన్ని బజారు పనులు కూడా చక్కబెట్టడం మూలాన్న మగవారికి కాస్త వెసులుబాటు చిక్కుతుంది అందువలన హడావిడి అంతగా వుండదందరికీ

అదలా వుంచండి తీరిక ఎక్కువుంటే ప్రశాంతంగా వుంటుందనీ ప్రశాంతంలో హాయీ సుఖమూ లభిస్తాయనీ అనుకుంటున్నారా మీరు?

ఊపిరి సలపని పనుల మధ్య కాస్త విరామం విశ్రాంతినిచ్చే మాట నిజమే కానీ ఆ తీరికే ఎక్కువయితే ఆ సమయాన్ని సద్వినియోగం చేసేవారెంత మంది అంటారు?

నాకు తెలిసినంత మటుకూ మితి మీరిన ఖాళీ సమయం మనిషిని పాడు చేస్తుంది సోమరితనం ప్రబలుతుంది చెడ్డ ఆలోచనల్ని రేపుతుంది వృథాగా పనికిమాలిన వ్యాపకాలకు వ్యయపరచటమవుతుంది

పని లేని వాడి బుర్ర సైతానుకు నిలయమన్న సామెత అబద్ధం కాదు ప్రశాంతతలోని సుఖం మాట అలా వుంచండి తీరిక ఎక్కువయితే కలిగే అనర్థాలెన్నో అంతకంటే చేతినిండా పనితో తీరుబాటు లేకపోవటమే మంచిది కదా!

రాధిక మాటలాడుతున్నంత సేపూ ఆమెనే చూస్తున్న కీర్తి ఆమె మాటలాపగానే ఉల్లాసంగా నవ్వాడు



మాట్లాడడం రాదనుకున్నాను బాగానే వాదించగలవు సుమా!

అంత వరకూ ఇన్ని మాటలు ఎప్పుడైనా మాట్లాడానా అని తనలో తనే విస్తుపోతున్న రాధిక అతని మాటలకు ఖిడియంగా తల వాల్చుకున్నది ఆ క్రెడిట్ మీదే అంటూ

చీకట్లు ముసురుకుంటున్నాయి జరీ చీరలు కట్టుకున్న తారలు ఒక్కటొక్కటిగా తళుక్ తళుక్ మంటూ విను వీధిన ఫాషన్ పరేడ్‌లో అందాల భామల్లా దర్శనమిస్తున్నాయి

ఇద్దరూ క్రిందికి దిగసాగారు

ఇందాక నువ్వు చెప్పిన దాన్లో ఎంతో నిజముంది రాధీ! ఆర్ఫనేజి ఒదిలిన మొదట్లో మూడు నాలుగేళ్ళు ఈ ప్రాంతానే పని చేశాను అన్నేళ్ళూ నా చుట్టు ప్రక్కల వాళ్ళకి నేనో వింత జంతువుని ప్రదర్శన వస్తువుని తడిమి తడిమి తరచి తరచి నా పుట్టుకలోని లోపాన్ని కెలకటంలో ఎంత క్యూరియాసిటీనో వారికీ నాకూ గల అంతరాన్ని చేతనయినంత అవమానకరంగా అసభ్యంగా ఉదాహరణలతో తెలియపరిచి నన్ను చిన్నబుచ్చడంలో ఎంత ఉత్సాహమో

నువ్వు ఏమి అనుకోనంటే ముఖ్యంగా పనీ పాటా లేని ఇక్కడి ఆడవాళ్ళు ఎల్తీ మీదా ఎలక మీదా పెట్టి అసలు వాళ్ళకి తగిలేలా మాటలు విసరటంలో వాళ్ళకి వాళ్ళే సాటి వాళ్ళు నన్ను పెట్టిన హింస ఏమని చెప్పమంటావ్ వారి పైశాచిక ప్రవృత్తికి ఉపకరణాన్నయిన కారణంగా నిద్ర పట్టక వేగించిన రాత్రులెన్నో

బొంబాయికెళ్ళి బ్రతికిపోయాననుకో

రాధిక జాలిగా చూసి అవునది నాకూ అనుభవమే అన్నది

బొంబేలో ప్రత్యేకించి నన్ను ఎవరూ ఏర్పాటుగా చూడలేదింత వరకూ నీ తండ్రీ తాతా అంటూ వంశ వృక్షం వేళ్ళు తవ్వి పరీక్షించాలనుకోలేదు నేను అనాథని అని ఫ్రాంక్‌గా చెబితే అదీ ఓ కులమే అన్నట్టు అలాగా అని సాదాగా అనేస్తారు అది వారి మనస్తత్వమే కొంత కారణం కావచ్చు కానీ పరుగు తప్ప నడవనీయని వారి జీవిత విధానం ఇలాంటివన్నీ పట్టించుకుందుకు వ్యవధాన మియ్యకపోవటమే అసలయిన కారణమనిపిస్తుంది

ఏమయినా ఈ విషయంగా మాత్రం నేనక్కడ సుఖంగా వున్నాను ఆంధ్ర దేశం మీద అభిమానమున్నా ఇక్కడకు వచ్చే సాహసం చేయలేకపోతున్నానందుకే

ఎక్కడ ఆదరణ లభిస్తుందో అదే మన స్వప్రదేశం అనుకోవాలి అన్నది రాధిక సానుభూతిగా

మాటల్లోనే దిగటమయింది

నారాయణస్వామి దగ్గర ఆటో దిగి పోతూ అన్నాడు నాకిప్పుడనిపిస్తోంది రాధీ నేనాడపిల్లనయి వుంటే ఈ రాత్రి ఒంటరిగా ఈ హోటల్లో ఎప్పుడు తెల్లారుతుందా మళ్ళీ నిన్నెప్పుడు చూస్తానా అని ఘడియలు లెక్కపెట్టుకుంటూ నిస్సారంగా గడిపే బాధ లేకుండా నీతో బాటే మీ ఇంటికి వచ్చి వుండే వాణ్ని గదా అని అతని కంఠ స్వరంలో తొణికిన ఆర్తికి రాధిక మనసు కరిగిపోయింది

ఇలాంటి సమయాల్లోనే తన్ను తాను మరచి ఇతనికి అంత సన్నిహితత్వం పెంచుకోకుమని వారించే బుద్ధిని కూడా లక్ష్య పెట్టట్లేదామె మనసు

పైగా ఆప్యాయతను వాచిపోయి అతడు నువ్వంటే అంత పెంపర్లాడుతున్నాడనా అలుసు చేస్తున్నావ్! హృదయమున్న మనిషివేనా నువ్వని మందలిస్తోంది ఉత్తరాల్లో అయితేనేమి అతను అందించిన మధుర స్నేహం నిర్మలమైన అభిమానం పెంచిన స్నేహ మాధురి అప్పుడే మరచిపోయావా? నమ్మినట్లే చెప్పావ్ అదంతా బూటకమేనా అని నిలేస్తోంది

ఇంకొంత సేపు అతనితో గడపమంటున్న మనసుని బలవంతాన నిగ్రహించి శెలవు తీసుకున్నది రాధిక

ఆ రాత్రంతా ఆమె ఆలోచనల నిండా అతనే అచ్చంగా అతడన్నట్టే ఎప్పుడెప్పుడు తెల్లవారుతుందా ఎప్పుడతన్ని చూస్తానా అన్న కలవరింతే

* * * * *

ఈ రోజు ఎక్కడకు తీసుకు వెళతావ్ కీర్తి అడిగాడు

అమరావతి రాధిక చెప్పింది

హొటల్ రూమ్‌లోనే కాఫీ ఫలహారాలు ముగించి అప్పుడే రోడ్డు మీదికి వచ్చి నిలుచున్నారు

రాధిక ఈ రోజు హొటల్‌కి వచ్చేటప్పటికే పదిన్నర గంటలవుతోంది తను వచ్చేసరికి అతను కాఫీ టిఫన్లు ముగించి తయారుగా వుంటాడనుకున్నది

కానీ అతడు కాఫీ కూడా తాగకుండా తన కోసం కనిపెట్టుకున్నాడు

అయ్యయ్యో పదిన్నర అయిపోయిందే ఇప్పటిదాకా కాళీ కడుపుతో వున్నారా? నేను ఇంటి దగ్గర ఏదో ఒకటి తినకుండా బయలుదేరను నా కోసం మీరు తినకుండా వుండటమెందుకు కనీసం నారాక ఇంత అలిస్యమయినప్పుడయినా తీసుకోకూడదా? నొచ్చుకున్నది రాధిక

నువ్వు వస్తావు కదా కలిసి తినవచ్చునని పది గంటల దాకా ఎదురు చూశాను పది దాటిన దగ్గర్నించీ ఇక రావేమో అన్న ఆందోళనతో అసలు టిఫన్ చెయ్యలేదన్న మాటే మరచిపోయాను కపటం లేని నవ్వు నవ్వుతూ అంటున్న అతనికేసి అలాగే చూస్తుండిపోయింది రాధిక

అతనేదో నాలుగు రోజులు స్నేహ రీత్యా కలుసుకుని కాలక్షేపం చేద్దామని వచ్చాడు మర్యాద చెడకుండా పబ్బం గడిపి పంపేద్దామనుకుంటుంటే ఇతనేమిటి మాటలతో మనసుకు చేరువ అయిపోతున్నాడు చేష్టలతో మరింత గాఢంగా మనసుకు మనసును పెన వేయిస్తున్నాడు

మూగగా చూస్తున్న ఆమెతో ఇంత అలస్యమయిందేం రాధీ అని అడిగాడు కీర్తి మృదువుగా

వసంతను చూసి ఇటు వస్తోంది రాధిక ఆ మాటే చెప్పింది కీర్తితో

వసంత కాలు కొంచెం నయమే కానీ ఈ రోజు కూడా కాలేజీకి వెళ్ళటం లేదు

రేపు వెడతాలే అటిండెన్స్ కోసం వర్రీ అవకు నేనేదో మేనేజ్ చేస్తాలే అన్నది అభయమిచ్చే ధోజులో

వసంత మంచిది నేనంటే ప్రాణం విడుస్తుంది దేవుడు దేన్లో లోపం చేసినా మంచి స్నేహితుల్ని మాత్రం ప్రసాదించి అదృష్టవంతురాల్ని చేసేడు అన్నది రాధిక వసంత మాటల్ని గుర్తు చేసుకుంటూ కీర్తిని చూస్తూ

ఇద్దరూ బస్ స్టాండుకి వెళ్ళి అమరావతి వెళ్ళే బస్సులో ఎక్కారు

లేడీస్ సీట్లు ఫుల్ అవటం వల్ల కీర్తి పక్కన కూర్చున్నదేగానీ రాధికకి ఏదో తడబాటుగా వుంది ఆటోలో అంటే అది వేరు కొంచెం ఎడం వుంటుంది ఈ సీట్లు మరీ అనుకున్నట్లు

ఇటువంటి సంకోచాలేమీ లేని కీర్తి ప్రసన్న వదనంతో అవీ ఇవీ చెప్పుకుపోతున్నాడు బొంబాయి దాని పరిసరాలు తన అనుభవాలు ఏవేవో

కీర్తి మాటల్లో ఏదో ఆకర్షణ శక్తి వుంది వాటికి ఊ కొడుతూ మధ్య మధ్య ఒక మాట వేస్తూ మెల్ల మెల్లగా తన బిరుకును కప్పు పుచ్చుకున్నది రాధిక

కాలం ఎలా గడిచిందో తెలీదు బస్సాగితే అప్పుడే వచ్చేసిందా అమరావతి అనిపించింది

ఏడాది క్రితం ఇదే అమరావతి పిన తల్లీ వాళ్ళతో కలిసి వచ్చింది. బస్సులో కూర్చోడానికి లేదు నించోడానికి లేదు తొడ తొక్కిడి ఉక్క చెమట దిగేటప్పటికి యుగం గడిచినట్టయింది ఆ సంగతి గుర్తొచ్చింది ఎంత తేడా! ఎందుకని?

ముందుగా ఆలయానికి వెళ్ళి అమరేశ్వరుడికి అభిషేకమూ బాల చాముండేశ్వరికి కుంకుమ పూజా చేయించారు

పూజారి ధర్మపత్నీ సమేతస్య అంటూంటే గతుక్కుమని ఓరగా ఒకరి మొహాలొకరు చూసుకున్నారు కళ్ళూ కళ్ళూ కలిసేసరికి తప్పు చేసినట్టు మొహాలు తిప్పుకున్నారు

ధ్వజ స్తంభం దగ్గర కూర్చుని కొబ్బరి చెక్క కొడుతూ అన్నాడు కీర్తి

క్షమించు రాధీ ముందు ఆయనకి చెప్పకపోడం నాది పొరపాటు

ఊహు అది ఆయన ఇంకా గొప్ప పొరపాటుగా వూహించే ప్రమాదానికి దారి తీసేది పోనీండి దానికి నేనేమీ ఫీలవలేదు అన్నది రాధిక

ఆ విషయాన్ని తేలికగానే తీసుకున్నదని గ్రహించాక కుదుటపడ్డాడు కీర్తి

మ్యూజియం చూసిన తరవాత కృష్ణ ఒడ్డుకి వచ్చి చేరారు

ఎండవేళ అవటం వల్ల తీరం దాదాపు నిర్మానుష్యంగా వుంది చెట్ల కింద చల్లని నీడ నది మీద నించి వచ్చే గాలి ఎండనబడి తమ దరి చేరిన అతిథు సేద తీర్చుతున్నాయి

చలాకీ యువతిలా తుళ్ళి గెంతలు పెడుతో కదిలిపోతోంది కృష్ణమ్మ ఇ తిన్నెలు ఇంకా పైన లంకలు ఆ లంకల్లో పశువులు వాట్ని మేపే ఎల్లకాయ కదులుతున్న బొమ్మలల్లే కనిఎస్తున్నారు

ఓ చెట్టు వేరు బాగా పైకి వచ్చి కూర్చోటానికి అనువుగా వుంటే ఇద్దరూ ( మీద కూర్చున్నారు – నదికి అభిముఖంగా

ఎగ్జిబిషన్లో రంగుల రాట్నాన్ని పరవశంగా చూస్తోన్న చిన్నిపాం కదిలిపోతున్న కృష్ణమ్మన్ని కళ్ళు విశల్పు చేసుకుని చూస్తున్న రాధి తదేకంగా చూడసాగేడు కీర్తి

చామనఛాయ లేత ఆకుపచ్చ రంగు ఆర్గండీ చీర అదే రంగు జాకె మెడలో సన్నపాటి గొలుసు చెవులకు అంటి పెట్టుకున్న వెడల్పాటి మారా రింగులు రాధిక చాలా నిరాడంబరంగా వుంటుంది గొప్ప అందగత్తె కూ కాదు

కానీ మెరగా వుండే ఆ పెద్ద కళ్ళు నిర్మలంగా అమాయికంగా చూసే కళ్ళు ఏ భావాన్నీ దాచుకోలేక ఎదుటి వారికి స్పష్టం చేసే ఆ కళ్ళు చూడంగ సద్భావాన్నీ ఆత్మీయతా భావాన్నీ కలగజేసే ఆ కళ్ళు ఎంత సేపు చూసినా ఇం చూడాలనిపించే ఆకర్షణ దాచుకున్న ఆ కళ్ళు అవి అతణ్ని ఎంతగా




పరవశుణ్ని చేస్తున్నాయి

ఇదివరకెప్పుడూ నువ్విక్కడకు రాలేదా రాధీ?

చిన్నగా నవ్వుతూ రాలేం కానీ ఇంత అందం అప్పుడెక్కడ దాచుకుందో ఈ అమరావతి? రాతి బొమ్మలూ పారే నీళ్ళు అని మాత్రమే అనిఎంచింది అన్న( నిర్లిప్తంగా

ఆమె మనసులో ఏడాది క్రితం కోకిలాంబతో అమరావతి యాత్రకు వచ్చి నాటి సంఘటనలు ఒకటొకటిగా మెదిలాయి

ఏడాది క్రితం కార్తీక మాసంలో అమరావతి ప్రయాణం పెట్టింది కోకిలాంబ మరదలు మీనాక్షికి కబురు వెళ్ళింది ఆవిడ ఎల్లాబెల్లాతో పిల్లలకోడిలా వచ్చి చేరింది

ఇక చెప్పేదేముంది ఎల్లామేకతో ప్రయాణం వంట అక్కడే కృష్ణ ఒడ్డున చేసుకోవాలనుకోడంతో వంట సామానూ గట్రా కావాల్సినంత లగేజీ ఉత్సవాల రోజులవటంతో దూది బస్తాల్లా జనాన్ని కుక్కుకున్న బస్సులు గింజుకుంటూ ఏడుస్తూన్న ఎల్లల్ని ఒకచేత్తో పాతిక కిలోలు బరువున్న సంచుల్ని ఒకచేత్తో మోస్తూ నిలబడి ఊపిరాడని ఆ బస్సులో ప్రయాణం

ఓహ్ నరక సదృశ్యం తలుచుకుంటే మళ్ళీ [illegible]న్నట్టే వుంటుంది

ఆ తర్వాత మాత్రం – ముందు కృష్ణలో స్నానమన్నారు మొదటగా ఎల్లల్ని

ంచి లేప తరవాత రాదికా మాణిక్యాంబ చేస ఇవతలికి వచ్చారు

ఎక్కువ లోతుకు పోతామంటున్న ఎల్లల బుజాలు పట్టి అపుతూ అసలు ంం చెయ్యనంటున్న చిన్నఎల్లల్ని బలవంతాన ముంచి లేపుతూ రిబిక్కిరయి ఏడుస్తున్న వాళ్లని సమాదాయిస్తూ – అదో పెద్ద జ్ఞమయింది

ఇక రామశర్మ కోకిలాంబా వాళ్ళు సంకల్పాలూ సరిగంగ స్నానాలూ బాటుగా ముగించుకొచ్చే వరకూ ఒడూ గుంటా చూసుకోకుండా గంతులు ఆ చిచ్చర ఎడుగుల్ని పట్టుకోటం అదో ప్రళయమయిపోయింది

అలా స్నానాల పట్టమయింది వంట ప్రయత్నానికి మాణిక్యాంబని ఏలేస మిగతా వాళ్లంతా ఆలయానికి బయలుదేరారు మేము వచ్చాక నువ్వు ఎదువు లేవమ్మా అన్నారు మాణిక్యాంబతో

రాదికని మాత్రం వదల్లేదు – మరి పాపం వారి పూజా కార్యక్రమాలూ గతా చారిత్రక స లాల సందర్శనా నిర్విఘ్నంగా నిరాటంకంగా జరగాలంటే ఈ ల రాక్షసుల్ని చూసుకోడానికి ఓ మనిషి అవసరం కద!


వాళ్లటు గుడిలో అష్టోత్తరాలూ అభిషేకాలూ చేయిస్తోంటే ఇక్కడ కారాల్లో ఒక ప్రహసనం పూర్తయింది

ప్రాకారాల్లో చిన్న చిన్న గుళ్లేవో వుంటే అవి ఎల్లలకి చూపిస్తూ ళ్లడిగే యక్ష ప్రశ్నలకి తోచిన సమాధానాలిస్తూ చూపులనేవి ఆకర్షిస్తే నికోసి పరుగులు తీసే ఎల్లల వెంట పరుగు పెట్టి వాళ్లనో దోవకి తెస్తూ ంచినీళ్లనీ ఒకటి కనీ ఆకలనీ అదనీ ఇదనీ మారాం చేసే ఎల్లలకి ఆ పసరాలు తీరుస్తూ శతావదానం జాగ్రత్తగా చేస్తూ వుంది రాదిక – అంతలో నే ా కనుగప్పాడో అప్పటి దాకా పక్కనే వున్న పెద్దఎల్లాడు ఓ చిన్న మందిరంలో క్తులు విసరిన నాణాలు ఏరేస జేబులోకి తోసేసాట్ట ఎల్లా చూశాడో ఓ అర్చక స్వామి పరుగెట్టుకొచ్చేసాడు – కళ్లెర్రజేస్తూ

ఆ ఎల్లాడి వీపు మీద నాలుగంటించబోయి రాధిక కాళ్లావేళ్లాబడి అయ్యా బూ అంటే ఒక్క దరువు మాత్రం వేస ఒదిలేశాడు

చేసన పని తప్పు గదా కిక్కురు మనకుండా వూరుకోవాలా – ఏమీ తెలీని న్నవాడా అంటే మరీ చిన్నవాడు కాదు – పన్నెండేళ్లవాడు – తన సొమ్మే తరులు దో చేసనట్టుగా ఆలయం మారుమో గేలా ఒకటే ఏడుపు

ఇంకేముంది – ఆ ఆర్తనాదం అప్పుడే పూజలు ముగించుకు వస్తున్న ానాక్షి చెవిన పట్టం అంబా అన్న లేగదూడ అరుపు విన్న గోమాతలా అయ్యో బిడ్డో అంటూ మీనాక్షి పరిగెత్తుకు రావటం ఎం చేశావే నా బిడ్డనీ – ంటూ రాదిక మీద విరుచుకు పడ్డం క్షణాల మీద జరిగింది




ఆ చుట్టుపక్కల ఇందాకటి గొడవ విన్నవాళ్ళూ అర్చక స్వామీ జరిగిందేమిటో చెప్ప గా కొంత చల్లారింది గానీ కొడుకుదే తప్పని ఒప్పుకోదే–

ఏ నాడూ వాడికా అలవాటు లేదంటుంది ఎవరు మప్పి పెట్టారో అంటుంది

పోన్లేవే పసఎల్లడు తెలియకేదో చేసుంటాడు వూరుకోవే మీనూ ఎందుకు రచ్చ చేసుకుంటం అని కోకిలాంబా ఊరుకోవమ్మా అయిందేదో అయిపోయిందిగా అంటూ రామశర్మా ఎంత నచ్చ చెప్పినా వూరుకోదే–

కొడుకా పని చేసుండడు అమాయకుణ్ణి చేస అందరూ కల్లగట్టి అబదాలు చెప్పి తన కొడుకు మీద అబాండం వేస్తున్నారని ఆవిడ ఉక్రోషం ఒకవేళ చేసనా ఎవరి ప్రోత్సాహమో అందుకు కారణమని ఆవిడ దృఢ నమ్మకం

కొడుకుతో పాటు ఏడుపులోకి దిగిపోయి నన్నూ నా బిడ్డనీ చూస ఎవరో కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారంటుంది అసూయ పడుతున్నారంటుంది బిడ్డలంటే పడని వాళ్ల దగ్గర వదలి వెళ్లటం తనదే తప్పంటుంది ఎవరూ నేర్పకపోతే వాడలాంటి పని చేయడంటుంది సూటిగా ఎవరో చెప్పకపోయినా ఆవిడ అక్కసంతా రాధిక మీదే అని తెలుస్తోనే వుంది చివరికి మరదలి తృప్తి కోసరం కోకిలాంబ రాధిక మీద నోరు చేసుకోక తప్పలేదు

"నిన్ను నమ్మి ఎల్లల్ని నీ మీద వదిలినందుకు బాగా శాస్తి చేసేవులే దగ్గరే వున్న దానివి నిన్ను కాననీకుండా వాడెలా చేశాడా పని నువ్వేమీ చెప్పందేనే ఆ ఎచ్చి సన్నాసికి అంతాలోచన వచ్చిందంటావా? అంటో మీనాక్షికి మద్దతిస్తున్నట్టుగా మందలిస్తే తప్ప ఆవిడగారు శాంతించలేదు

బాద పడ్డం కూడా మరచిపోయినట్టు రాయిలా వుండిపోయింది రాదిక

ఇలాంటి అవమానాల నెన్నిటినో దిగమింగి మానసకంగా ఎంతో చితికిపోయి చివరికి అభిమానాన్నీ అహాన్నీ ఆత్మ గౌరవాన్నీ చంపుకుని ఇలా శిలలా వుండగలగటం నేర్చుకున్నది ఆమె

కానీ తల్లి విషయంలో మాత్రం ఇంకా ఆరాయి చమరించటం మానుకోలేకపోతోంది

కోపం తన మీదే అయినా ఆగాలి సెగ తల్లికి గూడా సోకక మానదని తెలుసు – పాపం సరియైన ఒనరు లేకపోయినా అల్లాగే తంటాలుపడి ఎండి వంటతో సహా వంట పూర్తి చేస వచ్చేటప్పటికి హాజరుగా ఆకు వేస వడ్డిస్తే రుసరుసలాడుతూ వచ్చి అది బాగులేదు – ఇది వుడకలేదు అంటూ ఒంక లెంచుతూ బోంచేశారు – మీనాక్షి మరీ

ఇలా చిన్నబుచ్చుట మొక్కటే చాల్లేదు మీనాక్షికి – బోజనాలవటమేమిటి తిరుగు మొహం పట్టింది – ఇంకిక్కడొక్క క్షణం వుండనంటూ–

అప్పటికింకా మాణిక్యాంబ దేవుడి దర్శనానికే వెళ్లలేదు నోట్లో గంగ కూడా పోసుకోకుండా వీళ్ల బోజనాలవగానే వెడదామని కాచుకునున్నది

మరి అప్పటి వరకూ అసలు వెడతానని అంటానికే ఎవ్వరూ సందివ్వలేదయ్యో పాపం ఆవిడకి

ఏమో నా కదంతా తెలీదు నా బిడ మీద నింద మోపిన గడ్డ మీద నిలవబుద్ధి కావటం లేదు మీ్రాకపోతే పోనీ నేనూ ఎల్లలూ వెళ్లిపోతాం అన్నది మీనాక్షి మొండితనంగా

దానిది సున్నితమైన తత్వమ్రా నాకు తెలుసుగా దాని మనసు గాయపడింది ఇంక అది ఆగదు ఇంకోసారి వచ్చినప్పుడు చూస్తుందిలే అక్కయ్య మనం మాత్రం అన్నీ చూశామా? ఏం చేస్తాము వెళ్లిపోదాం పదండి మీనూ నొక్కర్తినే ఎలా పంపిస్తాం తేల్చేసింది కోకిలాంబ ఈ మధ్య కోకిలాంబకి మరదలంటే ఎక్కడా ఆగటం లేదు

అప్పుడు చూసింది రాధిక – పాలిపోయిన మొహంతో మౌనంగా సామాన్లు సర్దుతున్న తల్లి కళ్లలో మెరుపు

ఏ నాడో కాంతిని పోగొట్టుకున్న ఆ కళ్లది కాదా మెరుపు అప్పుడే వూరిన కన్నీటి కణానిది

అప్పుడు తన్నుకొచ్చింది రాధికకి కడుపులోంచి గుబులుగా దుఃఖం అమ్మా అమ్మా నిన్ను ఈ నరకం నించి బయటకు తీసుకురాలేని నా జన్మ ఎందుకమ్మా అంటూ నిస్సహాయ స్థితిలో ఆక్రోశిస్తోంది హృదయం

ఇప్పటికీ తలుచుకుంటే అంత బాధా కమ్ముకొచ్చేస్తుంది రాధికకి

నీళ్ళు చిప్పిల్లిన కళ్లను కొంగుతో వత్తుకుంటున్న రాధికను దగ్గరకు తీస

‘ఉగాది’
తెలుగు నూతన
సంవత్సర
శుభాకాంక్షలు!

మీ ఇల్లు పచ్చతోరణాలతో
కలకాలం కళకళలాడుతూ
ఉండాలని ఆకాంక్షిస్తూ..

PM ఓరియంట్
సిమెంట్

నాణ్యత విషయంలో అత్యంత నమ్మకమైనది! ISI

# ఉగాది విందు

ఎన్ని వసంతాలొచ్చి ఎ మొరగపెట్టేయి?
గత వత్సరము గూర్చె నమిత విషాదమును
వరద బీబత్సాల వికటాట్ట హాసాల
కరువు కాటకాల కరాళ నృత్యాల
ధన ధాన్య ప్రాణాలు చండిగా బలిగొనెను!
చివురు మేసే కోయిల కంఠం
చీమ కుట్టి కూతేలేదు నేడు
మామిడి పూతే లేదు!
విరుల హృదయాలలో విషం చేరుకొని
మదు మక్షికాలాయె మంట గలసిన శలబాలు!
సుమాత్రుల గుబాళింపుల
కలవాటు పడ్డ వనం
నిర్గంధ కుసుమాలతో నిండ
గాలి పీల్చుకో లేదు!
హేమంత శిశిరాల మధ్య నలిగి
వాడి కుశించుకు పోయిన
వసంతం జీవితం
హసించడమే మరిచి పోయింది!
ఇన్ని కలిసి పగా చేసినా
ఉగాది వచ్చి నిలుచుంది
ఎగాదిగా చూస్తూ!
గుమ్మంలో నిలుచున్నాక
పొమ్మని ఎలా అంటాం?
రమ్మన మన్నాను లోనికి–
పాత కాలపు కొత్త పెళ్లి కూతురులా
వచ్చి తలవంచుకుని నిలుచుంది
కాళ్లు కడుక్కో – భోజనం చేద్దువుగాని అన్నాను
అందుకు కాదు– మీ అందరినీ విందుకు పిలవడానికే వచ్చాను అంది
ఏమిటి విశేషం?
ఈ రోజే ప్రభవించాను– నేను ప్రభవను
ఏం శుభాలు తెచ్చావు?
ఈ విందుతోనే మీకు శుభాలు ప్రారంభం– రండి' అంటూనే వెను తిరిగింది
శుభం – అయితే పద–

–మేకా సుదాకరరావు

## వన్ ఫ్రెండ్

అనునయించాలని ఎంతగానో అనిపించింది కీర్తికి కానీ కనిపించని హద్దేదో అడ్డుకున్నట్టయి ఆర్ద్రమైన దృక్కులతో ఆత్మీయతగా చూస్తూండి పోయాడంతే

తనకు తనే సంబాళించుకున్నది రాదిక

నా లక్ష్యం ఒక్కటే కీర్తీ ఈ చదువు పూర్తి చేసి నా కాళ్ల మీద నేను నిలవగలగాలి అమ్మనీ కారాగారం నించి విడుదల చేసి అప్పటినించయినా సుఖ పెట్టాలి నాయీ కోరిక నెరవేరే వరకూ నాకు శాంతి వుండదు

ఆమె అంతరంగ మెంత అగ్ని పెట్టిన ఆవంలా కుములుతోందో గ్రహించగలిగిన కీర్తి హృదయం ద్రవీభూతమయింది ఏదో ఆవేశం ఉప్పెనలా పొంగి వచ్చింది

కానీ – ఏం చేయగలడు తన ఈ నెచ్చెలి బాద బాపడానికి?

అవకాశం ఇస్తే ఆ కళ్ల నీళ్లు తుడిచి నీ విచారం నేను చూడలేను రాదీ అని ఓదార్చాలని వుంది

ఎప్పటి దాకానో వద్దు నీ లక్ష్యసాదనలో నన్నూ పాలు పంచుకోనియ్యి 'అని అడగాలని వుంది

నీ కష్టం నాది నీ సుఖమూ నాది వాటిల్లో నాకూ బాగమివ్వు అనాలని వుంది

నువ్వు సరేనను – నా సర్వస్వం నీకు ఇచ్చేస్తాను అని ప్రాదేయపడాలని వుంది

కానీ తను అనాద కులం గోత్రం లేని అనామకుడు ఆమె సాంప్రదాయంకల ఇంటి ఆడపడుచు ఆమెను అలా అడగగలిగే అర్హత వుందా తనకు

అతనిలో తీవ్రమైన మదన చెలరేగింది

ఎంతో మానసిక సంఘర్షణ అనంతరం మర్నాడు మర్నాడు కొంత మిత్ర తన మనసు విప్పాడు కీర్తి

అంతకుముందే ఎత్తు ఎక్కవలసి వస్తే ఆమెకు చెయి సాయమిచ్చాడు అప్పటికింకా ఆ చేయి అతని చేతిలోనే వున్నది

రాదీ

ఊఁ

రేపు రాత్రి ట్రైనుకే నేను వెళ్లిపోయేది

రాదిక మాట్లాడలేదు ఒంట్లో ఏదో సన్నగా మెలిపెడుతున్న బాధ

రాధీ

ఊఁ

వెళ్లేలోగా నిన్నో కోరిక కోరాలనుకుంటున్నాను

చెప్పండి

రాధీ ఈ చేయి నా చేతిలో ఎప్పటికీ కలిపి వుంచగలవా' మన ఈ అనుబంధాన్ని శాశ్వతం చేయగలవా' సంకోచ పడుతూనే ఆశగా అడిగాడు కీర్తి

తను విన్నదేమిటి? క్షణం అయోమయంగా అతని మొహంలోకి చూసిన రాధిక మరుక్షణాన అర్థమై కలవరపడుతూ దృష్టి మరల్చుకున్నది

అది చూసి కీర్తి మొహం వివర్ణమయింది

నాది అత్యాశ అని తెలుసును రాధీ! ఊరూ పేరూ గానీ, నాది అనీ – నా అనే వారుగానీ లేని అనామకుణ్ణి అన్నీ ఉన్న నిన్ను కోరుకోవటం సాహసమే. కానీ ఆశ చెడ్డది రాధీ

ఊరుకోండి ఎందుకు మిమ్మల్ని మీరలా కించపరుచుకుంటారు వారించింది రాధిక

ఆమె కంఠంలో పలికిన అభిమానానికి కీర్తి కళ్లలో తిరిగి వెలుగూ ధైర్యమూ చోటు చేసుకున్నాయి

నాకు కులగోత్రాలు లేకపోవచ్చు గానీ నన్నభిమానించిన వారికి ప్రాణమియ్యగల విశ్వాసముంది నన్ను తన వాడిగా భావించగల వారికి గుండెలో గుడి కట్టి అర్చించుకోవాలనే ప్రేమైక హృదయముంది

రాదీ ఈ బండరాయి మనసులో పలికిన తొలి రాగానివి నీవు అసలు ప్రేమంటే ఎరుగని ఈ శిలకు ఆప్యాయతాత్మీయతలని చవి చూపించింది నీవు

ఆ రాగం నా జీవితం పొడవునా ఆలపించు ఆ అనురాగాన్ని కలకాలం అనుభవించే అదృష్టాన్ని నాకు మిగుల్చు

రాదీ ఆర్షేయ పౌరుషేయాలు లేని వాడినే కానీ సహచరికి ఏ లోటూ లేకుండా చూసుకోగల సోమతు గలవాడినే నిన్ను నా కంటి పాపలా చూసుకుంటాను

మీ అమ్మగారి విషయంలో కూడా నువ్వు ఎటువంటి సంశయం పెట్టుకోవద్దు రాదీ నన్ను కన్న స్త్రీని నేనెప్పుడూ అమ్మగా తలుచుకోలేదు నా హృదయంలో నా తల్లి కివ్వాలిసిన పవిత్ర స్థానం ఇప్పటికీ ఖాళీగానే వుంది ఆ స్థానంలో అనురాగమూర్తియైన నీ తల్లిని ప్రతిష్ఠించుకుంటాను అమ్మ మన ఇద్దరికీ అమ్మే అనుకుందాము నీ ఆశయం అబిలాషా ఏమిటో నాకు తెలుసు ఇకనుండీ ఆ బాద్యత మన ఇద్దరిదీ కీర్తి ఆగి రాదిక వంక చూశాడు

తల వంచి వింటోంది ఆమె ఆమె మొహంలో తిరస్కృతి గానీ అంగీకృతి గానీ అగుపించటం లేదు

ఈ క్షణమే నీ నిర్ణయాన్ని తెలపక్కరలేదు రాదీ నువ్వు బాగా ఆలోచించుకునే చెప్పు ఇంకొక మాట ఆ నిర్ణయంలో మొహమాటాల గ్గానీ

జాలీ సానుభూతిగ్గానీ తావుండటాన్ని నేను భరించలేను సుమా మనస్ఫూర్తిగా నిన్ను సుఖ పెట్టాలని తలచే నా మనసు మీదా నిన్ను నిండారా ప్రేమిస్తున్న నా హృదయం మీదా పూర్తి విశ్వాసముంటేనే నా ప్రపోజల్ గురించి ఆలోచించు చివరిగా తన చేతిలో అంతవరకూ నలుగుతున్న అమె చేతిని వత్తి వదులుతూ ఒక్క విషయం నువ్వు కాదని చెప్పాలనుకుంటే అందుకు వెనకాడతావేమో నా అదృష్టం మీద నాకెప్పుడూ నమ్మకం లేదు నా ఊహ భ్రమ కాదనీ పరమ సత్యమనీ మరోసారి రుజువవుతుంది అంతే దానికి నేను తట్టుకోగలను కానీ నీ స్నేహానికి మాత్రం నన్ను దూరం కానీకు రాధీ ఇదే నిన్ను నేను అర్థించేది

*   *   *   *   *

ఇంటికి ఎలా చేరుకున్నదో భోజనాలయి పడక ఎలా ఎక్కిందో రాధికకే తెలీదు మనసున తీవ్ర సంచలనం ఎడతెగని ఆలోచనల పరంపర అతని ప్రపోజల్ని అదృష్టంగా స్వీకరించాలా - అరిష్టమని త్రోసిపుచ్చాలా? కుల మతాలకి అధిక ప్రాముఖ్యమిచ్చే ఈ సమాజం అతనితో వివాహాన్ని సమ్మతిస్తుందా - ఊహు - తమని బహిష్కరించి తరిమి కొడుతుంది అది నిజం

హు ! అవి నిలుపుకొన్న తమని ఈ సమాజం ఉద్ధరించిందేముంది?

ఇంత నిశ్శబ్దాలపై దీనంగా మౌనంగా బ్రతుకుతోంటే ఏమాత్రం కనికరించి ముందు కొచ్చి మార్చటానికి ప్రయత్నించింది

కులమూ స్థలమూ అంటే నీ తాహతుకి తగినవివీ అంటూ వచ్చిన సంబంధా లేపాటివో తను చూసింది కదా!

పోనీ ఇంకా ముందేదో తవ్వి తలకెత్తుతుందన్న ఆశ వుందా - ఉహు - తనకే మాత్రమూ లేదు

మరెందుకిక ఈ సమాజానికి భయపడాలి?

కీర్తి ! ఎంత మంచి మనసున్నవాడు!

కేవలం లేఖా పరిచయంతో మమకారం పెంచుకుని అంత దూరం నించి వెతుక్కుంటూ వచ్చి అతిసామాన్యురాలైన తన సాంగత్యాన్ని జీవితాంతమూ నిలుపుకోగోరుతున్న అతని దెంత ఉన్నత హృదయం!

అందచందాలూ చదువు సంస్కారాలూ లోటులేని ఆర్థిక స్థితిగతులూ -కన్నెలు కలలుగనే రాకుమారుడు కదా అతడు

ప్రేమ భావం అపురూపం చేయబట్టి అతడు తననంత గాఢంగా కోరుతున్నాడు గానీ నిజమాలోచిస్తే తను అతని కెంత మాత్రమూ తగిన జోడీ కానేకాదు

అతడే అన్నట్టు అనాథ అన్న ఆ ఒక్క లోపం వింతన - మూర్ఖంగా ఆలోచించకపోతే అది ఒక లోపమూ కాదు అదతని దోషమూ కాదు - చెయ్యని తప్పుకు దండన విధిస్తున్నట్టు అతన్ని తిరస్కరిస్తే ఈ జన్మలో అతని లాంటి వరుణ్ణి - అందునా నన్ను నన్నుగా ప్రేమిస్తున్న వ్యక్తిని పొందగలదా?

కానీ - తన నిర్ణయాన్ని తల్లి కూడా హర్షించదేమో ఏమో ఏమిటి ముమ్మాటికీ ఒప్పుకోదు ఆవిడ ఊహలు తనకు తెలుసు!

తన చదువుపూర్తయితే చిన్న ఉద్యోగమేదో దొరక్కపోదనీ ఉద్యోగమంటూ వుంటే తనకు అపురూపమైన వరుడు దొరకటం ఒక సమస్య కాదనీ ఆవిడ విశ్వాసం

ఆ పిమ్మట మా పిల్లపాపల్ని చూసుకుంటూ మా ఇద్దరి నీడనా తనువు నిశ్చింతగా గడిపే కమ్మటి రోజుల కోసం ఈ కష్టాలు తాత్కాలికమైనవేనని మనసుకు ఊరట కలిగించుకుంటూ వేచి వున్నదావిడ

నాలుగు రోజుల క్రితం కీర్తి వచ్చే దాకా తన అభిప్రాయాలూ అవే

కానీ ఇప్పుడు కీర్తి వచ్చాడు మాకు వున్న ఆలోచనల్నన్నీ చిందరవందర చేసేశాడు నా బ్రతుకు నువ్వన్నాడు నా లో కాన్ని తనతో నింపేశాడు.

ఈ సంగతి అమ్మ అర్థం చేసుకోగలదా!

ఆవిడ ఏమంటుందన్న సంగతి అటుంచి కీర్తితో వివాహమంటే జీవితంతో పోరాడి పోరాడి అలిసిపోయి ఇక సీదా సాదాగా గడిపేయాలని ఆశిస్తున్న ఈ వయసులో తిరిగి ఆవిణ్ణి అసంతృప్తికీ మనోక్లేశానికీ ఘర్షణకీ గురి చెయ్యటమే అవుతుందేమో!

అయిన వాళ్లతో వెలి నలుగురు నడిచే దారి కాకపోటం మూలాన వేలెత్తి




# ఒయాసిస్ స్కూలు

**హైదరాబాదు-500 008** (ఆంధ్రప్రదేశ్)

ఫోన్ నెం 31911

సి. బి. యస్. ఇ. న్యూఢిల్లీ అనుబంధం

ఆడపిల్లలకు, మొగపిల్లలకు XII వ తరగతి వరకు

రెసిడెన్షియల్ స్కూలు

(విదేశాలలో ఉన్న భారతీయుల పిల్లలకు ప్రత్యేకావకాశము)

**ఎడ్మిషన్ పరీక్ష : 8-6-1987**

1 నుంచి 8 వరకు అన్ని క్లాసులకు క్రొత్తవారికి ప్రవేశ పరీక్ష ఉంటుంది.

రు. 25/- పంపి అప్లికేషన్ మరియు ప్రాస్పెక్టస్ పొందండి

పోస్టుద్వారా కావలెనంటె రు 30/- "OASIS SCHOOL" పేరున S B H Rayadurg Branch No 540 పై డిమాండు డ్రాఫ్ట్ పంపండి





బిట్కాన్ షోరూం

బిట్కాన్ షోరూం

ఫోన్ 32197

ది అంబికా క్లాత్ కట్ పీసెస్ స్టోర్స్

6 లైను, మెయిన్ రోడ్ అరండల్ పేట, గుంటూరు-2

## పెళ్లిపంట

నాపించుకోవాల్సి రావటం జీవితాన్ని మళ్లీ ఛాలెంజ్‌గా తీసుకోవాల్సి రావటం ఆవిడ కోరుకునే శాంతిని ఆవిడకు సుఖ పెట్టాలనుకునే తనే దూరం చేయటమా?

మనసు రెండిందాలా ఊగిసలాడుతోందేం? అటు నీ బ్రతుకు బరువుని తప్పులా మీది కెత్తుకుని సంతోషంగా మోయగలనంటున్న అతని చేతిని వదిలి పెట్టకు అంటుంది ఇటు కన్నతల్లిని క్షోభ పెడతావా అంటుంది ఏం చెయ్యటం? ఎవరిని సలహా అడగటం!

* * * * *

నెల తర్వాత –

అప్పటికి మూడు రోజులయింది రామశర్మ దంపతులు మీనాక్షి కొడుకు బాలుని దత్తత తీసుకుని

అది పదకొండు గంటల సమయం ముందు హాల్లో రామశర్మా మీనాక్షి పనిమిటి రంగనాథం పుస్తకాలూ బిల్లులూ ముందేసుకుని ఆ శుభకార్యానికైన జమాఖర్చుల లెక్కలతో క్రిందా మీదా పడుతున్నారు

పడగ్గదిలో కోకిలాంబా మీనాక్షి వచ్చిన కానుకలు ఒకటొకటిగా తీసి వాటి విలువలు బేరీజు వేస్తున్నారు

మాణిక్యాంబ యధాప్రకారం వంట గదిలో పనితో తల మునకలుగా వుంది గుమ్మం ముందు టాక్సీ ఆగిన చప్పుడుకు తల పైకెత్తి చూసి ఉలిక్కి పడ్డాడు రామశర్మ ముందు రాధిక – ఆ వెనుక మరో యువకుడూ దిగుతున్నారు మెడలో దండలతో ఆ వెనుక వసంత

ఆయనాశ్చర్యంలోంచి తేరుకునే లోపల వాళ్ళిద్దరూ మెట్లెక్కి వచ్చి అతని కాళ్లంటుకుని లేచారు

చిన్నాన్నా ఈయన కీర్తి రెండేళ్ల క్రితం పరిచయమయ్యారు మా మనసులు కలిశాయి మేము మేము

ఇప్పుడే రిజిష్టరాఫీసులో మేరేజ్ చేసుకు వస్తున్నాం రంకుల్ వాళ్ల నాశీర్వదించండి రాధిక మాటల్ని వసంత పూర్తి చేసింది

మొద్దుబారిన [illegible]

అప్రయత్నంగానే ఒక్కడుగు వెనక్కి వేసి తన్ను తల్చవి చేసి "ఏమిటీ – పెళ్లి చేసుకుందా – మాకెవ్వరికీ తెలీకుండానే ... అంటూనే, 'ఛడీ' అని ఒక్క గావుకేక వేసాడు

ఆ అరుపుకి అదురుకుని ముందు పిల్లలు, ఆ వెనుక కోకిలాంబా, మీనాక్షి, వేస్తున్న తిరగమోత ఆ మట్నునే ఆపి ఆఖరికి మాణిక్యాంబా కంగారుగా పరిగెత్తుకొచ్చారు

చూసి నిశ్చేష్టులయిపోయారు

మాట మాత్రం తెలీనీకుండా అంతా మీ ఇష్ట ప్రకారం జరుపుకొచ్చి ఇప్పుడు మా ఆశీర్వాదాలు మాత్రం ఎందుకమ్మా అంటున్నాడు రామశర్మ కొంత బాధా నిష్ఠూరమూ ధ్వనిస్తూ

అయ్యో – అయ్యో నాలి ముచ్చులా కాలేజీకంటూ వెళ్ళి ఇదా చేసుకొచ్చిన నిర్వాకం నలుగుర్లోనూ ఎలా తల వేత్తుకోటం' కోకిలాంబ ఆక్రోశం

నే నెప్పుడో అనుకున్నాను సుమీ ఈ పిల్ల అసలే వయ్యారి – కాలేజీ అంటూ వీధి షికార్లు మప్పుతున్నారు – ఇలాంటి ముసలమేదో ఇంటి మీదికి తెస్తుందని పిదప కాలం పిదప బుద్ధులూను మీనాక్షి సన్నాయి నొక్కులు

నోరప్పగించి చూస్తున్నాడు రంగనాథం

మీ రాగండి కాస్సేపు రామశర్మ కసిరాడు 'నీ స్వస్థలం ఏది బాబూ – ఎవరి అబ్బాయివి నువ్వు? కీర్తి కేసి చూస్తూ అడిగాడు గంభీరంగా

అప్పటికే కళ తప్పింది కీర్తి మొహం

పుట్టింది ఎక్కడో గానీ పెరిగింది అనాథాశ్రమంలో బాబుగారూ నా తల్లీ తండ్రీ కూడా ఆ భగవంతుడే అతడు తప్ప మరే బంధువర్గమూ లేనివాణ్ని మీ అమ్మాయిని వివాహమాడ్డంతో ఆ లోటు తీరిందని సంతోషిస్తున్నాను మీకు ముందు తెలీపర్చకపోటం మాది పొరపాటే బాబుగారూ! చిన్నవారి తప్పుల్ని పెద్దలు మీరు కాక ఎవరు క్షమిస్తారు? సహృదయంతో మమ్మల్ని దీవించి మీలో చేర్చుకోమని ప్రార్థిస్తున్నాను చేతులెత్తి జోడిస్తూ అన్నాడు కీర్తి వినయంగా

ఏమిటా కులగోత్రాలు కూడా లేనివాణ్ని ముడెట్టుకున్నావా? వంశాన్ని భ్రష్టు పట్టించావు గదే జెష్టా' సిగ్గు విడిచి తగుదునమ్మా అంటూ వాణ్ని వెంటేసుకు మరీ వచ్చావా? కదులు ముందు నా గుమ్మం దిగి మాట్లాడు కోకిలాంబ శివాలేస్తూ రెచ్చిపోయింది

అంత తగని పని ఏం చేశాను పిన్నీ రాధిక సౌమ్యంగానే నచ్చజెప్ప బోయింది

అమ్మో అమ్మో గుండెలు తీసనబంటూ అటు ఏడేడుతరాల ఎత్పూర్వతల్నీ అదో గతి పాల్జేస ఇటు బ్రతికున్న బంధువుల్నీ అవమానం పాల్జేసి నంగనాచిలా ఏం చేశానూ అంటోంది – మేమెరగమమ్మా ఇంత తెంపరి తనాలూ మీనాక్షి చేతులు తిప్పుతోంది

ఈ హడావిడికి చుట్టుపక్కల వాళ్ళు తొంగి చూస్తున్నారు రోడ్డున పోయే నలుగురూ కూడుకుంటున్నారు

చూడు నాయనా' అది మైనారిటీ తీరిన పిల్ల దానికిష్టమై మా ఇష్టా ఇష్టాలతో పని లేకుండా నిన్ను చేసుకున్నది మరిక మా సంబంధబాంధవ్యాలతో మటుకు మీకు నిమిత్తమేమిటి? ఏదో ఇప్పటి వరకూ నియమనిష్టలతో పరువు మర్యాద నిలుపుకుని బ్రతుకుతున్న వాళ్లం మమ్మల్ని బజారు కీడ్వడానిగ్గాక పోతే ఎంత సేపీ ప్రదర్శన' దాన్ని తీసుకుని వెంటనే దయచేస్తే సంతోషస్తాను అన్నాడు రామశర్మ తనూ చేతులు జోడిస్తూ విసుగ్గా

అరికాళ్లమంట నసాళాని కంటింది వసంతకి

పదవే ఇంకా ఏం దేవిరిస్తావు ఏం– వాళ్ల కటాక్షం లేకపోతే బ్రతకలేరా మీరు' అంటూ రాధిక బుజం పట్టుకుని లాగింది

వసంత చేతిని మృదువుగా విడిపించుకుంటూ నేను నిలబడింది వీరి దయా దర్మం కోసం కాదు వసూ– మా అమ్మకోసం అంటూ రాధిక తల్లి వైపు అడుగులు వేస దగ్గరగా వెళ్తూ అమ్మా అన్నది

మాణిక్యాంబ అప్పుడున్న స్థితి వర్ణనకతీతం జరుగుతున్నదేమిటో ఆమె బుద్ధికి తెలుస్తోందో లేదో అందరూ అంటున్న మాటలు చెవుల కెక్కుతున్నాయో లేదో తెలీదు స్థాణువులా నిలబడి తల దిమ్మెక్కిన దానిలా వెర్రిగా చూస్తోంది

అమ్మా! వీళ్ల మూర్ఖపు నియమ నిష్ఠలూ దురాచార వ్యవహారాలూ చెడు సాంప్రదాయాలూ వీళ్ల దగ్గరే వుండనీ నువ్విలా వచ్చెయ్ అమ్మా నాభర్త దగ్గర వీళ్ల దగ్గర లేని పక్క మనిషిని ప్రేమించ గలిగే అమృత హృదయ మున్నదమ్మా

కుచ్చిత స్వార్ధాలకీ కులమతాల మౌఢ్యానికీ అతీతమైన బగవంతుడి లక్షణమమ్మా అది ఆయనది దేవుడి కులమమ్మా' ఆదేవుడి మతం జాతి

ఆయన చల్లని నీడలో ఇకనైనా సుఖపడదాం పదమ్మా తల్లి చెయ్యి పట్టుకు గుంజుతూ ఆవేశం ముంచెత్తుతుండగా అన్నది రాధిక

ఆ– ఆ వెళ్ళు వెళ్ళు నాలుగు రోజులు మోజు తీర్చుకుని వాడు దాన్ని వీధిలోకి గెంటితే ఆ తెలీని వూళ్లో ముష్టెత్తుకోటానికి ఒకరి కొకరు తోడుంటారు కోకిలాంబ కెందుకో అంతటికక్ష

నువ్వుండవమ్మా ఇంత ఆంధోళనలో మంచి దారేదో చెడ్డదారేదో ఆవిడకేం తోచుబాటవుతుందీ– ఇలాంటి సమయాల్లోనే ఎవరికైనా ఆప్తుల సలహా కావాలి మరి అంటూ మాణిక్యాంబ వదినా నామాట విను కులం చెడిన పిల్లతో వెళ్లి ఇహమూ పరమూ చెడగొట్టుకోకు ఇవ్వాళ నాకూతురో అంటో వెళ్లావంటే రేపు ఊపిరాగాక ఆ దిక్కుమాలిన వాడి చేత్తో తలకొరివి పెట్టించు కోక తప్పదు కదా ఇక నీకు పుట్టగతులుండవ్ నే చెప్పేది విని ఇక్కడే వుండు నీకేమిటమ్మా నిక్షేపంలా నీ మరిది వున్నాడు నీ తనువు వెళ్లమార దీస్తాడు ఎవిత్రంగా పిండోదకాలు వదిలి ఉత్తమగతులు కల్పిస్తాడు మీనాక్షమ్మ హితవు చెబుతోంది మాణిక్యాంబ మరో చెయ్యి పట్టుకుని

అసలావిడ ఆలోచనలు వేరే

ఇంట్లో ఇద్దరు జీతం బత్తెం లేని నౌకర్లున్నారు కదా అని పెంపక మిచ్చిన కొడుకుతో పాటు ఇంకో ఇద్దరు పిల్లల్ని కూడా ఇక్కడ స్కూల్లో చేర్పింది